మీకు ఆస్థి ఉండి
తగినంత రుణ సదుపాయం
పొందలేక పోతున్నారా?
ఉచిత సలహాలకై
మమ్మల్ని సంప్రదించండి
6303988189

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్




RNI No.52722/90 సంపుటి : 32 సంచిక : 293 విశాఖపట్నం, 14 సెప్టెంబరు 2022 బుధవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

Circulated at Visakhapatnam, Hyderabad, Vijayawada, Guntur, Tirupati, East Godavari, West Godavari, Kadapa, Nellore, Srikakulam, Vizianagaram, Yanam, Bhubaneswar, Raipur

## పోలీసు శాఖలో తెలుగు వాడకంపై సమీక్ష



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జిల్లాలోని అన్ని ప్రైవేటు సంస్థలు, కార్యాలయాలు,వ్యాపార సంస్థలు వాటి నామ పలకాలను (బోర్డులను) 3నెలలలోగా తప్పని సరిగా తెలుగులో రాసేలా తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర తెలుగు అధికార భాషా సంఘం అధ్యక్షులు యార్ల గడ్డ లక్ష్మి ప్రసాద్ పోలీసు అధికారులకు సూచించారు. మంగళవారం ఉదయం వారు పోలిసు శాఖలో తెలుగు భాష అమలు తీరు పై పోలిసు కార్యాలయంలోని సమావేశ మందిరములో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్బముగా రాష్ట్ర తెలుగు భాషా సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ పోలిసు శాఖలో విధి నిర్వహణలో ఉత్తర ప్రత్యుత్తరాలను అత్యధికంగా తెలుగులో జరపాలని సూచించారు. రాష్ట్ర అధికార భాషా సంఘానికి అధికారాలున్నాయని అయితే రాష్ట్రంలో ప్రతి ఒక్కరు తెలుగు వినియోగించడంలో ముందుకు వచ్చి కృషి చేయాలన్నారు. విదేశాలలో తెలుగు వారు తెలుగు భాషను ఎంతగానో వాడుతున్నారని మన మాతృభాష వినియోగంలో గౌరవాన్ని చూడాలన్నారు.

తెలుగు భాషా అభివృద్ధికి చరిత్రలో కృషి చేసిన మహనీయులు ఎందరో ఉన్నారని వివరించారు.పత్రికలు, ప్రసారాలు మాధ్యమాలు తెలుగు అభివృద్ధికి కృషి చేయాలన్నారు.తెలుగు భాషోద్యమకారులను గౌరవించాలని,వారి కార్యక్రమాలకు చేయూత నివ్వాలన్నారు. తెలుగులో కార్యక్రమాలను, పద్య నాటకాలను మొదలగు వాటిని నిర్వహించి తెలుగు భాష వినియోగం, అందులోని మాదుర్యాన్నితెలుసుకోవాలని, ఆస్వాదించాలని సూచించారు.

మూడు నెలలోగా జిల్లాలోని ప్రైవేటు సంస్థలు, వాటి కార్యాలయాలు, వ్యాపార సంస్థలు, షాపులు మ్మొదలైన వాటన్నింటి నామ ఫలకాలు తప్పని సరిగా తెలుగులో వ్రాయబడి ఉండేలా చర్యలు చేపట్టాలని నగర పోలీసు కమీషనర్ కు సూచించారు.

సాంకేతిక సాధనాలలో కంప్యూటర్లు, సెల్ ఫోన్లు, కూడా తెలుగు ఫాంట్ ను డౌన్ లోడ్ చేసుకోని తెలుగులో చర్చించుకోవాలన్నారు. ఇ-పైలింగ్, ఇ- ఆఫీసులలో తెలుగును వినియోగించాలన్నారు. సంకల్పం ఉంటే కృషి చేయగలం అని అన్నారు.

నగర పోలీసు కమీషనరు సి.హెచ్ శ్రీకాంత్ మాట్లాడుతూ పోలిసు శాఖలో తెలుగు వినియోగాన్ని పెంచడానికి కృషి చేస్తామని తెలిపారు. నోటు ఫైల్ మ్మొదలు కొని చివరి వరకు తెలుగు భాష అమలుకు కృషి చేస్తామన్నారు. గ్రామ స్థాయి నుండి తెలుగు వినియోగానికి చర్యలు చేపడతామన్నారు. వచ్చే మూడు నెలల లోగా దుకాణాలు, కార్యాలయాల్లో తనిఖీలు నిర్వహించి నామ ఫలకాలు, బోర్డులు, మరియు ఇతర ప్రచార సామగ్రి తెలుగు భాషలో ఉండేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

డిసిపి సుమిత్ సునీల్ గరుడ్ మాట్లాడుతూ ఎపిపిఎస్ సి నిర్వహించే తెలుగు భాషా పరీక్షకు సిద్ధం కావడానికి అవసరమైన పుస్తకాలు, క్రాష్ కోర్సులు అవసరం ఉందని అధ్యక్షుల వారి దృష్టి కి తెచ్చారు.

తెలుగు అధికార భాషా సంఘం సభ్యుడు మీగడ రామలింగస్వామి తెలుగులో పలు పద్యాలను వినిపించి తెలుగు భాష గొప్పదనాన్ని చాటి చెప్పారు.

చివరగా ఎసిపి ఆర్.వి.ఎస్.ఎన్ మూర్తి వందన సమర్పణ గావించారు.

ఈ సమావేశంలో సమాచార శాఖ ఉపసంచాలకులు వి.మణిరామ్, పలువురు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## విశాఖలో రాజధానిపై సుబ్బారెడ్డి హామీ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** న్యాయపరమైన అవరోధాలుతొలగిన వెంటనే విశాఖను పరిపాలన రాజధానిగా చేసి తీరుతామని ఉమ్మడి విశాఖ జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ వై వి సుబ్బారెడ్డి స్పష్టంచేశారు. మంగళవారంఅనకాపల్లి జిల్లా కార్యాలయంలో జిల్లా వైసీపీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం జరి గింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సుబ్బా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనేక కార్యక్రమాలు చేపట్టారని చెప్పారు. అధికార వికేంద్రీకరణలో భాగంగా సచివాలయాలు ఏర్పాటు, జిల్లాల విభజన వంటి అనేక చారిత్రక నిర్ణయాలు జగన్మోహనరెడ్డి తీసుకు న్నారని ఆయన చెప్పారు.దీనివలన రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చెందుతాయని ఆయన అన్నారు. మూడు రాజధానులపై వాస్తవా లను అవాస్తవాలుగా చూపించేందుకు చంద్రబాబునాయుడు ప్రయత్నం చేస్తున్నారని ఆయన (మిగతా 2లో)

## ఒక్క రాజధానికే కేంద్రం ఆమోదం



ఏపీలో రాజధానుల రచ్చ పెరుగుతోంది. అమరావతి రాజధానిని కాపాడుకోవడానికి రైతులు రోడ్డెక్కారు. అరసవిల్లికి పాదయాత్ర చేపట్టారు. అదే సమయంలో అసెంబ్లీలో మూడు రాజధానుల బిల్లును తీసుకొచ్చేందుకు వైసీపీ ప్రభుత్వం సిద్ధమమవుతోంది. ఇలాంటి తరుణంలో కేంద్రం ఇవాళ ఓ షాకిచ్చింది. ఏపీలో ఏకైక రాజధాని కోసం మాత్రమే నిధులిస్తామని మరోసారి ప్రభుత్వానికి తేల్చిచెప్పింది. దీంతో ప్రభుత్వం మూడు రాజధానుల బిల్లులో ఏమైనా మార్పులు చేస్తుందా లేదా అన్నది స్పష్టం కావాల్సి ఉంది.

అమరావతి వర్సెస్ మూడు రాజధానులు ఏపీలో ఇప్పుడు ఎక్కడ చూసినా రాజధానుల చర్చే కనిపిస్తోంది. దీనికి ప్రధాన కారణం ఎన్నికలు దగ్గరపడుతున్న సమయంలో ప్రభుత్వం మూడు రాజధానుల్ని అమల్లోకి తీసుకొస్తుందా లేక హైకోర్టు తీర్పు ప్రకారం అమరావతినే రాజధానిగా అంగీకరించి పాలన సాగిస్తుందా అనే ఉత్కంఠ నెలకొంది. ఈ నేపథ్యంలో పరిణామాలు రోజుకో రకంగా మారుతున్నాయి. రాజధాని అమరావతి రైతులు పాదయాత్ర ప్రారంభించడంతో దానికి కౌంటర్ గా మంత్రులు రోజురోజుకీ స్వరం పెంచుతున్నారు. దీంతో రాజధాని వ్యవహారం రాబోయే అసెంబ్లీ సమావేశాల్ని కుదిపేసేలా కనిపిస్తోంది.

జగన్ సర్కార్ కు కేంద్రం షాక్ ఏపీలో రాజధాని రచ్చ నడుస్తున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఇవాళ ప్రభుత్వానికి ఓ షాకిచ్చింది. రాజధానుల విషయంలో ఇప్పటికే వైసీపీ సర్కార్ కు సహకరించడం లేదన్న విమర్శలు ఎదుర్కొంటున్న (మిగతా 2లో)

## దివ్యాంగుల సంక్షేమం కోసం కేంద్రం విశేష కృషి చేస్తోంది



**విజయవాడ, (పీఐబీ):** దివ్యాంగుల, వృద్ధుల సంక్షేమ కోసం కేంద్ర ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని కేంద్ర సామాజికన్యాయ మరియు సాధికారత శాఖ సహాయమంత్రి ఏ.నారాయణ స్వామి తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దిశానిర్దేశకత్వంలో దివ్యాంగుల సంక్షేమం కోసం విస్తృత పథకాలను ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం, కోవిడ్ మహమ్మారి ప్రపంచాన్ని వణికిస్తున్న సమయంలోనూ దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమం కోసం ప్రత్యేక పథకాలను తీసుకువచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. దివ్యాంగులకు చేసే సేవ భగవంతుని సేవకంటే గొప్పదన్న ఆయన, సమాజంలో ప్రతిఒక్కరూ దివ్యాంగులకు, వృద్ధులకు సహాయసహకారాలు అందించాలని పిలుపునిచ్చారు.

మంగళవారం ఆంధ్రప్రదేశ్ లోని ప్రకాశం జిల్లా ఒంగోలు నియోజక వర్గంలో పర్యటించిన శ్రీ ఏ. నారాయణస్వామి, దివ్యాంగులు, వయోవృద్ధుల అవసరాలను తీర్చేలా కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ "అలిమ్కో" తయారు చేసిన ప్రత్యేక పరికరాలను జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. కలెక్టరేట్ లోని స్పందన హాలులో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు వీటిని అందజేశారు.

ఈ సందర్భంగా శ్రీ నారాయణ స్వామి మాట్లాడుతూ జిల్లాలోని ఒంగోలు, దర్శి, గిద్దలూరు, కొండపి, యర్రగొండపాలెం, కనిగిరి, మార్కాపురంలలో నిర్వహించిన గుర్తింపు శిబిరాలలో నమోదు చేసుకున్న 1583 మంది దివ్యాంగులు, వృద్ధులకు ఉచితంగా 2.5 కోట్ల రూపాయల ఉపకరణాలు పంపిణీ చేసే క్రమంలో తొలుత ఒంగోలులో ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. బ్యాటరీ ట్రై సైకిళ్ల తప్ప మిగతా మామూలు ట్రై సైకిళ్లు, ఇతర పరికరాలను దివ్యాంగులకు, వృద్ధులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఒక్కో బ్యాటరీ ట్రై సైకిల్ విలువ సుమారు రూ.42 వేలు అని, అందించే మొత్తం బ్యాటరీ ట్రై సైకిళ్ల విలువ రూ.1.15 కోట్లు అని వివరించారు. ఇందులో లబ్ధిదారుల వాటాగా రూ.25 లక్షలను ఎం.పి. ల్యాడ్స్ నిధుల నుంచి స్థానిక ఎం.పి. మాగుంట శ్రీనివాసులు రెడ్డి చెల్లించారని, మిగతా నిధులను కేంద్ర ప్రభుత్వం కేటాయించి అలిమ్కో సంస్థ నుంచి వీటిని లబ్ధిదారులకు అందిస్తున్నామన్నారు. దివ్యాంగులకు కేంద్రం అండగా ఉంటుందన్నారు. కేవలం ఈ పరికరాలు సరఫరా చేయడమే కాకుండా మాటలు రాని పిల్లలకు కాక్లియర్ ఇంప్లాంట్ చికిత్స కూడా చేయిస్తున్నామని చెప్పారు. ఈక్యూ వైకల్యంతో బాధపడుతున్న వారికి ఉపయోగకరంగా ప్రత్యేక కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వాల అభ్యర్థన మేరకు ఏవిధమైన సహాయ సహకారాలు అందించడానికైనా కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని (మిగతా 2లో)

## రైల్వే డీఆర్ఎంని కలిసిన ఎంవీవీ, గాజువాక ఎమ్మెల్యే తిప్పల



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం డివిజనల్ రైల్వే మేనేజర్ అనూప్ కుమార్ సత్పతిని విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు ఎంవీవీ సత్యనారాయణ, గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి డీఆర్ఎం కార్యాలయంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలుసుకొని స్థానిక ప్రజల అవసరాల దృష్ట్యా ఈ క్రింది సమస్యలను పరిష్కరించవలసినదిగా కోరారు.

విశాఖపట్నం నగరంలో వడ్లపూడి కూడలి నుండి తుంగ్లాం మరియు చుక్కవానిపాలెం మీదుగా షీలా నగర్ జంక్షన్ వరకు ఉన్న ఆరు (6) కి.మీ రోడ్డు మార్గం లో తుంగ్లాం వద్ద ఎల్‌సీ గేటు ఉంది. మరియు తుంగ్లాంకు ఇరువైపులా పారిశ్రామిక ప్రాంతం ఉంది దీని కారణంగా ఈ రోడ్డు పారిశ్రామిక పరంగా ఎక్కువ ట్రాఫిక్ రద్దీ ఉన్నందున మరియు ఈ మార్గంలో రైల్వే ట్రాఫిక్ కూడా ఎక్కువగా ఉంటున్న కారణంగా ఒక రోజులో గరిష్ట సమయం ఎల్ సి గేట్ మూసివేయబడి ఉంటుంది. దీని వలన ఈ ఎల్‌సీ గేటు వద్ద రోజులో పలుమార్లు ట్రాఫిక్ రద్దీ ఏర్పడుతోంది. దీనికారణంగా తుంగ్లాంకు, చుక్కవానిపాలెం మరియు ఇతర ప్రాంతాల వైపు ప్రయాణీకులు ప్రయాణించడానికి ఎల్‌సీ గేటు వల్ల తీవ్ర ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంది. ఈ సమస్య పరిష్కారం కోసం తుంగ్లాం ఎల్ సీ గేట్ వద్ద టూ వే ఎల్ హెచ్ ఎస్ చాలా అవసరం. కావున తుంగ్లాం వద్ద ఒక టూ వే ఎల్‌హెచ్‌ఎస్‌ను మంజూరు చేసి స్థానిక ప్రజల (మిగతా 2లో)

## ఢిల్లీలో స్వాత్మానంద స్వామీజీకి భక్తుల తాకిడి





**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** భగవద్గీత ప్రస్తావించిన అనేక కోణాలను విశ్లేషిస్తూ రాసిన గీతాచరణం పుస్తకాన్ని ఆ పుస్తక రచయిత, ఐఏఎస్ అధికారి కె.శివప్రసాద్ విశాఖ శ్రీ శారదాపీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర స్వామికి అందజేశారు. ఢిల్లీలో ఉన్న స్వాత్మానందేంద్ర స్వామిని ఆయన కలిశారు. భగవద్గీతను ఆచరణలో పెట్టడం ఎంత ప్రధానమో తన విశ్లేషణ ద్వారా తెలుసుకోవచ్చని రచయిత కె.శివప్రసాద్ వివరించారు. గీతా సారాన్ని తక్కువ సమయంలో, సంపూర్ణంగా తెలుసుకోవడానికి గీతాచరణం పుస్తకం దోహదపడుతుందని తెలిపారు. పుస్తక రచయిత కె.శివప్రసాద్ ప్రస్తుతం పంజాబ్ రాష్ట్ర పంచాయత్ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా విధులు నిర్వర్తిస్తున్నారు. శివప్రసాద్ వెంట ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అనిల్ కుమార్ సింఘాల్, ఏపీ భవన్ రెసిడెంట్ కమిషనర్ ప్రవీణ్ ప్రకాష్ స్వామీజీని కలిశారు.

**మోపిదేవి దంపతులకు స్వాత్మానందేంద్ర ఆశీస్సులు**

రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ దంపతులు ఢిల్లీలో స్వాత్మానందేంద్ర స్వామిని కలిశారు. స్వామీజీ చేతులమీదుగా రాజశ్యామల అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించి ఆశీస్సులు అందుకున్నారు. అలాగే యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యదర్శి వసుధా మిశ్రా కూడా స్వాత్మానందేంద్రను కలిశారు. విశాఖ శ్రీ శారదాపీఠం ఏర్పాటు చేసిన స్వధర్మ వాహిని సంస్థ ప్రణాళికలు ఉద్యోగుల్లో ధర్మాచరణ పట్ల అవగాహన పెంచేలా చూడాలని కోరారు. ఉద్యోగులు ధర్మాచరణ వైపు నడిస్తే నిజాయతీ పెరుగుతుందని అని వసుధా మిశ్రా అభిప్రాయపడ్డారు.

## ఉత్తరాంధ్ర ప్రజల పొట్ట కొట్టొద్దు



**విజయనగరం:** అమరావతి పాదయాత్రను, ఉత్తరాంధ్రపై దాడిగా, జెడ్‌పి ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అభివర్ణించారు. చంద్రబాబునాయుడు, టిడిపి నాయకులు వెనక ఉండి, ఈ పాదయాత్రను నడిపిస్తున్నారని ఆరోపించారు. విశాఖను పరిపాలనా రాజధానిగా చేయాలని ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకొని, తమ ప్రాంత ప్రజల పొట్ట కొట్టొద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇకనైనా టిడిపి నాయకులు ఉత్తరాంధ్రకు మద్దతుగా నోరు విప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

జెడ్‌పి ఛైర్మన్ శ్రీనివాసరావు మంగళవారం మీడియాతో మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా ఉత్తరాంధ్ర ప్రాంతం వెనుకబడి ఉందన్నారు. ఈ ప్రాంత వెనుకబాటు తనాన్ని రూపుమాపేందుకు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి కృత నిశ్చయంతో ఉన్నారని అన్నారు. ఉత్తరాంధ్ర వెనుకబడిన ప్రాంతమని, ఎన్నో సహజ వనరులు ఉన్నప్పటికీ, వాటిని గత ప్రభుత్వాలు వినియోగంలోకి తీసుకురాకపోవడం వల్ల, ఇప్పటికీ ఉత్తరాంధ్ర వెనుకబడిన ప్రాంతంగానే మిగిలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. వివిధ సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడానికి ప్రయత్నించడమే కాకుండా, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ద్వారా ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసేందుకు ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు. విశాఖలో సెజ్‌లు, ఐటి పార్కులను ఏర్పాటు చేసి, ఈ ప్రాంత ప్రజలకు ఉద్యోగాల కల్పనకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఫీజు రీఎంబర్స్ మెంటు, విద్యారంగానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సహాల ఫలితంగా, ఈ ప్రాంతంలో విద్యార్థులు బాగా చదువుకొని, ఇప్పుడిప్పుడే అభివృద్ధి బాటలో అడుగు వేస్తున్నారని చెప్పారు. విశాఖపట్నానికి రాజధాని వస్తే, తమ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందమే కాకుండా, నిరుద్యోగులకు ఉద్యోగాలు లభిస్తాయని, వేలాదిమందికి ఉపాధి లభిస్తుందని అన్నారు. ఇలాంటి తరుణంలో విశాఖలో రాజధాని ఏర్పాటుకు అడ్డంకులు సృష్టించి, తమ ప్రజల అభివృద్ధికి ఆటంకం కలిగించవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.

విశాఖపట్నంలో రాజధాని ఏర్పాటకు మద్దతుగా, ఉత్తరాంధ్ర టిడిపి నాయకులతోపాటు మిగిలిన నాయకులంతా నోరు విప్పాలని ఛైర్మన్ శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఇలాంటి తరుణంలో మౌనం దాల్చడం, ఉత్తరాంధ్రకు శ్రేయస్కరం కాదని ఆయన హితవు పలికారు. ఇక్కడి ప్రజలు ఓట్లేస్తే గెలిచి, కేంద్రమంత్రి పదవిని అలంకరించిన (మిగతా 2లో)

# నేటినుండి విజయవాడ పీఐబీలో సెల్లర్ సంవాద్

**విజయవాడ, (పీఐబీ):** వన్-స్టాప్ గవర్నమెంట్ ఇ-మార్కెట్ ప్లేస్-నేషనల్ పబ్లిక్ ప్రొక్యూర్‌మెంట్ పోర్టల్ విక్రయ లబ్ధిదారులతో పరస్పర సంభాషణ చేయడానికి గవర్నమెంట్ ఇ-మార్కెట్ ప్లేస్ కొత్త ఫీచర్లు, కార్యాచరణల గురించి వారికి అవగాహన కల్పించడానికి దేశవ్యాప్తంగా 'సెల్లర్ సంవాద్'ని నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమాలు 14 నుండి 23 సెప్టెంబర్ 2022 వరకు నిర్వహించ తలపెట్టారు. విజయవాడలో, సెల్లర్ సంవాద్ 2022 సెప్టెంబర్ 16న CGO కాంప్లెక్స్, 2వ అంతస్తు ఆటో నగర్‌లోని ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహిస్తారు.

GeM వస్తువులు, సేవల సేకరణ కోసం పరిపూర్ణ ఆన్‌లైన్ మార్కెట్‌ప్లేస్. ఇది గౌరవనీయులైన ప్రధాన మంత్రి దార్శనికత కారణంగా 2016 ఆగస్టు 9న ఉద్భవించింది. GeM పబ్లిక్ ప్రొక్యూర్‌మెంట్‌ను పునర్నిర్వచించటానికి కొత్త విధానంగా ప్రసిద్ధి చెందింది. ప్రభుత్వ కొనుగోలుదారులు ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా సేకరణ చేసే విధానంలో సమూల మార్పులను తీసుకురాగలిగింది. GeM అనేది కాంటాక్ట్ లెస్, పేపర్‌లెస్ క్యాష్‌లెస్ అనే మూడు స్తంభాలపై నిలుస్తుంది, అవి సమర్థత, పారదర్శకత చేరికల వల్ల సాకారమవుతుంది.

GEM 2021-22 ఆర్థిక సంవత్సరంలో ఒకే ఆర్థిక సంవత్సరంలో సేకరణ విలువ లక్ష కోట్ల రూపాయిల మైలురాయిని అధిగమించడం గమనార్హం. సంచితంగా, GeM INR 2.82 లక్షల కోట్ల విలువైన 1 కోటి లావాదేవీలను చేసింది. దేశవ్యాప్తంగా కొనుగోలుదారులు అమ్మకందారులతో సహా వాటాదారుల సమిష్టి మద్దతుతో మాత్రమే ఇది సాధ్యమైంది.

GeM కొనుగోలుదారులు అన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ శాఖలు, సహకార సంఘాలు ప్రభుత్వ రంగ సంస్థలలోనూ ఉంటారు. GeM విక్రేతల వైవిధ్య స్వభావం 'సమిష్టిత' స్తంభంపై స్పష్టంగా ప్రతిబింబిస్తుంది. పెద్ద కంపెనీలు సమ్మేళనాల నుంచి ప్రారంభించి, విక్రేత బేస్‌లో దేశం నలుమూలల నుండి మహిళా పారిశ్రామికవేత్తలు, స్వయం-సహాయ సమూహాలు MSME విక్రేతలు ఉన్నారు. అంతేకాకుండా, MSMEలు SHGల కోసం నిరంతరాయ ఆన్‌బోర్డింగ్ అనుభవాన్ని నిర్ధారించడానికి GeM పోర్టల్‌లో ప్రత్యేక నిబంధనలు కూడా సృష్టించారు. 61 వేల మంది నమోదిత ప్రభుత్వ కొనుగోలుదారులు 48.6 లక్షల మంది విక్రేతలు సర్వీస్ ప్రొవైడర్లు GeM కార్యకలాపాల పరిమాణం చెప్పుకోదగినంత పెద్దది.

GeM ప్రారంభం నుంచి, కొత్త ఉత్పత్తి సేవా వర్గాలను నిరంతరం జోడించడం ద్వారా క్రమంగా అభివృద్ధి చెందుతోంది. ప్రస్తుతం, GeMలో దాదాపు 300 సేవా వర్గాలు 10000ం కంటే ఎక్కువ ఉత్పత్తి వర్గాలు అందుబాటులో ఉన్నాయి. ఈ కేటగిరీలు దాదాపు 44 లక్షల ఉత్పత్తి సేవా సమర్పణల కేటలాగ్‌లను కలిగి ఉన్నాయి. ఇంకా, GeM అభివృద్ధి చెందుతున్న ప్లాట్‌ఫారమ్ పోర్టల్‌కి కొత్త ఫీచర్లు కార్యాచరణలను జోడించడం కోసం అవిశ్రాంతంగా పని చేస్తుంది. ఈ సూత్రానికి అనుగుణంగా, గత 24 నెలల్లో సుమారు 2000 చిన్న 460ం ప్రధాన కార్యాచరణలు ప్రవేశపెట్టారు.

దీన్ని ఒక ఆచరణాత్మక ఆలోచనగా భావించి, భారతదేశ పబ్లిక్ ప్రొక్యూర్‌మెంట్ ఎకోసిస్టమ్‌లో పెద్ద సంఖ్యలో అమ్మకందారులను GeM ప్రభావితం చేయగలిగింది.

# అసెంబ్లీ ఎన్నికల బరిలో జీవితా రాజశేఖర్ ?



తెలంగాణ ప్రాంతంలో పార్టీని పటిష్టం చేసేందుకు బీజేపీ అధినాయకత్వం పావులు కదుపుతున్నది. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించేందుకు రకరకాల వ్యూహాలను తెలంగాణలో అమలు చేస్తున్నది. అందులో భాగంగా సినీ తారలకు గాలం వేస్తూ పార్టీని మరింత ఆకర్షణీయంగా చేసేందుకు ప్లాన్ చేస్తున్నది. ఈ క్రమంలోనే ఇటీవల పలువురు సినీతారలను పార్టీలో చేర్చుకొనేందుకు ఆపరేషన్ ఆకర్ష్ కార్యక్రమాన్ని చేపట్టింది. అందులో భాగంగానే జీవితను వచ్చే ఎన్నికల్లో పోటీలో నిలిపేందుకు రంగం సిద్ధం చేస్తున్నది. ఆ వివరాల్లోకి వెళితే..

**గెలుపు గుర్రాలపై బీజేపీ ఫోకస్**

తెలంగాణలో వచ్చే ఏడాది జరిగే ఎన్నికల్లో తమ అభ్యర్థులను రంగంలోకి దించేందుకు బీజేపీ పక్కా ప్లాన్‌తో ముందుకెళ్తున్నది. బలమైన టీఆర్ఎస్‌ను ఎదురించి విజయం సాధించే గెలుపు గుర్రాలపై ఫోకస్ పెట్టింది. దాంతో తెలంగాణ ప్రాంతంలో రాజకీయాలను ప్రభావితం చేసే అభ్యర్థుల ఫోకస్ పెట్టింది.

జూనియర్ ఎన్టీఆర్, నితిన్‌తో భేటీలు

తెలంగాణ ప్రాంతంలో రాజకీయంగా సానుకూలత పెంచుకోవడానికి, వాతావరణాన్ని తమకు అనుకూలంగా మార్చుకోవడానికి బీజేపీ కొత్త ఎత్తుగడలను వేస్తూ కనిపిస్తున్నది. ఈ క్రమంలో జూనియర్ ఎన్టీఆర్‌తో అమిత్ షా భేటీ కావడం, అలాగే బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా యువ హీరో నితిన్‌తో సమావేశం ఆసక్తికరమైన చర్చకు దారి తీశాయి.

జీవితా రాజశేఖర్ మరింత యాక్టివ్‌గా

తెలంగాణలో ఇలాంటి రాజకీయ పరిణామాల నేపథ్యంలో జీవిత రాజశేఖర్‌ను పార్టీలో క్రియాశీలకంగా మార్చింది. ఇటీవల రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ నిర్వహించిన పాదయాత్రలో జీవితా రాజశేఖర్ చురకుగా పాల్గొన్నారు. పాదయాత్రలో భాగమై పార్టీ కార్యకలాపాల్లో మరింత ఆకర్షణీయంగా మారారు. బండి సంజయ్ పాదయాత్రలో జీవిత రాజశేఖర్ టీఆర్ఎస్ ప్రభుత్వంపై చేసిన వ్యాఖ్యలు, విమర్శలు చర్చనీయాంశమయ్యాయి.

**పంచాంగం**

బుధవారం 14-9-2022
శుభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం వర్ష రుతువు
భాద్రపద మాసం

తిథి : బ. చవితి ఉ. 10.29
నక్షత్రం : అశ్వని ఉ. 06.58
వర్జ్యం : సా. 05.00 ల 06.40 వ




సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.
బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నై నగరంలో ఉన్నారు.
సెల్ : 9440537607


# విమ్స్ ఆసుపత్రి వెనుక భాగంలో మృతదేహం



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** విమ్స్ ఆసుపత్రి వెనుక భాగంలో గుర్తు తెలియని ఓ వ్యక్తి సుమారు (45) సంవత్సరాల వయస్సు కలిగిన ఓ వ్యక్తి మతిస్థిమితం లేక తోట గరువు స్కూల్, విమ్స్ ఆసు పత్రి చుట్టూ కొద్ది రోజులుగా తిరుగుతూ ఎవరైనా భోజనం , ఆహారం పదార్థాలు ఏమైనా పెడితే తింటూ ఉండే వాడని బి. ఎన్ .ఆర్ నగర్ వెనుక గల విమ్స్ ఆసుపత్రి ఖాళీ స్థలంలో తుప్పలు చెట్లు పొదలు లోకి వెల్లిపోయి తిరిగి ఎటు వెళ్లాలో తెలియక లేవలేని స్థితిలో ఆహారం లేక సుమారు వారం రోజుల క్రితం మృతి చెంది ఉండవచ్చని పందులు పెంచే వ్యక్తి ఆ ప్రాంతంలో మృతదేహాన్ని చూసి వాలంటరీ సాయి కి చెప్పగా పోలీసులకు ఫిర్యాదు చేశారనితెలిపారు . ఆరిలోవ సీఐ ఇమ్మానియేల్ రాజు, కానిస్టేబుల్ బాల రాజు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

# బీజేపీ ప్రజా పోరు యాత్ర ఇంచార్జ్ల నియామకం



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** వైకాపా వైపల్యాల పై భాజపా రాష్ట్రం లో నిర్వహించనున్న ప్రజా పోరు యాత్ర కు అల్లూరి జిల్లా నుంచి నలుగురు నీ జిల్లా, అసెంబ్లీ ఇంచార్జి లుగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు నియమించారనీ బీజేపీ జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు తెలిపారు ,జిల్లా ఇంచార్జి గా సల్ల రామకృష్ణ, పాడేరు అసెంబ్లీ ఇంచార్జి గా కూడ కృష్ణ రావు, అరకు అసెంబ్లీ ఇంచార్జి గా పాంగి మత్స్య కొండ బాబు,రంపచోడవరం అసెంబ్లీ ఇంచార్జి గా ఈక బుల్లి కొండలు దొర నియమితులు అయ్యారు,రాష్ట్ర వ్యాప్తంగా సెప్టెంబర్ 19 నుంచి అక్టోబర్ 02 వరకు అరకు పార్లమెంట్ లో 90 స్థలాల్లో జరిగే బీజేపీ ప్రజా పోరు యాత్రను వీరు పర్యవేక్షణ చేస్తారు, కేంద్ర ప్రభుత్వం గిరిజన ప్రాంత అభివృద్ధికి విడుదల చేసిన నిధులు, సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ, వైసీపీ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండ గడుతూ ఈ యాత్ర కొనసాగుతుంది,ఈ యాత్ర లకు కేంద్ర, రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొంటారు,ఈ సందర్భంగా పలువురు బీజేపీ నాయకులు వీరికి శుభాకాంక్షలు తెలిపారు.

# గడప గడపకు మన ప్రభుత్వంలో తిప్పల బిజీబిజీ



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** : గాజువాక జోనల్ పరిధి, జీవీఎంసీ 74వ వార్డు లో మంగళవారం జరిగిన ,గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని. గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, వార్డు కార్పొరేటర్ తిప్పల వంశి రెడ్డి , గాజువాక వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జ్ తిప్పల దేవన్ రెడ్డి లు విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ 3 సంవత్సరాలలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల గురించి ఇంటి ఇంటికి తిరిగి ప్రజలకు వివరించారు. ఏ ప్రభుత్వం అవలంబించని సంక్షేమ పథకాలను, వైయస్సార్ ప్రభుత్వంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి అవలంబించారని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో స్థానికులతో పాటు, గాజువాక నియోజకవర్గ నాయకులు, జీవీఎంసీ జోనల్ కమిషనర్ పి. సింహాచలం, మరియు తదితర జోనల్ కార్యాలయ సిబ్బంది, వార్డ్ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# (మొదటి పేజీ తరువాయిలు)

## విశాఖలో రాజధానిపై సుబ్బారెడ్డి హామీ

విమర్శించారు. చంద్రబాబునాయుడు చేస్తున్న కుట్రలను ఎదుర్కొంటూ ముందుకు సాగుతున్నామని ఆయన చెప్పారు. ఈ ప్రాంతం అభివృద్ధికి చెందకుండా ఉండేందుకు చంద్రబాబునాయుడు చేస్తున్న కుట్రలను ప్రజల అందరికీ తెలియజేసే బాధ్యత కార్యకర్తలపై ఉందని సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. ఈ ప్రాంతం పైకి దండయాత్ర గా వస్తున్న వారికి శాంతియుతంగా నిరసన తెలియ చేయాలని ఆయన కోరారు. అభివృద్ధి కాంక్షించే ఈ ప్రాంత ప్రజలు చంద్రబాబునాయుడు చేస్తున్న కుట్రలను సహించ బోరని అన్నారు. దేశంలో మరే రాష్ట్రంలోనూ అమలు కాని పథకాలను ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి ప్రజలకు అందజేస్తూ ఉంటే, వాటిని అడ్డుకునేందుకు చంద్రబాబు నాయుడు అనేక ప్రయత్నాలు చేస్తున్నారని సుబ్బారెడ్డి అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు 98.5 శాతం అమలు చేశామని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబుకు అధికారం ఇస్తే సంక్షేమ పథకాలకు తూట్లు పొడుస్తారనిఅయన అన్నారు. ఇప్పటి వరకు జరిగిన అన్ని ఎన్నికల్లో వైసీపీకి మద్దతు ఇచ్చిన ప్రజలు వచ్చే ఎన్నికల్లో కూడా వైసీపీని గెలిపించాలని ఆయన కోరారు. త్వరలోనే తాను కూడా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొంటానని సుబ్బారెడ్డి వెల్లడించారు. ఇదిలా ఉండగా వచ్చే ఏడాది మార్చిలో జరిగే ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా సీతంరాజు సుధాకర్ ని ఎంపిక చేశామని అతనిని గెలిపించే బాధ్యతను కార్యకర్తలు, నాయకులు తీసుకోవాలని సుబ్బారెడ్డి కోరారు

రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ విశాఖ పరిపాలన రాజధానిగా అయితేనే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ ప్రాంతానికి మేలు జరగకూడదన్న దురుద్దేశంతో చంద్రబాబు నాయుడు దండయాత్ర సాగిస్తున్నారని, ఈ ప్రాంతంపై మమకారం ఉన్నవారు, విజ్ఞులు దీన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. పాదయాత్ర పేరుతో ఈ ప్రాంతాల్లో విద్వేషాలు రెచ్చగొడతారన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం దీనికి అనుమతి ఇవ్వలేదని ఆయన చెప్పారు. యాత్రలో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరిగినా దానికి చంద్రబాబునాయుడే బాధ్యత వహించాలని ఆయన హెచ్చరించారు. అమరావతితో పాటు ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి కట్టుబడి ఉన్నారని అమర్నాథ్ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రభుత్వ విప్ ధర్మశ్రీ మాట్లాడుతూ ఓటర్ల నమోదు ప్రక్రియలో కార్యకర్తలు, నాయకులు కీలక పాత్ర పోషించాలని కోరారు. ఇందుకోసం ఈనెలాఖరులోగా గ్రామ కమిటీల నియామక ప్రక్రియ కూడా పూర్తి చేస్తామని ఆయన తెలియజేశారు. మూడు రాజధానుల ఏర్పాటుకు మద్దతుగా తీర్మానం చేశారు.

ఈ సమావేశంలో మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, జిల్లా పరిషత్ చైర్పర్సన్ సుభద్ర, అనకాపల్లి ఎంపీ సత్యవతమ్మ, ఎమ్మెల్యేలు కన్నబాబు రాజు, గొల్ల బాబురావు, ఉమాశంకర్ గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క రాజధానికే కేంద్రం ఆమోదం

కేంద్రం.. ఇప్పుడు త్వరలో జరిగే హోంశాఖ భేటీలోనూ ఏపీ రాజధాని పేరుతోనే చర్చ కొనసాగించేలా కనిపిస్తోంది. ఇందుకు తగినట్లుగానే ఏపీలో రాజధాని అంటూ ప్రస్తావిస్తూ నిధుల విడుదలను అజెండాలో చేర్చింది. దీంతో ఈ వ్యవహారం కాస్తా అమరావతి రాజధానికి ఇదో గుడ్ న్యూస్ గానూ, జగన్ సర్కార్ కు బ్యాడ్ న్యూస్ గానూ మారినట్లు కనిపిస్తోంది.

ఒక్కరాజధానికే నిధులు ఈ నెల 27న ఢిల్లీలో ఏపీ-తెలంగాణ మధ్య నెలకొన్న విభజన సమస్యల పరిష్కారం కోసం కేంద్ర హోంశాఖ కీలక భేటీ నిర్వహిస్తోంది. ఇందులో ఏపీ రాజధానికి నిధులు కేటాయించే అంశాన్ని అజెండాలో చేర్చుతున్నట్లు కేంద్రం ప్రకటించింది. ఇవాళ విడుదలైన ఈ అజెండాలో ఏపీలో ఏకైక రాజధానికి నిధులు సహా పలు అంశాల్ని కేంద్రం చేర్చింది. అయితే మిగతా అంశాలు ఎప్పుడూ ఉండేవే కాబట్టి, రాజధాని అంశం మాత్రం రాజకీయంగా మరో రచ్చకు కారణమవుతోంది. కేంద్రం ఏకైక రాజధాని అని ప్రస్తావించడం వెనుక ఉన్న కారణాలపై అంతా ఆరా తీసే పనిలో ఉన్నారు.

**మూడు రాజధానుల బిల్లు వేళ ఝలక్ ?**

ఏపీలో ఎల్లుండి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం మూడు రాజధానుల బిల్లు ప్రవేశపెట్టేందుకు ప్రయత్నిస్తోంది. ఐదు రోజుల పాటు సాగే సమావేశాల్లో అమరావతి తో పాటు మూడు రాజధానులపై మరోసారి చర్చ పెట్టి కీలక బిల్లును ఆమోదింపజేసుకునేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఇలాంటి కీలక సమయంలో కేంద్ర హోంశాఖ సమావేశం అజెండాలో ఏకైక రాజధానికి నిధులంటూ కేంద్రం చేసిన ప్రకటన కాక రేపేలా ఉంది. కేంద్రం హోంశాఖ భేటీ అజెండాలోఏకైక రాజధానికి నిధులంటూ ప్రస్తావించిన నేపథ్యంలో వైసీపీ సర్కార్ స్పందన ఎలా ఉంటుందో చూడాల్సి ఉంది. ఇప్పటికే సాంకేతిక కారణాలతో అమరావతినే రాజధాని ఉంచి, మరో రెండు రాజధానుల్ని వేసవి, శీతాకాల రాజధానులుగా మార్చే అవకాశం ఉందన్న ప్రచారం కూడా ఉంది. ఇలాంటి తరుణంలో కేంద్రం ఏకైక రాజధానికి నిధులిస్తే అవి ఎక్కడ ఖర్చుపెట్టాలన్న దానిపైనా సందిగ్ధత నెలకొంది.

## దివ్యాంగుల సంక్షేమం కోసం కేంద్రం విశేష కృషి చేస్తోంది

ఆయన చెప్పారు. గతంలో తాను సామాజిక కార్యకర్తగా పనిచేశానని, ఈ దృష్ట్యా దివ్యాంగులకు, వృద్ధులకు ఏవిధమైన సహాయం అందించడానికైనా ప్రభుత్వం తరపున ఎల్లవేళలా ముందుంటానన్నారు. ప్రతి జిల్లాలో మెడికల్ కాలేజీ ఏర్పాటుకు కూడా కేంద్రం చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.

ఎం.పి. శ్రీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ కేంద్రం చేస్తున్న సహాయానికి కృతజ్ఞత తెలిపారు. ఒంగోలులో రూ.26.64 లక్షల విలువ చేసే 72 బ్యాటరీ ట్రై సైకిళ్లు, రూ.3 లక్షలు విలువ చేసే 27 ట్రై సైకిళ్లు, రూ.2 లక్షలు విలువ చేసే వీల్చైర్లు, రూ.5.80 లక్షలు విలువ చేసే ఇతర సహాయ పరికరాలను ఉచితంగా అందజేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటివరకూ 206 బ్యాటరీ ట్రై సైకిళ్లకు లబ్ధిదారుల వాటా క్రింద ఎం.పి. ల్యాడ్స్ నిధుల నుంచి అందజేశానని, మిగతా బ్యాటరీ ట్రై సైకిళ్లకు కూడా త్వరలోనే ఇలాగే చెల్లిస్తానని ప్రకటించారు. తమ జిల్లాలోని అవసరాల మేరకు కేంద్ర ప్రభుత్వం మరింత సహాయం చేయాలని ఆయన మంత్రిని కోరారు. రాష్ట్రానికి రావలసిన పెండింగ్ ప్రాజెక్టులను కూడా త్వరగా మంజూరు చేయాలని అభ్యర్థించారు. కలెక్టరు శ్రీ ఏ.ఎస్. దినేష్ కుమార్ మాట్లాడుతూ 2020-21 సర్వే ప్రకారం ప్రస్తుతం ఈ ఉపకరణాలు అందిస్తున్నామన్నారు. దివ్యాంగులకు అవసరమైన ఉపకరణాలపై గ్రామ, వార్డు సచివాలయాల స్థాయిలో సర్వే నిర్వహించి కేంద్ర ప్రభుత్వానికి త్వరలోనే నివేదిస్తామన్నారు. వాస్తవ అవసరాలను గుర్తించి అలిమ్కో నుంచి లబ్ధిదారులకు పరికరాలు అందించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, ఎం.ఎల్.సి.లు తూమాటి మాధవ రావు, పోతుల సునీత, మద్య విమోచన ప్రచార కమిటీ ఛైర్మన్ లక్ష్మణ్ రెడ్డి, రాష్ట్ర దివ్యాంగులు, వయోవృద్ధుల సహాయ సంస్థ ఛైర్పర్సన్ ముంతాజ్ పఠాన్, పి.డి.సి.సి. బ్యాంకు ఛైర్మన్ మాదాసి వెంకయ్య, జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు జి. అర్చన, ఒంగోలు నగర మేయర్ సుజాత పలు కార్పొరేషన్ల చైర్ పర్సన్లు, డైరెక్టర్లు, ఒంగోలు ఆర్.డి.ఓ. విశ్వేశ్వరరావు, అలిమ్కో సంస్థ ప్రతినిధులు, పలువురు అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## రైల్వే డీఆర్ఎం ,ని కలిసిన విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎంవీవీ గాజువాక ఎమ్మెల్యే తిప్పల

ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ ప్రజల విశాఖపట్నం లోక్ సభ పార్లమెంటు సభ్యులు ఎం.వి.వి. సత్యనారాయణ , గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి మరియు వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర ప్రజల పొట్ట కొట్టొద్దు

పూసపాటి అశోక్‌గజపతిరాజు, ఉత్తరాంధ్రకు మద్దతుగా ఎందుకు నోరు విప్పడం లేదని ప్రశ్నించారు. పదవులను పొందడమే తప్ప, ఏనాడూ అశోక్‌గజపతిరాజు ఈ ప్రాంత అభివృద్ధిని పట్టించుకున్న పరిస్థితి లేదని విమర్శించారు. అమరావతి ప్రాంతం ఇప్పటికే ఆర్థికంగా ఎంతో అభివృద్ధి చెందిందని, అయినప్పటికీ అక్కడి ప్రజలు, ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంత అభివృద్ధికి అడ్డుకట్ట వేయడం మంచిది కాదని అన్నారు. అభివృద్ధిని ఒకే ప్రాంతానికి కేంద్రీకరించడం వల్లే, రాష్ట్ర విభజన జరిగి హైదరాబాద్‌ని కోల్పోయిన విషయాన్ని గుర్తు చేశారు. మళ్లీ అలాంటి తప్పు చేయకూడదన్న ఉద్దేశంతో, రాష్ట్రమంతా సమానంగా అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో, ముఖ్యమంత్రి తీసుకున్న మూడు రాజధానులు నిర్ణయానికి తాము సంపూర్ణంగా మద్దతు తెలుపుతున్నామని ప్రకటించారు. విశాఖలో పరిపాలనా రాజధానిని ఏర్పాటు చేసేందుకు ప్రతీఒక్కరూ సహకారాన్ని అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ మీడియా సమావేశంలో వీఎంఆర్‌డీఏ ఛైర్‌పర్సన్ విజయనిర్మల, వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శి కెవి సూర్యనారాయణరాజు పాల్గొన్నారు.

# రాజన్నదొరకు విశేష ప్రజాదరణ



**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** సమస్యలు ఉంటే తెలియజేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు గిరిజన సంక్షేమ శాఖా మంత్రి పీడిక రాజన్నదొర అన్నారు. సాలూరు మండలం దత్తివలస, గడివలస గ్రామాల్లో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంగళ వారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు గిరిజన సంక్షేమ శాఖా మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గడప గడపకు వెళ్తూ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. ప్రతి కుటుంబానికి అందిన ప్రయోజనాలను తెలిపారు. సమందిత కర పత్రాలను పంపిణీ చేసారు. కుటుంబాలకు అందిన ప్రయోజనాలు తెలియజేయడమే కాకుండా గ్రామాల్లో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన వివరించారు. పేద బడుగు వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఉప ముఖ్యమంత్రి అన్నారు.

కురుపాం శాసన సభ్యులు పాముల పుష్ప శ్రీ వాణి కురుపాంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా నాడు నేడు రెండవ దశలో మంజూరైన మంతినవలస మండల పరిషత్ పాఠశాలకు రూ.12 లక్షలు, కురుపాం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు రూ.58 లక్షలతో చేపట్టే పనులకు శాసన సభ్యులు శంఖుస్థాపన చేశారు. ప్రభుత్వం ఉన్నత లక్ష్యాల కోసం పనిచేస్తుందని ఆమె పేర్కొన్నారు. కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అనేక పథకాలు అమలు చేస్తు ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అధికారులు, అనధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వివేకా కేసులో కీలక పరిణామం-చేతులెత్తేసిన సీబీఐ



సీబీఐపై ప్రైవేటు ఫిర్యాదులు వివేకా హత్య కేసులో సీబీఐ విచారణకు హాజరుకావాలని నిందితుల్ని కోరింది. అయితే విచారణకు వెళ్లిన కొందరు ఇందులో తమకు అనుకూలంగా వాంగ్మూలం చెప్పాలని సీబీఐ అధికారులు వేధిస్తున్నారంటూ ఆరోపించారు. ఇదే అంశంపై దిగువ కోర్టుల్లో సీబీఐ అధికారి రామ్ సింగ్ పై చర్యలు కోరుతూ ప్రైవేటు పిటిషన్లు దాఖలు చేశారు. దీంతో సీబీఐ ఆత్మరక్షణలో పడాల్సి వచ్చింది. ఈ వ్యవహారంపై గతంలోనే హైకోర్టును ఆశ్రయించిన సీబీఐకి మధ్యంతర ఉత్తర్వులతో తాత్కాలిక ఊరట దక్కింది. అయితే ఈ వ్యవహారం మరోసారి హైకోర్టు ముందుకు వచ్చింది.

చేతులెత్తేసిన సీబీఐ ? వివేకా కేసు దర్యాప్తుచేస్తున్న సీబీఐ అధికారి రామ్ సింగ్ పై దిగువ కోర్టుల్లో నిందితులు లేదా అనుమానితులు దాఖలు చేసిన ప్రైవేటు పిటిషన్లు కొట్టేయాలని హైకోర్టులో సీబీఐ పిటిషన్ వేసింది. దీనిపై విచారణ సందర్భంగా సీబీఐ న్యాయవాది కీలక వాదన వినిపించారు. విచారణకు నిందితుల్ని పిలిస్తే తమపైనే కేసులు దాఖలు చేస్తే ఇక వివేకా కేసులో దర్యాప్తు ముందుకు సాగదని హైకోర్టుకు తేల్చిచెప్పేశారు.

విశాఖ సమాచారమ్

బుధవారం 14-9-2022

## సహజ ఆభరణాలు

హస్తస్య భూషణం దానం.
సత్యం కంఠస్య భూషణం.
కర్ణస్య భూషణం శాస్త్రం.
భూషణైః కిం ప్రయోజనమ్."

హస్తస్య భూషణం దానం - చేతులకు దానమే భూషణం!

సత్యం కంఠస్య భూషణం - కంఠమునకు సత్యమే భూషణం!

శ్రోత్రస్య భూషణం శాస్త్రం - చెవికి ధర్మవచనములే ఆభరణములని ఇవే సహజమైన, శాశ్వతమైన భూషణాలని ఘోషించాడు ఒక కవి.

మానవ ధర్మానికి సంబంధించిన ఈ సుగుణాలు లేకుంటే మానవజన్మ వ్యర్థమౌతుందని అన్నాడు.

దీనికి ఉదాహరణగా ఒక చిన్న కథ.

ఒక అడవిలో మనుష్య శవం ఉంది. దానికి కొద్దిదూరం లో ఒక మహర్షి తపస్సు చేసుకుంటున్నాడు.

ఆ శవాన్ని తినేందుకు ఒక నక్క వచ్చింది, ముందుగా శవం చేతులను సమీపించింది, ఆ మహర్షికి అంతరాయం కలిగి కన్నులు తెరిచి చూచాడు.

వెంటనే దివ్యదృష్టితో చనిపోయిన ఆ వ్యక్తిని గురించి తెలుసుకున్నాడు.

నక్కను ఉద్దేశించి "ఈతని చేతులు ఎన్నడూ దానం గానీ, భగవంతుని గురించి జపం ఎప్పుడు చేసి ఎరుగవు కనుక వాటిని తినకూడదు!" అన్నాడు.

అప్పుడా నక్క చేతులను వదిలి చెవులను తినబోగా, "ఈ చెవులు ఎన్నడూ ధర్మశాస్త్రాలు గానీ , ఆత్మజ్ఞానానికి, శ్రీహరి నామం సంబంధించిన అంశాలనుగానీ వినలేదు. కాబట్టి చెవులు ముట్టదగినవి కావు!" అన్నాడు.

అపుడా నక్క కళ్ళను తినబోయింది. "ఈ నేత్రాలెన్నడూ సాధువులను,. భగవంతుని దర్శించినవి కావు కనుక తినరాదు!" అన్నాడు.

అపుడా నక్క కాళ్ళను తిందామనుకుంది.

అది గ్రహించి , "ఆ కాళ్ళు ఏనాడూ మానవులను భవసాగరము నుంచి తరింప జేసే సజ్జనులను , సాధువులను, భగవంతుని(శ్రీహరిని) దర్శించి ఎరుగవు కావున తినడానికి తగినవి కావు!" అన్నాడు.

మృతుడి ఉదరం అన్యాయార్జితంతో పెరిగింది కాబట్టి అదీ తినకూడనిదేనని ముని చెప్పాడు.

అపుడా నక్క కనీసం తలనైనా తిని తన కడుపునింపుకుందా మనుకుంది.

"బతికి ఉండగా ఇతగాడి తల గర్వంతో మిడిసిపడుతుండేది. అదీ తినేందుకు తగింది కాద"ని మహర్షి వారించాడు.

# ప్రజారోగ్యాన్ని గాలికి వదిలేసిన జిల్లా మంత్రులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లాలో ఇద్దరు మంత్రులు గుడివాడ అమర్నాథ్ బూడి ముత్యాల నాయుడు ఉన్నప్పటికీ ప్రజారోగ్యాన్ని కాపాడలేని అసమర్థులుగా ఉన్నారని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ శాసన మండల సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు పత్రికా విలేకరుల సమావేశంలో మండిపడ్డారు జిల్లాలో ప్రజారోగ్య ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కనీస వసతులు కల్పించలేని మంత్రులు ముత్యాల నాయుడు అమర్నాథ్ జగన్ రెడ్డి ప్రాపకం కోసం మూడు రాజధానుల వంత పలకడం అమ్మకు అన్నం పెట్టలేని వాడు పిన్నమ్మకి బంగారు గాజులు చేయిస్తానన్నట్లుగా మంత్రుల వ్యాఖ్యలు ఉన్నాయని జగదీష్ మండిపడ్డారు జిల్లాలో రైతాంగానికి అవసరమైన సాగునీటి పారుదల గ్రోయిన్లు, పంట కాలవలు మరమ్మత్తులు కనీసం నిర్వహించలేకపోయిన అసమర్థత మంత్రులుగా వీరు నిలుస్తారని జగదీష్ అన్నారు మూడు సంవత్సరాలుగా గోతులతో ప్రయాణికులకు గర్భిణీ స్త్రీలకు రోడ్లన్నీ నరకం చూపిస్తున్న ఇద్దరు మంత్రులు మానవత్వం లేకుండా ప్రవర్తించడం సిగ్గుచేటు అన్న విషయమని జగదీష్ అన్నారు జిల్లాకు ప్రధాన సాగు నీటి అవసరమైన సృజల స్రవంతి నిర్మాణం చేపట్టడం లేదని దానికోసం కనీసం శ్రద్ధ చూపించకపోవడం అదేవిధంగా ఇద్దరు మంత్రులు చంద్రబాబు నాయుడు తిట్టడానికి ప్రకటన నివ్వటానికి సమయం కేటాయిస్తున్నారన్న తప్ప జిల్లాలో ఉన్న మూడు సుగర్ ఫ్యాక్టరీలను ఆధునికరించలేని అసమర్థులు మంత్రులు మూడు రాజధానులు బిల్లు పెడతాను అనడం ఉట్టికి వేగనమ్మ స్వర్గానికి ఏగినట్టుగా ఉన్నాయని మంత్రులు వ్యాఖ్యలు ఉన్నాయని జగదీష్ అన్నారు ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల వాంఛా పోలవరం నిర్మాణం గురించి ఇద్దరు మంత్రులు పట్టించుకోకపోవడం నిధుల సమీకరించ పోవడం వీరి అసమర్థకుతకు నిదర్శనమని జగదీష్ అన్నారు విశాఖ జిల్లా రాజధానిగా ఎన్నో ఆశలు చూపిస్తున్న ఇద్దరు మంత్రులు 32 వేలకోట్ల ప్రభుత్వాస్తి గంగవరం పోర్టుని 646 కోట్లకి ఆదానికే అమ్మడం వీరి యొక్క అసమర్థతకు నిదర్శనం అన్నారు 556 రోజులుగా విశాఖ ఉక్కు కార్మికులు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమాలు నిరసనలు దీక్షలు చేస్తున్న ఈ ఇద్దరు మంత్రులు నోరు మెదపలేదని వీరి తాలూకా నీతి బాహ్యానికి ఇది నిదర్శనం అన్నారు జిల్లాలో ఉన్న పైన సూచించిన సమస్యలు పరిష్కారం కోసం ఇద్దరు మంత్రులు కృషి చేస్తే బాగుంటుందని లేకపోతే ప్రజాగ్రహం చవి చూడవలసిన అవసరం ఉంటుందని జగదీష్ హెచ్చరించారు. విలేకర్లసమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కొణతాల వెంకట్రావు, ధనాల విష్ణు చౌదరి పాల్గొన్నారు.

# కేసుల పరిష్కారంలో జాప్యం తగదు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** వాయిదాల ముసుగులో వినియోగదారుల కేసుల పరిష్కారంలో తీవ్ర జాప్యం జరుగుతుందని ... తక్షణం వినియోగదారుల రక్షణ చట్టం (సీపీఏ)-2019లోని సెక్షన్ 38 (7)ను సవరించాలని రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షుడు కాంద్రేగుల వెంకటరమణ, కన్సూమర్ కోఆర్డినేషన్ కౌన్సిల్ ఛైర్మన్ డాక్టర్ పి.రామారావు డిమాండ్ చేశారు. ఈ మేరకు కేంద్ర వినియోగదారుల వ్యవహారాల సెక్రటరీ రోహిత్ కుమార్ సింగ్ (న్యూ ఢిల్లీ)తో వారు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు వినియోగదారుల వ్యవహారాలకు సంబంధించిన వివిధ అంశాలపై ఆయనతో చర్చించారు. అనంతరం వారు విలేఖర్లతో మాట్లాడుతూ వినియోగదారుల కమిషన్లలో దాఖలవుతున్న కేసులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. వినియోగదారుల రక్షణ చట్టం-2019 సెక్షన్ 38 (7) ప్రకారం ప్రతి ఫిర్యాదును వీల్కైనంతవరకు వేగవంతంగా పరిష్కరించాలని సాధారణ ఫిర్యాద్కైతే మూడు నెలలు, విశ్లేషణ లేదా పరీక్షలు ఆయా వస్తువులకు అవసరమైతే 5 నెలల కాల వ్యవధిలో కేసులు పరిష్కరించాలన్నారు. అయితే అత్యధిక వినియోగదారుల కమిషన్లలో సహేతుకమైన కారణాలు చూపకుండా వాయిదాలు ఇవ్వడం వల్ల గడువులోగా కేసులు పరిష్కారానికి నోచుకోవడం లేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో తక్షణం వినియోగదారుల కమిషన్ల పనితీరుపై సమీక్షలు నిర్వహించి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. నిర్ణీత సమయం తర్వాత కేసును పరిష్కరించినప్పుడు, సంబంధిత కేసుకు సంబంధించిన వాయిదాకు గల కారణాలను వినియోగదారుల కమిషన్లు బాధితులకు వ్రాతపూర్వకంగా తెలియజేయాలన్నారు. సేవా ఛార్జీల నియంత్రణకు చట్టబద్ధమైన విధానాన్ని తీసుకురావాలి. రెస్టారెంట్లు, హెటళ్లలో వసూలు చేస్తున్న సేవా ఛార్జీల నియంత్రణకు కేంద్ర ప్రభుత్వం తక్షణం చట్టబద్ధమైన విధానాన్ని తీసుకురావాలని రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షుడు కాంద్రేగుల వెంకటరమణ, కన్సూమర్ కోఆర్డినేషన్ కౌన్సిల్ ఛైర్మన్ డాక్టర్ పి.రామారావు డిమాండ్ చేశారు. ఈ మేరకు సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ (సీసీపీఏ) 2022 జుల్కై 4న జారీ చేసిన మార్గదర్శకాలను దేశవ్యాప్తంగా అమలు చేయాలని కోరారు. సర్వీస్ ఛార్జీ అనేది ఇతర ఖర్చుల మాదిరిగా ఆహారం లేదా పానీయాల ధరల్లో అంతర్లీనంగా ఉండాలని సీసీపీఏ పేర్కొన్నప్పటికీ అమలు కావడం లేదన్నారు. హెటళ్లు, రెస్టారెంట్లు సేవా ఛార్జీలు విధించడం వల్ల వినియోగదారుల హక్కులకు భంగం కలుగుతుందన్నారు. వినియోగదారుల సంక్షేమ నిధి నిబంధనలు 2019లో నిబంధన 7ను సవరించాలని, కన్సూమర్ క్లబ్‌లు, వినియోగదారుల సమాచార కేంద్రాలను పునర్వ్యవస్థీకరించాలని కేంద్ర వినియోగదారుల వ్యవహారాల సెక్రటరీ రోహిత్ కుమార్ సింగ్‌ను కోరారు. ఈ మేరకు వారు వినతిపత్రాన్ని అందజేశారు. కాగా సీపీఏ-2019లోని సెక్షన్ 38 (7) సంబంధించి కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ అడిషనల్ సెక్రటరీ నిధి ఖరే, న్యాయ విభాగం యంగ్ ప్రొఫెసనల్ బి.ఆర్.వరుణితో కూడా వారు చర్చించారు.

## సత్యనారాయణ స్వామివారి ఆలయం ఆవరణ ప్రాంతంలో రక్షణ గోడ నిర్మించాలి



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కి బి. జె. పి.నాయకులు జీవీఎంసీ 2 వ వార్డు లో శ్రీ సత్యనారాయణ స్వామి వారి ఆలయం ఆవరణ కొండవాలు ప్రాంతం లో రక్షణ గోడ నిర్మించాలని బీజేపీ 1,2 వార్డు అధ్యక్షులు శీరపు రామలక్ష్మి "సహాయ కమీషనర్ " ధర్మాదాయ, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ శిరీషకి బీజేపీ నాయకులతో కలిసి వినతిపత్రం సమర్పించారు.

తగరపువలస '2వ వార్డు' పరిధిలో ఉన్నటువంటి శ్రీ సత్యనారాయణ స్వామివారి కొండ వాలు ప్రాంతంలో ఈ మధ్య కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రక్షణ గోడ కూలిపోవటంతో కొండవాలు ప్రాంతములో స్థానికంగా గత కొన్ని ఏళ్లగా నివసిస్తున్న అక్కడ ప్రజలు వారి ప్రాణాలు అరచేతులలో పెట్టుకొని భయభ్రాంతులకు గురి అవుతున్నారు. ఇంకా మిగిలి ఉన్న కొండ ప్రాంతం లో కొంతమంది వారి పలుకుబడి ఉపయోగించి కబ్జాలు చెయ్యడానికి ప్రయత్నాలు చేస్తున్నారు ఇంకొందరు జీ.వీ.ఎం.సీ.అనుమతులకు మించి ఆ కొండ వాలు ప్రాంతంలో భారీ భవన అంతస్థుల నిర్మాణాలు చేపడుతున్న ఈ క్రమంలో దురదృష్టావాశాత్తు అనుకోకుండా వచ్చిన విపత్తు వల్ల ఏమైనా ప్రమాదం జరిగిన ఆస్తి నష్టమే కాకుండా ప్రాణ నష్టం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని రామలక్ష్మి అన్నారు."శ్రీ గౌరవ సహాయ కమీషనర్" ధర్మాదాయ, దేవాదాయ శాఖ వారు సిబ్బందితో పూర్తి విచారణ జరిపి ఇక ఆలయం చుట్టుపక్కల కొత్త వ్యక్తులు కబ్జాలకు పాల్పడకుండా మరియు ఇటువంటి ప్రమాదాలు ఇకపై మళ్ళీఎప్పుడూ జరగకుండా ఆలయం చుట్టూ పక్కల ఆవరణలో శాశ్వతంగా రక్షణ గోడ నిర్మించాలని రామలక్ష్మి కోరారు. కార్యక్రమం లో బీజేపీ నాయకులు కురుమెళ్ల వెంకటేశ్వర రావు పెదగాడ విజయ రిక్క మంగవేణి తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు అవస్థలు పడుతున్న ప్రజలు



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** భీమిలి జోన్ లో గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు రోడ్లుల మీదకు, నివాసా ప్రాంతాలకు నీరు చేరడంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని ముఖ్యంగా 3వ వార్డులో ముఖ్యమైన ప్రాంతాలలో అధికారులు పర్యటించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగుకుండ చేపట్టాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, టెక్కలి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు కోరారు.

గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు, సోమవారం రాత్రి నుండి ఎడతెరపి లేని కురుస్తున్న అతి భారీ వర్షానికి భీమిలి జోన్ 3వ వార్డులో చాలా ప్రాంతాలు దెబ్బతిన్నాయని ముఖ్యంగా ప్రజలు నివాసాలు ఉండే ప్రాంతం, పర్యాటక ప్రాంతాలు దెబ్బ తిన్నాయని అన్నారు. వెంటనే అధికారులు పర్యటించి తగిన సహాయక చ ఉన్న ఉమర్ ఆలీషా ధ్యాన మందిరం వద్ద రోడ్డు మీదకు బారీగా ఎర్రమట్టి రావడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడిందని వెంటనే రోడ్డు మీద ఉన్న మట్టిని తొలగించే ప్రక్రియ చేయాలని అన్నారు. పర్యాటక ప్రాంతమైన భీమిలి బీచ్ లో ఉన్న గౌతమ్ బుద్ధుని విగ్రహం వద్ద చుట్టూ ఉన్న ఇనుప వాసలు విరిగిపోవడం, ఫ్లోరింగ్ పూర్తిగా దెబ్బతిని ఉందని గంటా నూకరాజు తెలియజేసారు. నోవటెల్ ఎదురిగా బోయవీధి వరకు సముద్రం పూర్తిగా ముందుకు వచ్చి తీరం కోతకు గురి కావడంతో మత్స్యకారులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. భీమిలి మినీ స్టేడియం వద్ద రోడ్డు మీదకు నాలుగు అడుగుల వరకు నీరు రావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. అదేవిధంగా యోగాశ్రమం వెనుక ఉన్న బొడ్డోడు గెడ్డ ప్రాంతంలో నివాసం ఉంటున్న వారు అసౌకర్యాలకు గురవుతున్నారని, ఈ ప్రాంతంలో ఇళ్లలోకి కొండమీద ఉన్న మట్టి రావడం, రోడ్డు మీద పూర్తిగామట్టి నిలిచిపోయి ఉండటం, కాలువలు పూర్తిగా ఎర్రమట్టితో నిండిపోయిన కారణంగా స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. అందువలన జోనల్ అధికారులు వర్షాలకు దెబ్బతిన్న ప్రదేశాల్లో పర్యటించి తక్షునమే సహాయక చర్యలు చేపట్టాలని గంటా నూకరాజు కోరారు.

## శారదా కాలనీ కల్వర్టు సమస్యకు పరిష్కారం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ పరిధిలోని 82వ వార్డు శారదా కాలనీలో సుదీర్ఘకాలంగా శిథిలావస్థలో ఉన్న కల్వర్టుకు ఎట్టకేలకు మోక్షం లభించింది. కల్వర్టు పనులను మంగళవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మందపాటి జానకి రామరాజు పరిశీలించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ కార్యదర్శి గైపూరి రాజు, శారదా కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు కార్పొరేటర్ మందపాటి సునీత ప్రత్యేక శ్రద్ధ తీసుకొని శారదా కాలనీ రెండో వీధిలో శిథిలమైన కల్వర్టు సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి, నిధుల మంజూరు చేయించి, పనులు పూర్తి చేయించారు. ఈ సందర్భంగా జానకిరామరాజు మాట్లాడుతూ స్థానిక శాసన సభ్యులు, మంత్రిగుడివాడ అమర్నాథ్ సహకారంతో త్వరలోనే శారదా కాలనీలో రహదారుల నిర్మాణం, కాలువలు, కల్వర్టుల నిర్మాణ పనులు చేపట్టడానికి కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యదర్శి గైపూరి రాజు, పార్టీ నాయకులు డేనీ, జార్జి విల్సన్, మణిదీప్, కోన ఉమ, ఆకుల సంతోష్, పేలూరు కళ్యాణ్, ఈతలపాక శివ, డొంకా సత్తిబాబు, మజ్జి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# 9వవార్డు లో మహా అన్నదానం



**అరిలోవ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 9 వ వార్డు విశాలాక్షినగర్ సంజీవ్ నగర్ వద్ద వినాయకచవితి మహోత్సవాలలో భాగంగా వినాయకుని పందిరి వద్ద మహా అన్నదాన కార్యక్రమాన్ని ఎస్సీ కాలనీ అధ్యక్షులు నల్ల ఈశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విశాఖ తూర్పునియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు విశాఖ పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ 9 వ వార్డు ఇంచార్జి బుడుమూరి గోవింద్ విచ్చేసి విగ్నేశ్వర స్వామి వారి ప్రేత్యేక పూజలో పాల్గొని అనంతరం భక్తులకు స్వామి వారి చేతులు మీదుగా అన్న ప్రసాదాన్ని వడ్డించారు . ఈ కార్యక్రమం లో తూర్పునియోజకవర్గం ఐటీడీపి ఇంచార్జి బాదరు బాలరాజు, బతానా రాంబాబు, పెద్ద,చంటి రాజు, మరియు గ్రామస్తులు, మహిళలు, యువత అధిక సంఖ్యాలో పాల్గొన్నారు.

# జామాకుల టీ తాగితే బరువు తగ్గుతారు



జామకాయకు చాలా మంది ఫ్యాన్స్ ఉంటారు. దీని టేస్ట్ సూపర్ ఉంటుంది. జామకాయలో పోషకాలూ పుష్కలంగా ఉంటాయి. జామకాయలో విటమిన్ సి, ఎ, ఈ, ఫైబర్, ఐరన్, క్యాల్షియం, మాంగనీస్ , సోడియం, పొటాషియం, ప్రొటీన్లు, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. జామకాయే కాదు, జామ ఆకులు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. జామ ఆకులో ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయి. ఇవి ఎన్నో ఆరోగ్య సమస్యలను దూరం చేస్తాయి.

జామ ఆకులు నేచ్యురల్ మెడిసిన్‌లా పనిచేస్తాయి. దీనిలో యాంటీఆక్సిడెంట్, యాంటీ బాక్టీరియల్, యాంటీ ఇన్ఫమేటరీ లక్షణాలు మెండుగా ఉంటాయి. వీటితో పాటు పాలీఫెనాల్స్, కెరోటినాయిడ్లు, ఫ్లేవనాయిడ్స్, టానిన్ కెమికల్స్ ఉంటాయి. ఇవి అనేక వ్యాధుల చికిత్సలో అత్యంత ప్రభావవంతంగా పనిచేస్తాయి. చాలా దేశాలలో సాంప్రదాయ వైద్యంలో జామ ఆకులను ఔషదంలా ఉపయోగిస్తారు. జామ ఆకు టీ తాగితే ఆరోగ్యానికి మేలు జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు.

**డయాబెటిస్‌కు చెక్..** నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్ ప్రకారం, జామ ఆకులలో యాంటీ డయాబెటిక్ లక్షణాలు ఉంటాయి. జామ ఆకులలో ఉండే ఫినాలిక్ సమ్మేళనం శరీరంలో ఉత్పత్తి అయ్యే అదనపు చక్కెరను నియంత్రించడానికి సహాయపడతాయి.

**బరువు తగ్గుతారు..** జామ ఆకులలో అనేక బయోయాక్టివ్ సమ్మేళనాలు ఉంటాయి. ఇవి మీ శరీరంలో కార్బోహైడ్రేట్ల శోషణను నిరోధిస్తాయి. జామ ఆకులో ఉండే.. బయోయాక్టివ్ కాంపౌడ్స్, శరీరంలోని చక్కెర స్థాయిలను, కేలరీలను తగ్గిస్తాయి. ఇది వెయిట్ లాస్ జర్నీలో సహాయపడుతుంది.

**కొలెస్ట్రాల్ కరుగుతుంది..** జామ ఆకులు హైపర్లైసీమియాను తగ్గించడంలో సహాయపడతాయి. అంటే, ఇది కొలెస్ట్రాల్‌ను కరిగిస్తుంది. జామ ఆకులో హైపోలిపిడెమిక్ లక్షణాలు ఉంటాయి. ఇవి శరీరంలోని లిపిడ్ల (ఒక రకమైన కొవ్వు) పరిమాణాన్ని తగ్గిస్తాయి.

**డయోరియాకు ఔషదం..** జామ ఆకుల్లో యాంటీ డయేరియా గుణాలు ఉన్నాయి. దీనితో పాటు, జామ ఆకులలో ఉండే యాంటీ-హెల్మిన్థిక్ లక్షణాలు కడుపు సంబంధిత సమస్యలన్నింటినీ దూరం చేస్తాయి. తద్వారా, హిమోగ్లోబిన్‌ను పెంచడంలో సహాయపడతాయి.

**స్పెర్మ్ కౌంట్ పెరుగుతుంది..** జామ ఆకులు స్పెర్మ్ కౌంట్‌ను మెరుగుపరుస్తాయని నిపుణులు చెబుతున్నారు. జామ ఆకులకు సంతానోత్పత్తిని పెంచే సామర్థ్యం ఉంది. జామ ఆకులలోని యాంటీఆక్సిడెంట్ లక్షణాలు స్పెర్మ్ టాక్సిసిటీపై ప్రయోజనకర ప్రభావం చూపుతాయి. ఇది పురుషుల సంతానోత్పత్తి సామర్థ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

**జామాకు టీ ఎలా తయారు చేసుకోవాలి..?** జామాకు టీ తయారు చేయడం చాలా సింపుల్. పాత్రలో కప్పు నీళ్ల తీసుకోండి, దానిలో 4 జామ ఆకులు వేసి మరిగించండి. ఐదు నిమిషాలు మరిగిన తర్వాత గ్యాస్ ఆఫ్ చేయండి. ఇప్పుడు ఆ నీటిని ఫిల్టర్ చేసి, నిమ్మరసం పిండండి. టేస్ట్‌కు తగ్గట్టు తేనే కలుపుకుని తాగండి.

# యూరిక్ యాసిడ్ సమస్యా..?



యూరిక్ యాసిడ్ మన రక్తంలో ఉండే వ్యర్థ పదార్థం. మన శరీరంలో ప్యూరిన్ అనే రసాయనం విచ్ఛిన్నం అయినప్పుడు ఇది తయారవుతుంది. ఇది ఎప్పటికప్పుడు మూత్రం ద్వారా బయటకు వెళ్లిపోతుంది. విసర్జన సరిగా జరగకపోతే.. యూరిక్ యాసిడ్ రక్తంలోనే నిలిచిపోతుంది. క్రమంగా ఇవి స్ఫటికాలుగా మారి కీళ్లు, కీళ్ల చుట్టూ ఉండే కణజాలాల్లో పేరుకుపోతాయి. దీనికి చాలా కారణాలు ఉన్నాయి. దీని కారణంగా గౌట్ వ్యాధి వస్తుంది. ఇది అర్థరైటిస్‌లా ఉంటుంది. గౌట్ సమస్య కారణంగా కీళ్లలో తీవ్రమైన నొప్పి ఉంటుంది.

యూరిక్ యాసిడ్ సమస్యను నిర్లక్ష్యం చేస్తే.. ఎముకలు, కీళ్లు, కణజాలం దెబ్బతినే ప్రమాదం ఉంది. శరీరంలో యూరిక్ యాసిడ్ ఎక్కువగా ఉంటే.. కిడ్నీ సమస్యలు, గుండె జబ్బులు వచ్చే ప్రమాదం ఎక్కువ. యూరిక్ యాసిడ్ సమస్య కారణంగా టైప్ 2 డయాబెటిస్, హైపర్‌టెన్షన్, ఫ్యాటీ లివర్ వంటి సమస్యలు వచ్చే ముప్పు పెరుగుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి.

యూరిక్ యాసిడ్ సమస్యను దూరం చేయడానికి ప్యూరిన్ ఉండే ఆహారానికి దూరంగా ఉండటం.. ఈజీ, ఎఫెక్టివ్ మార్గం. కొన్ని మందులు, చికిత్సలతోనూ ఈ సమస్య నుంచి బయటపడవచ్చు.

**యూరిక్ యాసిడ్‌ను ఎలా తగ్గించాలి..?**

లైఫ్‌స్టైల్ మార్పులు చేసుకుని, మంచి ఆహారం తీసుకుంటే.. యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గించవచ్చని హార్వర్డ్ హెల్త్ స్పష్టం చేసింది. కొన్ని సందర్భాల్లో ఈ సమస్యను తగ్గించడానికి కేవలం ఆహార మార్పులు సరిపోవని.. మందులు కూడా అవసరపడతాయని తెలిపింది. డాక్టర్‌లు, యూరిక్ యాసిడ్ సమస్యతో బాధపడేవారిని ప్యూరిన్ ఉండే ఆహార పదార్థాలకు దూరంగా ఉండమని సలహా ఇస్తారు, కానీ ఈ మార్గం ఎఫెక్టివ్‌గా పనిచేసినట్లు ఆధారాలు లేవని హార్వర్డ్ హెల్త్ శాస్త్రవేత్తలు అన్నారు. ఆహారాన్ని దూరం పెట్టడానికి బదులుగా.. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుంటూ, బరువు కంట్రోల్‌లో ఉంచుకుంటే.. యూరిక్ యాసిడ్ స్థాయులు తగ్గుతాయని చెబుతున్నారు. బరువు తగ్గితే, యూరిక్ యాసిడ్ స్థాయులు తగ్గుతాయని అంటున్నారు. యూరిక్ యాసిడ్ పేషెంట్స్ ఫ్లూయిడ్స్ ఎక్కువగా తీసుకుంటే మంచిదని సూచించారు. కూల్ డ్రింక్స్, ఆల్కహాల్, ఫ్యాట్ జ్యూస్‌లు తాగకూడదు.

**పండ్లు, కూరగాయలు ఎక్కువగా తినండి..**

పండ్లు, కూరగాయలు, బీన్స్ మీ డైట్‌లో ఎక్కువగా చేర్చుకోండి. మీ ఆహారంలో తృణధాన్యాలు తీసుకోండి. లీన్ ప్రొటీన్ ఉండే.. చికెన్, టర్కీ, చేపలు, టోఫూ తింటే మంచిది. సంతృప్త కొవ్వు ఉండే రెడ్ మీట్‌కు దూరంగా ఉండండి.

**ఒమేగా-3 ఫ్యాటీ ఫిష్ :**

చేపలలో ఒమేగా - 3 ప్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. కొన్ని సీఫుడ్‌లలో ప్యూరిన్ ఎక్కువగా ఉంటుంది. గౌట్ సమస్య ఉన్నవారు.. చేపలకు పూర్తిగా దూరంగా ఉండాల్సిన అవసరం లేదు. షెల్ఫిష్, సార్డినెస్, ఆంకోవీస్ చేపలను తక్కువగా తీసుకోండి. వీటిలో ప్యూరిన్ ఎక్కువగా ఉంటుంది.

**DASH డైట్ హెల్ప్ అవుతుంది..** DASH డైట్ అంటే 'డైటరీ అప్రోచేస్ టూ స్టాప్ హైపర్ టెన్షన్'. అంటే అధిక రక్తపోటును నివారించే ఆహారాన్ని తీసుకోవడం. యూరిక్ యాసిడ్, గౌట్ సమస్యను తగ్గించడానికి DASH డైట్ మంచి ఎంపిక అని నిపుణులు చెబుతున్నారు. ఆర్థరైటిస్ & రుమటాలజీలో ప్రచురించిన అధ్యయనం ప్రకారం, 30 రోజుల పాటు DASH డైట్‌ని అనుసరించే వ్యక్తులలో యూరిక్ యాసిడ్ స్థాయిలను సగటున 0.35 mg/dL తగ్గినట్లు వెల్లడించింది.

# దాల్చిన చెక్క ఇలా తీసుకుంటే షుగర్‌కు చెక్ పెట్టవచ్చు..!



లైఫ్‌స్టైల్ మార్పులు, చెడు ఆహార అలవాట్లు, ఒత్తిడి, శారీరక శ్రమ లేకపోవడం, నిద్రలేమి కారణంగా దీర్ఘకాలిక వ్యాధులు ఎక్కువవుతున్నాయి. వాటిలో డాయాబెటిస్ ఒకటి. ఇంటికి ఒకరు షుగర్ వ్యాధితో బాధపడుతున్నారంటే.. అతిశయోక్తి కాదు. డయాబెటిస్ సమస్యను చాలా మంది ఎదుర్కొంటున్నారు. కొంతమంది డయాబెటిస్‌ను చాలా లైట్‌గా తీసుకుంటారు. కానీ, షుగర్ పేషెంట్స్ రక్తంలో చక్కెర స్థాయులు కంట్రోల్ ఉంచుకోకపోతే గుండె సమస్యలు, హైపర్‌టెన్షన్, కిడ్నీ సమస్యలు, కంటి ప్రాబ్లమ్స్, నాడీ వ్యవస్థలో లోపం వంటి తీవ్ర ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. వీటిని దృష్టిలో ఉంచుకుని రక్తంలో చక్కెర స్థాయులను నియంత్రణలో ఉంచుకోవాలి. ఎప్పటికప్పుడు షుగర్ లెవల్స్ చెక్ చేసుకుంటూ, లైఫ్‌స్టైల్ మార్పులు, పోషకాహారం, వ్యాయామం చేస్తూ ఉంటే.. డయాబెటిస్‌ను కంట్రోల్‌లో ఉంచుకోవచ్చు.

చాలా మంది డయాబెటిక్ పేషెంట్స్, షుగర్ కంట్రోల్‌లో ఉంచుకోవడానికి మందులు, ఇన్సులిన్‌పైనే ఎక్కువగా ఆధారపడతారు. మన వంటగదిలో ఈజీగా దొరికే సహజ పదార్థాలతోనూ.. రక్తంలో చక్కెర స్థాయులను కంట్రోల్‌లో ఉంచుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. దాల్చిన చెక్క.. షుగర్ పేషెంట్స్‌కు ఔషదంలా పని చేస్తుందని హోమియోపతి స్పెషలిస్ట్ డాక్టర్ స్మితా భోయిర్ పాటిల్ అన్నారు. డయాబెటిక్ పేషెంట్స్ దాల్చినచెక్క తినడం వల్ల కలిగే ప్రయోజనాలు, ఎలా తీసుకోవాలి అని వివరిస్తూ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ షేర్ చేశారు. దాల్చిన చెక్కలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయని, ఇది రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుందని అన్నారు.

**షుగర్ ఎంతుండాలి..** భోజనానికి ముందు - ఆరోగ్యంగా ఉన్న వ్యక్తి రక్తంలో 100 mg/dl కంటే తక్కువగా చక్కెర స్థాయులు ఉండాలి. అదే సమయంలో, డయాబెటిక్ పేషెంట్స్ రక్తంలో చక్కెర స్థాయి 80-130 mg/dl పరిధిలో ఉండాలి.

భోజనం చేసిన 1-2 గంటల తర్వాత - ఆరోగ్యంగా ఉన్న వ్యక్తి రక్తంలో 140 mg/dl కంటే తక్కువగా చక్కెర స్థాయి ఉండాలి. డయాబెటిక్ పేషెంట్స్ రక్తంలో చక్కెర స్థాయి 180 mg/ l కంటే తక్కువగా ఉండాలి.

**దాల్చిన చెక్కతో షుగర్‌కు చెక్..** దాల్చినచెక్క ఆహారాన్ని రుచికరంగా మార్చడంతో పాటు పోషకాలు కూడా పుష్కలంగా ఉన్నాయి. టైప్ -2 డయాబెటిస్తో బాధపడుతున్న ప్రజలలో రక్తంలో చక్కెర స్థాయిని నిర్వహించడానికి ఇందులోని ఔషధ గుణాలు సహాయపడతాయి. దాల్చినచెక్క ఆహారాన్ని రుచికరంగా మార్చడంతో పాటు పోషకాలు కూడా పుష్కలంగా ఉన్నాయి. టైప్ -2 డయాబెటిస్తో బాధపడుతున్న ప్రజలలో రక్తంలో చక్కెర స్థాయిని నిర్వహించడానికి ఇందులోని ఔషధ గుణాలు తోడ్పడతాయి. దాల్చిన చెక్కలో ఉండే క్రోమియం శరీరంలోని గ్లూకోజ్ స్థాయుల్ని న్యూట్రల్ చేస్తుంది. దాల్చినచెక్కలో యాంటీ డయాబెటిక్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. దాల్చిన చెక్కలో ఉండే.. పాలీఫెనాల్స్ గ్లూకోజ్ స్థాయులను తగ్గిస్తాయి.

ఈ సమస్యలతోనూ పోరాడుతుంది. రక్తంలో చక్కెరను తగ్గించడంలో సహాయపడుతుంది. కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించడంలో సహాయపడుతుంది. కీళ్ల నొప్పులను తగ్గిస్తుంది. ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తుంది. ఇన్సులిన్ నిరోధకతను మెరుగుపరుస్తుంది.

**ఎలా తీసుకోవాలి..?** డాయాబెటిస్ పేషెంట్స్ దాల్చిన చెక్కను నీటీలో వేసుకుని తాగడం ఉత్తమ మార్గమని నిపుణులు చెబుతున్నారు. దీని కోసం ఒక గ్లాసు నీటిలో 2-అంగుళాల దాల్చిన చెక్కను వేసి రాత్రంతా నానబెట్టండి.

# రోజులో ఎన్నిసార్లు తింటే ఆరోగ్యానికి మంచిది



ఇటీవల డాక్టర్ డింపుల్ జంగ్డా, ఆయుర్వేద అండ్ గట్ హెల్త్ కోచ్.. ఆరోగ్యాన్ని బట్టి ఒక రోజులో ఎన్ని సార్లు ఎంత పరిమాణంలో తినాలో ఓ వీడియో చేసి ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు. తాను చెప్పిన దాని ప్రకారం.. ఓ పేషెంట్ ఏదైనా సమస్యతో మా దగ్గరికి వచ్చినప్పుడు, మేము వారికి నాలుగు, ఐదు సార్లు భోజనం ఇస్తాం. అయితే ఆ పరిమాణం చాలా తక్కువగా ఉంటుంది. ఇది వారి ఆకలిని 50 శాతం నుండి 80 శాతం వరకూ తీరుస్తుంది.

తను సూచించిన ఆహారంలో పండ్లు, కూరగాయలు, ధాన్యాలు, చిక్కుళ్ళు, కాయ ధాన్యాలు, గింజలు, పాల ఉత్పత్తులు, మొక్క ఆధారిత పాలు ఉంటాయి. అదే సమయంలో విటమిన్స్, ఖనిజాల పరంగా అన్ని సమస్యలు దూరమవుతాయి.

**రోజుకి 4 సార్లు భోజనం..** మీరు ఎక్టోమోర్ఫ్ శరీర రకం అంటే ఆకలి వేయకుండా సన్నగా ఉన్నవారు, లేదా మెసోమార్ఫ్ అంటే ఆకలి ఎక్కువగా ఎక్కుగా ఉండేవారు అయితే, మీ ఆహారాన్ని 4 సార్లుగా విభజించడం మంచిది. మీకు ఇది ఎనర్జీని ఇస్తుంది. వక్తితో, ఆకలితో ఉన్న క్షణాలు, మీరు కోలుకోవడంపై దృష్టి సారిస్తున్నారు. ఆకలిగా ఉన్నప్పుడు మాత్రమే తినండి. అది కూడా మొత్తం ఫుల్‌గా కాకుండా 80 శాతం తింటే చాలు. సూర్యాస్తమయం తర్వాతం ఎక్కువగా తినొద్దు. పడుకునే ముందు 2 లేదా 3 గంటల ముందే డిన్నర్ ఫినిష్ చేయండి. ఒక వేళ పడుకునే ముందు ఆకలిగా అనిపిస్తే అప్పుడు మీరు ప్లాంట్ బేస్డ్ మిల్క్ లేదా నార్మల్ మిల్క్‌ని చిటికెడు పసుపు లేదా జాజికాయ పొడి కలిపి తాగొచ్చు. దీని వల్ల మీకు ఆకలిగా అనిపించదు. మీరు భోజనాన్ని 4 భాగాలుగా విభజించడం వల్ల మధ్యలో స్నాక్స్ తినాలనిపించదు కూడా..

**రోజుకి 3 సార్లు భోజనం..** అనారోగ్యం నుంచి కోలుకున్న తర్వాత రోజుకి 3 సార్లు భోజనం చేయండి. ఇది మంచి లైఫ్‌స్టైల్ అని చెప్పొచ్చు. ఇక్కడ మీరు లైట్‌గా బ్రేక్‌ఫాస్ట్, మంచిగా లంచ్, సూర్యాస్తమయానికి డిన్నర్ చేస్తారు. అయితే యోగాలో ఎవరైనా సరే రోజుకి 3 గంటలు తినేవారిని పేషెంట్ అనే పిలుస్తారు. అంటే కొంత కాలం పాటు జీర్ణం కాని జీవక్రియ వ్యర్థాలు పేరుకుపోవడం వల్ల త్వరగా వ్యాధులు వచ్చే అవకాశం ఉన్న వ్యక్తి.

**రోజుకి 2 సార్లు భోజనం..** యోగా, ఆయుర్వేదం ప్రకారం రెండు సార్లు తినడం చాలా మంచిది ఇది రెండు భోజనాల మధ్య 6 గంటల గ్యాప్‌ని ఇస్తుంది. అడపదడపా ఉపవాసానికి ఆయుర్వేద మార్గం ఇది. తర్వాత భోజనం తీసుకునే ముందు పోషకాలను పూర్తిగా జీర్ణం అవ్వడానికి, గ్రహించడానికి మీ శరీరానికి మీరు టైమ్ ఇస్తున్నారు. రోజుకి రెండు పూటలా భోజనం చేసే వ్యక్తిని యోగలో భోగి అంటారు. అంటే ఆహారాన్ని ఇష్టపడేవాడు.

**రోజుకి ఒకసారి భోజనం..** మీరు మీ ఆరోగ్యం బాగుండి, మంచి జీవక్రియ చేరుకున్నప్పుడు 23 గంటల ఉపవాసంతో రోజుకి ఒకే భోజనానికి అనుగుణంగ మారతారు. అలాంటి వ్యక్తిని యోగి అంటారు. అతను తీవ్రమైన ఆలోచనలు, ఉన్నతమై మేధోశక్తి, ఆధ్యాత్మిక సామర్థ్యాలను కలిగి ఉంటాడు. ఇది వారి శరీరాన్ని ఎంతో తేలిగ్గా ఉంచేందుకు సాయపడుతుంది.

# ఎర్రబెండకాయ తింటే.. ఆరోగ్యానికి మంచిది..!



బెండకాయ కర్రీ.. చాలా మంది ఫేవరెట్ లిస్ట్‌లో ఉంటుంది. దీంతో ఫ్రై, పులుసు, సాంబార్, కర్రీ, పకోడీ, పచ్చడి.. ఇలా చాలా రకాలు చేసుకుని ఎంజాయ్ చేస్తూ ఉంటాం. మనం గ్రీన్ బెండకాయ చాలా సార్లు టేస్ట్ చేసే ఉంటాం, మీరెప్పుడైనా రెడ్ బెండకాయను టేస్ట్ చేశారా? దీన్ని కుంకమ బెండకాయ అని కూడా అంటారు. భారతీయ శాస్త్రవేత్తలు 23 ఏళ్ల శ్రమతో ఈ వెరైటీ బెండకాయను అభివృద్ధి చేశారు. కాశీలో దీన్ని అభివృద్ధి చేసిన మూలంగా.. కాశీ బెండకాయ అని కూడా పిలుస్తారు.

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వెజిటబుల్ రీసెర్చ్ అభివృద్ధి చేసిన ఈ బెండకాయలో సాధారణ బెండకాయతో పోలిస్తే.. జిగురు తక్కువగా, పోషకాలు ఎక్కువగా ఉంటాయి. గ్రీన్ బెండాకాయ పోషకాల పవర్ హౌస్. సాధారణ బెండకాయలో స్వల్పంగా పిండి పదార్థాలు, ప్రొటీన్లు ,విటమిన్-ఎ, విటమిన్-బి1, బి2, బి3, బి9, విటమిన్-సి, విటమిన్-ఇ, విటమిన్-కె వంటి విటమిన్లు, క్యాల్షియం, ఐరన్, మెగ్నీషియం, ఫాస్ఫరస్, పొటాషియం, జింక్ వంటి మినరల్స్ ఉంటాయి. ఇది తీసుకుంటే ఆరోగ్యానికి ఎంతో మేలు చేసినప్పటికీ.. ఎర్ర బెండకాయ తింటే గుండెకు మంచిదని నిపుణులు చెబుతున్నారు. దీన్ని తరచు మన డైట్‌లో చేర్చుకుంటే ఎన్నో ఆరోగ్య సమస్యలు దూరమవుతాయని అంటున్నారు.

**కాశీ బెండలోని పోషకాలు..** ఎర్ర బెండకాయలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. కాశీ బెండలో కేలరీలు, పిండి పదార్థాలు, ప్రొటీన్లు, కొవ్వు, ఫైబర్, మెగ్నీషియం ఉంటాయి. ఇవే కాకుండా, విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ కె, విటమిన్ బి6 పుష్కలంగా ఉంటాయి. ఈ వెరైటీ బెండలో కేలరీలు, పిండి పదార్థాలు చాలా తక్కువగా ఉంటాయి.

**గుండెకు మేలు చేస్తుంది..** మీ హార్ట్ హెల్త్‌ను కాపాడుకోవడానికి ఎర్ర బెండకాయను మీ డైట్‌లో చేర్చుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. దీనిలో సోడియం తక్కువగా ఉంటుంది. ఇది గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

**కొలెస్ట్రాల్ కరుగుతుంది..** ఓ మీడియా కథనం ప్రకారం, ఎర్ర బెండకాయలో దాదాపు 94 శాతం పాలీఅన్‌శాచురేటెడ్ కొవ్వు ఉంటుంది. ఇది రక్తంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది.

**ఇమ్యూనిటీ పెరుగుతుంది..** కుంకుమ బెండకాయలో 21 శాతం ఐరన్, 5 శాతం ప్రొటీన్లు ఉంటాయి. ఇవి ఇమ్యూనిటీ పెంచడానికి సహాయపడతాయి.

**జీవక్రియ మెరుగుపడుతుంది..** శ్వాస, జీర్ణక్రియ వంటి ముఖ్యమైన పనులకు శక్తిని అందించడానికి జీవక్రియ అవసరం. జీవక్రియ మెరుగ్గా ఉండే.. ఆరోగ్యంగా ఉంటాం. ఎర్ర బెండకాయలో ఉండే ఐరన్, ప్రొటీన్ జీవక్రియను మెరుగుపరచడంలో సహాయపడతాయి.

## కాల్షియం లోపంతో బాధపడుతున్నారా?



మన శరీరానికి కావాల్సిన అతి ముఖ్యమైన పోషకాలలో కాల్షియం ఒకటి. ఇది శరీరం దృఢత్వంగా ఉండేలా చేస్తుంది. ముఖ్యంగా ఇది ఎముకలు, దంతాలు గట్టిగా ఉండటానికి దోహదపడుతుంది. కాల్షియం లోపం ఉన్నవారు బలహీనంగా ఉంటారు. ఏ పని చేయాలన్నా బాడీ సహకరించదు. ఇది రక్త గడ్డకట్టడం, కండరాలను బలోపేతం చేయడం, గుండె కొట్టుకోవడం మరియు నాడీ వ్యవస్థ సక్రమంలో పనిచేయడంలో అద్భుతంగా సహాయపడుతుంది.

**పరిశోధనలో వెల్లడి:** మీ శరీరంలో కాల్షియం తగ్గిందంటే ఎక్కువ మంది పాలు తాగమని చెబుతారు. కానీ తాజా అధ్యయనంలో, పొట్టు తీసిన కంది పప్పులో చాలా కాల్షియం ఉన్నట్లు వెలుగులోకి వచ్చింది. ఇంటర్నేషనల్ క్రాప్స్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ది సెమీ-ఎరిడ్ ట్రాపిక్స్ అధ్యయనం ప్రకారం, కంది పప్పు పొట్టులో పాలలో కంటే 6 రెట్లు ఎక్కువ కాల్షియం ఉన్నట్లు తేలింది. కేవలం 100 గ్రాముల కంది పప్పు పొట్టులో 652 మిల్లీగ్రాముల కాల్షియం ఉన్నట్లు గుర్తించారు. అయితే 100 మిల్లీలీటర్ల పాలలో 120 మిల్లీగ్రాముల కాల్షియం మాత్రమే ఉన్నట్లు వారు పేర్కొన్నారు. సాధారణంగా మన శరీరానికి ప్రతిరోజూ 800-1,000 mg కాల్షియం అవసరం. ఇప్పుడు కాల్షియం కోసం దేనిని తీసుకుంటారో మీ ఇష్టం.

**కాల్షియం లభించే ఇతర పదార్థాలు:** పెరుగు, రాజ్‌మా, రాగులు, శనగలు, పెసలు, నువ్వులు, చేపలు, బీన్స్ , సోయాబీన్, మెంతికూర, తోటకూర, పాలకూర, నారింజ, ఆకు కూరలు, బాదం, ఎండు ద్రాక్ష.

## మలబద్ధకం సమస్య నుంచి ఉపశమనం పొందే మార్గాలివే



ఆహారపు అలవాట్లలో ఏ చిన్న సమస్య వచ్చినా ముందుగా కడుపులో ప్రభావం చూపిస్తుంది. మరోవైపు మల బద్ధకం సమస్య కూడా ఉంటే కచ్చితంగా డైట్‌లో మార్పులు చేయాల్సిందే..

తినే ఆహారం సరిగ్గా ఉంటే ఏ విధమైన సమస్య ఉండదు. చెడు ఆహారపు అలవాట్ల కారణంగా తీవ్రమైన సమస్యలు వస్తుంటాయి. ఇందులో కడుపుకు సంబంధించిన సమస్యలు సర్వ సాధారణం. ఆయిలీ, ఫ్రైడ్ పదార్థాలు, జంక్ ఫుడ్, ప్రాసెస్డ్ ఫుడ్ ఎక్కువగా తినడం వల్ల జీర్ణక్రియపై ప్రభావం పడుతుంది. ఫలితంగా కడుపులో గ్యాస్, ప్రేవుల్లో వాపు వంటి సమస్యలు తలెత్తుతాయి. మలబద్ధకం మరో ప్రధాన సమస్య. కానీ కడుపు సంబంధిత సమస్యలు ఎక్కువ సేపుంటే..సీరియస్ కావచ్చు.

మలబద్ధకం నుంచి ఉపశమనం పొందేందుకు వివిధ రకాల చిట్కాలు పాటిస్తుంటారు. కానీ సరైన ఫలితాలు లభించవు. ఈ పరిస్థితుల్లో మల బద్ధకం సమస్య నుంచి విముక్తి పొందేందుకు డైట్‌లో మార్పులు చేయాలి.

**మలబద్ధకం నుంచి విముక్తి ఎలా**

మీకు మలబద్ధకం సమస్యగా ఉంటే రాత్రంతా ఓ అరలీటరు నీళ్లను రాగి చెంబులో ఉంచి ఉదయం తాగాలి. దీనివల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. అదే సమయంలో మలబద్ధకం సమస్య కూడా పోతుంది.

తరచూ మలబద్ధకం సమస్య ఉంటే..గోంద్ కతీరా అంటే ట్రాగాకాంత్ గమ్‌ను రాత్రి వేళ నీళ్లలో నానబెట్టి ఉదయం పరగడుపున ఆ నీళ్లను తాగాలి. ఇందులో ఉండే పోషక గుణాలు మలబద్ధకాన్ని తగ్గిస్తాయి.రోజూ తీసుకోవచ్చు.

మలబద్ధకం సమస్య నుంచి విముక్తి పొందేందుకు మధ్యాహ్నం భోజనానికి అరగంట ముందు మజ్జిగతో పాటు రాత్రంతా నానబెట్టిన చియా సీడ్స్ తీసుకోవాలి. ఇందులో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. రోజూ ఇలా చేస్తే మంచి ఫలితాలుంటాయి.

# గ్రామ పేదరిక నిర్మూలన ప్రణాళిక సిద్ధం చేయాలి



కాకినాడ, (విశాఖ సమాచారమ్): గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక (జీపీడీపీ)లో భాగంగా 2022-23 సంవత్సరానికి గ్రామ పేదరిక నిర్మూలన ప్రణాళిక (వీపీఆర్‌పీ)ని సిద్ధం చేయాలని కాకినాడ జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. కాకినాడ కలెక్టరేట్‌లో గ్రామ పేదరిక నిర్మూలన ప్రణాళిక, మండలం, గ్రామ స్థాయిలో సమావేశాల నిర్వహణపై జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా.. గ్రామీణ అభివృద్ధి, జిల్లా ప్రజాపరిషత్, విద్యా, పరిశ్రమలు, పశు సంవర్ధక, ఉద్యానవన, శిశు మహిళా సంక్షేమం, ఎస్సీ, బీసీ సంక్షేమ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్న మహిళలు జీవనోపాధి పొందేందుకు అనువైన అంశాలను గుర్తించే ప్రక్రియ చేపట్టాలన్నారు. ఇందుకు సంబంధిత క్షేత్రస్థాయి అధికారులందరూ మండల, గ్రామస్థాయిలలో మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులతో సమావేశాలు ఏర్పాటుచేయాలన్నారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు సంబంధించి పీఎంఈజీపీ, చేయూత ఇతర పథకాల ద్వారా మహిళలకు జీవనోపాధి కల్పించేందుకు అనువైన అంశాలను గుర్తించే ప్రక్రియ చేపట్టాలని కలెక్టరు సూచించారు. సమావేశంలో జెడ్పీ సీఈవో ఎన్.వి.వి.సత్యనారాయణ, డీఆర్‌డీఏ పీడీ కె. శ్రీరమణి, డీఈవో డి.సుభద్ర, పరిశ్రమల జీఎం టి.మురళీకృష్ణ, మెప్మా పీడీ బి.ప్రియంవద, ఐసీడీఎస్ పీడీ కె.ప్రవీణ, ఎస్సీ, బీసీ కార్పొరేషన్ల ఈడీలు జీఎస్ సునీత, ఎస్‌వీఎస్ సుబ్బలక్ష్మి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నాడీంఎకేకు చెందిన మాజీ మంత్రులు ఇండ్లపై విజిలెన్స్ సోదాలు



చెన్నై: అన్నాడీంఎకేకు చెందిన ఇద్దరు మాజీ మంత్రులు సీ విజయభాస్కర్, ఎస్పీ వేలుమణి ఇండ్లపై ఇవాళ విజిలెన్స్, అవినీతి నిరోధక శాఖ సోదాలు నిర్వహిస్తోంది. ఈ ఇద్దరు మంత్రులకు చెందిన 30 ప్రదేశాల్లో ఆ తనిఖీలు కొనసాగుతున్నాయి. ఈ ఇద్దరిపై వేర్వేరుగా అవినీతి కేసులు రిజిస్టరై ఉన్నాయి. పుడుకొట్టై జిల్లాలోని ఇలుపురులో ఉన్నమాజీ ఆరోగ్యశాఖ మంత్రి సీ విజయభాస్కర్ నివాసంలో ఇవాళ తనిఖీలు జరుగుతున్నాయి. జాతీయ మెడికల్ కమీషన్‌కు విరుద్ధంగా అక్రమరీతిలో వెల్స్ మెడికల్ కాలేజీ, హాస్పిటల్‌కు 2020లో అనుమతి ఇచ్చిన కేసులో విజిలెన్స్ సోదాలు జరుగుతున్నాయి. అనుమతి విషయంలో భారీ అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి.చెన్నై, సేలమ్, మధురై, తేని, తిరువల్లూరు పట్టణాల్లో సోదాలు జరుగుతున్నాయి. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులోనూ మంత్రి విజయభాస్కర్‌పై గత ఏడాది అక్టోబర్‌లో డీవీఏసీ సోదాలు చేసింది.కోయంబత్తూరులోని మాజీ మంత్రి ఎస్పీ వేలుమణి ఇంట్లోనూ ఇవాళ విజిలెన్స్ శాఖ తనిఖీలు నిర్వహిస్తోంది. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖలో మాజీ మంత్రిగా చేశారాయన. వీధి దీపాల టెండర్ల విషయంలో మంత్రి అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. సన్నిహితులకు మాత్రమే ఆయన టెండర్లు ఇప్పించినట్లు విమర్శలు ఉన్నాయి. మాజీ మంత్రి వేలుమణి ఇంటిపై దాడులు చేయడం ఈ ఏడాదిలో ఇది మూడవసారి.వేలుమణికి సంఘీభావం తెలిపేందుకు అన్నాడీఎంకే ఎమ్మెల్యేలు ఇవాళ ఉదయం ఆయన ఇంటి ముందు ప్రదర్శన చేపట్టారు. ఏడు మంది అన్నాడీఎంకే ఎమ్మెల్యేలు ఆ ప్రదర్శనలో పాల్గొన్నారు.

# తిరిగి జనసేన లోకి రాపాక వరప్రసాద్!



కోనసీమ జిల్లా: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాకు చెందిన వైసీపీ నాయకుడు జనసేన అధినేతతో భేటీ అయ్యారు. త్వరలో ఆయన వైసీపీని వీడి జనసేనలో చేరనున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. జనసేన నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన రాపాక వరప్రసాద్ ప్రస్తుతం జగన్ పార్టీలో కీలక నేతగా ఎదగడంతో.. ఈ నాయకుడు జనసేనలో చేరడం ఖాయమని తెలుస్తున్నది.కోనసీమ జిల్లాలోని రాజోలు నియోజకవర్గానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకుడు బొంతు రాజేశ్వరరావు హైదరాబాద్‌లో పవన్ కల్యాణ్‌తో భేటీ కావడం హాట్ టాపిక్‌గా మారింది. ఆయన జనసేనలో చేరబోతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. రాజోలు నుంచి జనసేన టికెట్‌పై గెలిచిన రాపాక వరప్రసాద్ వైసీపీ మద్దతుదారుగా నిలిచి ప్రస్తుతం కీలకనేతగా ఎదిగారు. దాంతో ఇక్కడ వైసీపీ సీనియర్ నేత బొంతు రాజేశ్వరరావుకు వైసీపీ టికెట్ దక్కడం ఇబ్బందికరంగా మారింది. దాంతో ఆయన జనసేన వైపు తన దృష్టిని మరల్చినట్లుగా చెప్తున్నారు.వైసీపీ సీనియర్ నాయకుడు బొంతు రాజేశ్వరరావు 2014, 2019 ఎన్నికల్లో రాజోలు నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. 2019 ఎన్నికలలో కేవలం 700 ఓట్లతోనే ఓడిపోయారు. ఆయన కొద్దిరోజులు వైసీపీ ఇన్‌ఛార్జిగా కూడా వ్యవహరించారు. రాజేశ్వరరావు సేవలను గుర్తించిన పార్టీ అధిష్ఠానం ఆయనను పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ సలహాదారుగా నియమించింది. ప్రస్తుతం ఎలాంటి బాధ్యతలు, పదవులు లేకుండా ఉన్నారు. గత కొన్ని రోజులుగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. వైసీపీ అధినాయకత్వం పట్ల అసంతృప్తితో ఉన్నారు. ఈ నేపథ్యంలో ఆయన జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను కలవడం ప్రాధాన్యతను సంతరించుకున్నది. ఆయన జనసేనలో చేరేందుకే పవన్ కల్యాణ్‌ను కలిశారని నియోజకవర్గంలో టాక్ వినిపిస్తుంది.

# కొడాలి నాని పై చర్యలు తీసుకోవాలి



కాకినాడ, (విశాఖ సమాచారమ్): నందమూరి తారకరామారావు మరియు నారా చంద్రబాబు నాయుడు కుటుంబంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి కొడాలి నానిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కాకినాడ సిటీ మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు 1 వ పట్టణ పోలీస్ స్టేషన్ న0దు స్టేషన్ హౌస్ ఆఫీసర్ కు ఫిర్యాదు చేశారు.

ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు గారి కుమార్తె, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి సతీమణి నారా భువనేశ్వరి గారి పై ది.08.09.2022 న కొడాలి నాని చేసిన వ్యాఖ్యలు సభ్యసమాజం తలదించుకునేలా ఉన్నాయని రాజకీయాలకు సంబంధం లేని వారిపై వైసిపి నాయకులు అసభ్యకర అనుచిత వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని, నందమూరి కుటుంబంపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తల్లిని బాధ పెట్టిన రావణాసురుడు గతి ఏమైందో అదే వైసీపీ ప్రభుత్వానికి కొడాలి నానికి వస్తుందని, నందమూరి తారకరామారావు గారి అభిమానిని అని చెప్పుకునే కొడాలి నాని ఆ అభిమాని కుమార్తెను పెంపకాన్ని అవహేళన చేస్తూ వ్యాఖ్యానించడం సిగ్గుచేటని,

నందమూరి తారకరామారావు మరియు నారా చంద్రబాబు నాయుడు కుటుంబంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి కొడాలి నానిపై చర్యలు తీసుకోవాలని కోరారు

ఈ కార్యక్రమంలో నగర అధ్యక్ష కార్యదర్శులు మల్లిపూడి వీరు, తుమ్మల రమేష్, నృసింహ దేవర విశ్వనాథం, దండుప్రోలు నాగబాబు, చింతలపూడి రవి, ఒమ్మి బాలాజీ, పలివెల రవి, మేడిశెట్టి ఈశ్వరరావు, మల్లాడి చిన్నా, సంఘాన్ని గాంధీ, పంగా బుజ్జి, కోలా ఎల్లారావు, మ్సుగు రాజు, తాడి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# మూడు రోజుల్లో ఇ క్రాప్ పూర్తి చేయాలి



పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): జిల్లాలో మూడు రోజుల్లో ఇ క్రాప్ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశించారు. మండల వ్యవసాయ అధికారులతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళ వారం జిల్లా కలెక్టర్ సమీక్షించారు. వ్యవసాయ, ఉద్యాన పంటలను ఇ క్రాప్ చేయాలని ఆయన ఆదేశించారు. వ్యవసాయ, ఉద్యాన పంటలు ఇ క్రాప్ చేయుటకు మండల వ్యవసాయ అధికారి, ఉద్యాన అధికారి ఇద్దరూ బాధ్యులేనని ఆయన స్పష్టం చేశారు. ప్రతి రోజు ఉదయం చేపట్టుటకు చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. ఉద్యాన పంటలు ఎక్కువగా పెండింగులో ఉంటే క్రమ శిక్షణా చర్యలు తప్పవని ఆయన పేర్కొన్నారు. ఉద్యాన పంటలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఇ క్రాప్ నమోదులో నిర్లక్ష్యం వహిస్తే షో కాజ్ నోటీసు, ఛార్జ్ మెమో జారీ తప్పవని ఆయన హెచ్చరించారు. మక్కువ, గుమ్మలక్ష్మీపురం, సాలూరు, పాచిపెంట తదితర మండలాల్లో మందకొడిగా సాగుతోందని ఆయన పేర్కొన్నారు. రానున్న మూడు రోజులలో ఇ క్రాప్ పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. మండలాల్లో మరణాల కేసులు, రైతుల వివరాలు లభ్యం కావడం లేదని వ్యవసాయ అధికారులు తెలియజేయగా ప్రతి ఒక్క పేరును క్షుణ్ణంగా పరిశీలించాలని ఆయన పేర్కొన్నారు. వివరాలను పక్కాగా నమోదు కావాలని ఆయన ఆదేశించారు. వ్యవసాయ సహాయకుల సేవలు వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఆర్.ఓ.ఎఫ్.ఆర్ భూముల్లో ఇ క్రాప్ చేయుటకు చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. వర్షాలు ఎక్కువగా ఉండటం, వరదలు సంభవించడం వంటి సమయాల్లో వ్యవసాయ అధికారులు పూర్తి అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు. పంట నష్టం జరిగితే తక్షణ చర్యలు చేపట్టాలని, నష్ట అంచనాలు సమర్పించాలని ఆయన ఆదేశించారు. ఎరువుల గురించి మాట్లాడుతూ మండలాలకు రవాణా ఏర్పాట్లు పక్కాగా తయారు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కౌలుదారుల గ్రూప్ లు ఏర్పాటు చేయాలని ఆయన చెప్పారు. జిల్లా వ్యవసాయ అధికారి కె.రాబర్ట్ పాల్ మాట్లాడుతూ మండలానికి మూడు డ్రోన్లు మంజూరుకు చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఐదు గురుకు కలిపి ఒక డ్రోన్ మంజూరుకు, ఇంటర్ విద్యార్హత కలిగిన అభ్యర్థులకి డ్రోన్ పైలెట్ శిక్షణకు అవకాశం ఉందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉద్యాన అధికారి కె.ఎస్.ఎన్.రెడ్డి, జిల్లా పశు సంవర్ధక అధికారి ఏ. ఈశ్వర రావు, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

# 16న జరగబోయే జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరణ



పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం మన్యం జిల్లాలో గల నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించుటకు జిల్లా అధికార యంత్రాంగం అడుగులు వేస్తున్న సందర్భంగా ఈనెల 16వ తేదీన మెగా జాబ్ మేళాను జిల్లా కేంద్రంలో గల వేంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించనున్న సందర్భంగా ఈరోజు ఉదయం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మెగా జాబ్ మేళా పోస్టర్లను ఎమ్మెల్యే ప్రజా ప్రతినిదులు చేతులు మీదుగా విడుదల చేశారు. ఈ మెగా జాబ్ మేళను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా ఈ అవకాశాన్ని నియోజకవర్గం లో గల నిరుద్యోగ యువత తో పాటు జిల్లా యువత అంతా సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.జాబ్ మేలాలో పాల్గొన బోయే కంపెనీల వివరాల విశయంకు వస్తే సినర్జీస్ కాస్టింగ్ లిమిటెడ్, అపోలో ఫార్మసీ, సినాప్టిక్ లాబ్స్, హెచ్.డి.ఎఫ్.సి, ఎస్.బి.ఐ కార్డ్స్ (టీమ్ లీజ్), బ్యాంక్ ఆఫ్ బరోడా (ఇన్నోవ సోర్స్), అవంటెల్ లిమిటెడ్, ఓసిమమ్ లాబ్స్, శ్రీరంగ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్, హెటిరో, ఎస్.టి.ఎస్.వెల్త్ మేనేజిమెంట్, రస పూర్ణ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్, బాల్ బెవరేజ్ పేకింగ్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ అనే 13 కంపెనీలు ఇందులో పాల్గొంటున్నట్లు నిర్వాహకులు తెలిపినట్లు ఆయన చెప్పారు. 775 ఉద్యోగాల భర్తీకి ఇంటర్వ్యూ లను నిర్వహిస్తున్నారని, కంపెనీలు ట్రైనీ ఉద్యోగాల నుండి ఫార్మసిస్ట్, ఎక్జిక్యూటివ్, రిలేషన్ ఎక్జిక్యూటివ్, బ్రాంచ్ రిలేషన్ షిప్ మేనేజర్, సేల్స్ ఎక్జిక్యూటివ్, ప్రొడక్షన్ తదితర ఉద్యోగాలలో నియామకాలు చేపట్టనున్నాయన్నారు. రూ.10 నుండి 25 వేల వరకు వేతనాలు లభించే ఉద్యోగాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. 18 నుండి 30 సంవత్సరాల వయస్సు గల పురుషులు, మహిళలు మేళాకు అర్హులని చెప్పారు. 10వ తరగతి, ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ, బి.టెక్ వారి విద్యార్హతలు కలిగిన అభ్యర్థులు ఇందుకు అర్హులని ఆయన అన్నారు. ఉద్యోగాలు విశాఖపట్నం, హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో నిర్వహించాలని ఆయన సూచించారు. అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు www.apssdc.gov.in వెబ్ సైట్ లో పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఇందుపూరు గున్నేశ్వరరావు, పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, వివిధ వార్డుల కౌన్సిలర్ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు, స్కిల్ డెవలప్మెంట్ సమస్త ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జెఇఇ అడ్వాన్స్‌డ్ విజేతకు కలెక్టర్ అభినందన



పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): జెఇఇ అడ్వాన్సుడు విజేత జాగాన దీపికకు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మంగళ వారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అభినందించారు. దీపిక అఖిల భారత స్థాయిలో దివ్యాంగుల (పి.డబ్ల్యు.డి) విభాగంలో 22వ ర్యాంకు సాధించారు. పార్వతీపురం మండలం వెంకంపేట గ్రామానికి చెందిన దీపిక పార్వతీపురంలో సురేష్ పాఠశాలలో 10వ తరగతి, వాసవి జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదివారు. ఇంటర్మీడియట్ లో 97 శాతం మార్కులు సాధించారు. దీపిక తండ్రి శ్రీనివాస రావు అధ్యాపకులుగా పనిచేస్తుండగా, తల్లి అనురాధ గృహిణిగా ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జీవితంలో మరిన్ని విజయాలు సాధించాలని ఉద్బోధించారు. చదివే అంశాల పట్ల స్పష్టమైన అవగాహన అవగాహన పెంపొందించుకొని చదవాలని ఆయన పేర్కొన్నారు. ఇష్టంతో చదివితే కష్టం అనిపించదని, ఒత్తిడి ఉండదని జిల్లా కలెక్టర్ అన్నారు. ఇష్టమైన రంగాన్ని ఎన్నుకుని కీర్తి పతాక ఎగుర వేయాలని, తల్లిదండ్రులకు, జిల్లాకు గౌరవాన్ని తీసుకురావాలని ఆయన సూచించారు.

# ఉప విద్యాశాఖ అధికారిని కలిసిన స్కూల్స్ అసోసియేషన్



ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అండ్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ వారు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో కొత్తగా నియమితులైన జిల్లా ఉప విద్యాశాఖ అధికారి గౌరీ శంకరరావు ని మర్యాదపూర్వకంగా కలిశారు . ఈ సందర్భంగా డిప్యూటీ డి.ఇ.ఓ మాట్లాడుతూ ప్రభుత్వ నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని చెప్పారు. అలాగే ప్రభుత్వ సూచనల మేరకు పేద విద్యార్థులకు 25 శాతం సీట్లు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో "అపుస్మా" రాష్ట్ర కోశాధికారి ఎం.వి.రావు, జిల్లా అధ్యక్షులు డాక్టర్ . శ్రీనివాసరావు , ప్రధాన కార్యదర్శి ఎం.వి.వి. సత్యనారాయణ, కోశాధికారి శేషగిరిరావు, బి. కృష్ణ, ఆర్.కె.లక్ష్మణరావు, అరుణ్, పోలా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యా రుణాల మంజూరుకు ప్రాధాన్యమివ్వాలి



కాకినాడ, (విశాఖ సమాచారమ్): వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాల మేరకు విద్యా రుణాలు మంజూరు చేయాలని, ఈ రుణాల కోసం దరఖాస్తు చేసుకునేందుకు వీలుకల్పిస్తున్న ఏక గవాక్ష వేదిక విద్యాలక్ష్మి పోర్టల్‌పై అవగాహన కల్పించాలని కాకినాడ ఎంపీ వంగా గీత బ్యాంకర్లకు సూచించారు. మంగళవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానందహాల్‌లో లీడ్ జిల్లా కార్యాలయం ఆధ్వర్యంలో కలెక్టర్ కృతికా శుక్లా అధ్యక్షతన జిల్లా సలహా కమిటీ (డీసీసీ), జిల్లాస్థాయి సమీక్ష కమిటీ (డీఎల్ఆర్‌సీ) సమావేశాలు జరిగాయి. 2022-23 ఆర్థిక సంవత్సరంలో వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాలను చేరుకునేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్.. బ్యాంకర్లకు మార్గనిర్దేశం చేశారు. ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో వ్యవసాయ, అనుబంధ రంగాలుబీ ఎంఎస్ఎంఈ, ఇతర ప్రధాన రంగాలు తదితరాలకు నిర్దేశించిన లక్ష్యాలు, రుణాల పంపిణీపై సమీక్షించారు. ఈ సమావేశానికి హాజరైన కాకినాడ ఎంపీ వంగా గీత మాట్లాడుతూ రైతులు, కౌలు రైతులకు రుణాల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలని బ్యాంకర్లకు సూచించారు.

**బ్యాంకింగ్ సేవలపై అవగాహన కల్పించాలి: కలెక్టర్ డా. కృతికా శుక్లా:**

కలెక్టర్ డా. కృతికా శుక్లా మాట్లాడుతూ పేదల అభ్యున్నతి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న ప్రత్యక్ష నగదు బదిలీ (డీబీటీ) పథకాల విజయవంత అమలుకు బ్యాంకులు కృషిచేయాలన్నారు. జిల్లాలోని 384 ఆర్‌బీకేలలో బిజినెస్ కరస్పాండెంట్లు నిర్దేశ సమయంలో అందుబాటులో ఉండి రైతులకు అవసరమైన బ్యాంకింగ్ సేవలను అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఫైనాన్షియల్ లిటరసీ శిబిరాల్లోనే రంగాల వారీగా రుణాలు పొందేందుకు అవగాహన కల్పించాలని సూచించారు. ఉన్నత విద్యా రుణాల మంజూరుకు సంబంధించి అందే దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి, రుణాలు మంజూరయ్యేలా చూడాలన్నారు. పీఎంఈజీపీ, స్టాండప్ ఇండియా, ప్రధానమంత్రి ముద్రా యోజన వంటి పథకాలపైనా అవగాహన కల్పించాలని సూచించారు.

ఇప్పటివరకు జగనన్న తోడు పథకం కింద డీఆర్‌డీఏ పరిధిలో 14,080బీ మెప్మా పరిధిలో 3,234 దరఖాస్తులు బ్యాంకులకు అందాయని, వీటిని త్వరితగతిన పరిష్కరించి రుణాల మంజూరుకు చర్యలు తీసుకోవాలన్నారు. కాకినాడ, పెద్దాపురం, పిఠాపురం, సామర్లకోట పట్టణ స్థానిక సంస్థల పరిధిలో 5,064 ఏపీ టిడ్కో గృహాలకు గాను ఇప్పటికే 2,311 గృహాలకు రుణాలు మంజూరయ్యాయని.. మిగిలిన గృహాలకు కూడా రుణ మంజూరు ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తిచేయాలని సూచించారు. నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకం పరిధిలోని స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ. 1.80 లక్షల యూనిట్ వ్యయానికి అదనంగా రూ. 35 వేలు చొప్పున రుణాలు అందించడం జరుగుతోందని.. వీటికి సంబంధించి బ్యాంకులకు వచ్చిన దరఖాస్తులను వీలైనంత త్వరగా ప్రాధాన్యమిచ్చి పరిష్కరించాలని కలెక్టర్ కృతికా శుక్లా సూచించారు. సమావేశంలో డీసీసీ, డీఎల్ఆర్‌సీ కన్వీనర్ కేఎస్‌వీ చిన్నారావు, ఎల్‌డీఎం సీహెచ్ఎస్‌వీ ప్రసాద్, ఎల్‌డీవో పీపీ పూర్ణిమ, నాబార్డ్ డీడీఎం డా. వై.సోమునాయుడు, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీరమణి, మెప్మా పీడీ బి.ప్రియంవద, డీఐసీ జీఎం టి.మురళీకృష్ణ, జిల్లా వ్యవసాయ ప్రధాన అధికారి ఎన్.విజయ్‌కుమార్, ఉద్యాన అధికారి బీవీ రమణ, మత్స్య శాఖ అధికారి పీవీ సత్యనారాయణ, వివిధ బ్యాంకుల ప్రతినిధులు హాజరయ్యారు.

## శ్రీ గాలి గంగాలమ్మ జాతర మహోత్సవాలు ప్రారంభం



**పిఠాపురం, (విశాఖ సమాచారమ్):** పట్టణంలో గల శ్రీ గాలి గంగాలమ్మ జాతర మహోత్సవాలు ప్రారంభించిన 13వ వార్డు కౌన్సిలర్ తలిశెట్టి వెంకటేశ్వరరావు తలిశెట్టి మాట్లాడుతూ 250 సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీ గాలి గంగాలమ్మ తల్లిని ఏమి కోరుకుంటే ఆ కోర్కెలనే తీరుతాయని అలాగే ఆ వార్డ్ లో నుంచి ఎంతోమంది నాయకులుగా వ్యాపారస్తులుగా ఉద్యోగస్తులుగా మరియు సినీ రంగంలో కూడా రాణించారని అలాంటి అమ్మవారిని 15 రోజులు పాటు జాతర జరుగుతుందని ప్రతిరోజు అమ్మవారికి పంపనాదం పూజా కార్యక్రమాలు జరుగుతాయని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పిఠాపురం పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రెడ్డెం భాస్కరరావు శ్రీపాద వల్లభ దేవస్థానం చైర్మన్ రెడ్డెం జనార్ధన్ పిఠాపురం కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ బాలిపల్లి రాంబాబు గణేష్ దేవస్థానం చైర్మన్ ముమ్మిడి శ్రీను రెడ్డి రమేష్ దౌలూరి రాంబాబు రెడ్డెం రాజు బండే రాఘవ రెడ్డెం నాగేశ్వరరావు రెడ్డెం మొరాలి శెట్టి విజయ్ కసిరెడ్డి నాగేశ్వరరావు మరియు భక్తులు పాల్గొన్నారు.

## టీటీడీ చైర్మన్ సుబ్బారెడ్డి ని దుశ్శాలువతో సత్కరించిన ఎమ్మెల్యే అదీప్



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** పెందుర్తి పర్యటన లో భాగంగా రాంపురం పంచాయతీ లో దివంగతనేత మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ రాజ్ శేఖర్ రెడ్డి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి మంగళవారం ముఖ్య అతిథిగా విచ్చేసిన అనకాపల్లి, విశాఖ, అల్లూరి సీతారామరాజు జిల్లాల రీజినల్ కో ఆర్డినటర్ మరియు టి. టి.డి చైర్మన్ వై.వి సుబ్బారెడ్డి ని దుశ్శాలువతో సన్మానించిన పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ వీరితో పాటు, రాష్ట్ర సీఈసీ సభ్యులు పైల శ్రీనివాసరావు , జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు , పరవాడ సర్పంచ్ సిరిపురపు అప్పల నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు బొద్దపు చిన్నారావు.

## గణపతి లడ్డును దక్కించుకున్న శ్రీనివాసరావు దంపతులు



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 12 వ వార్డు పెదగదిలి కొండ ప్రాంతంలో గణపతి నవరాత్రులు అంగరంగ వైభవంగా నిర్వహించారు .ఈ సందర్భంగా తొమ్మిది రోజులపాటు స్వామి వారి వద్ద ఉంచిన లడ్డు ను అనుపు నిమజ్జన కార్యక్రమంలో భాగంగా పెదగదిలి అంబేద్కర్ కాలనీ వద్ద లడ్డు వేలంపాటలో స్థానిక నాయకులు సియ్యాద్రి శ్రీను వాసరావు దంపతులు దక్కించుకున్నారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ వేలం పాటలో స్వామివారి లడ్డూ దక్కించుకోవడం మా అదృష్టమని శ్రీనివాస రావు దంపతులు పేర్కొన్నారు. కార్యక్రమంలో సబ్బవరపు సతీష్, జాను, శివ, సాయి, వెంకటేష్, వరలక్ష్మి, అరుణ, గౌరీ, గ్రామ ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వడ్లపూడి లో ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభం



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 87 వార్డు పరిధిలో మీ సేవ గ్రౌండ్ వడ్లపూడి లో ఉచిత కంటి వైద్య శిబిరనీ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి వార్డ్ కార్పొరేటర్ బొండా జగన్నాథం (జగన్) చేతులమీద ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిబిరంలో అన్ని రకాల కంటి వైద్య పరీక్షలు మరియు పరీక్షలు నిమిత్తం అపరేషన్ కు ఎంపిక అయన వారికి ఉచితంగా అపరేషన్ (శంకర్ ఫౌండేషన్ మరియు జిల్లా అంధత్వ సంస్థ వారి సౌజన్యంతో) చేయబడును. కావున ప్రజలు అందరూ ఈ సౌకర్యాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షలు రాజన్ రాజు ,డివి అప్పారావు,దానయ్య,గెద్దాడ రాంబాబు, గెద్దాడ అప్పారావు, నూకరాజు ,డాక్టర్ సిహెచ్. స్పందన, బి.సునిల రాణి (హ్యాపీ హెల్త్ క్లినిక్) తది తరులు పాల్గొన్నారు.

## ఎయిర్పోర్ట్ నిర్వాసితుల గృహనిర్మాణాలు వేగవంతం కావాలి



**విజయనగరం:** భోగాపురం ఎయిర్పోర్ట్ నిర్వాసితుల కు సంబంధించిన గృహ నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టరు ఎ. సూర్య కుమారి ఆదేశించారు. గూడెపు వలస గ్రామంలో దసరా నాడు గృహ ప్రవేశాలకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. మంగళవారం కలెక్టర్ తన ఛాంబర్ లో భోగాపురం నిర్వాసితుల కు సంబంధించి ఆర్ అండ్ ఆర్ పనుల పై జె.సి మయూర్ అశోక్ తో కలసి సమీక్షించారు. పొలిపల్లి, గూడెపువలస, బొల్లంకల పాలెం, రెల్లిపేట గ్రామాల్లో జరుగుతున్న పనులను వర్క్ వారీగా సమీక్షించారు. అంతర్గత రహదారులు, తాగునీటి సరఫరా, పోస్ట్ ఆఫీస్, అంగన్వాడీ భవనం వెల్నెస్ సెంటర్, డిజిటల్ లైబ్రరీ, సచివాలయం, వెటర్నరీ ఆసుపత్రి, డంపింగ్ యార్డ్, స్మశానం తదితర నిర్మానాలను వేగవంతం చేయాలన్నారు. అదే విధంగా రామాలయం, గ్రామ దేవత అమ్మవారి గుడులను కూడా సిద్ధం చేయాలన్నారు. పెండింగ్ ఉన్న రహదారి పనులకు తక్షణమే టెండర్లను పిలవాలని ఆర్ అండ్ బి ఈఈ కు సూచించారు. పెండింగ్ కోర్ట్ కేసు లన్నిటికీ కౌంటర్లు వేయడం పూర్తి అయినప్పటికీ త్వరగా పరిష్కారం జరిగేలా చూడాలన్నారు. ఎయిర్పోర్ట్ కు అవసరమగు 2203 ఎకరాలకు గాను 2183 ఎకరాలకు వెజిటేరియన్ క్లియరెన్స్ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. మిగిలిన 10 శాతం కూడా త్వరగా పూర్తి చేయాలన్నారు.

ఈ సమావేశంలో ఆర్.డి.ఓ సూర్యకళ, పంచాయతీ రాజ్ ఈఈ గుప్త, తహసీల్దార్ శ్రీనివాస రావు, డీఈ లు పాల్గొన్నారు.



అనకాపల్లిలో జరిగిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వైసిపి విశాఖ రీజినల్ కోఆర్డినేటర్ వై వి సుబ్బారెడ్డి ని వైసీపీ నేత అనకాపల్లి శ్రీ నూకంబిక అమ్మవారి ఆలయ మాజీ చైర్మన్ బొడ్డేడ అప్పారావు శాలువతో సత్కరించారు.

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్)

## బుద్ధుని విగ్రహాన్ని నిలబెట్టండి



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** ఉరుములు మెరుపులులతో కురిసిన బారీ వర్షానికి భీమిలి బీచ్ పార్క్ వద్ద ఉన్నటువంటి బుద్ధుని విగ్రహం సపోర్ట్ దిమ్మ కూలడం వలన బుద్ధుని విగ్రహం ప్రక్కకు ఒరిగి పోయి పడిపోయేస్థితిలో ఉంది. ఈ విషయం తెలుసుకున్న భీమిలి వైస్సార్సీపీ నాయకులు 3వ వార్డు అధ్యక్షులు అల్లిపిల్లి నర్సింగరావు, నాయకులు కదిరి ఎల్లాజి, వాసుపల్లి ఎల్లాజిరావు, గుండాసు మధు నాయుడు,వాడుమొదుల జగ్గారావు, ప్రగడ చంటి,కందివలస నరేంద్రకుమార్,మైలపల్లి ఆదిశేషు, బోని శ్రీను విగ్రహాన్ని సందర్శించి భీమిలి జోనల్ కమీషనర్ వెంకట రమణకి విషయం తెలియజేసి తగు చర్యలు తీసుకోవాలని కోరడ మైనది. కమీషనర్ స్పందించి వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## 16న అధికార భాషా సంఘం చైర్మన్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ రాక

### జిల్లా అధికారులతో సమావేశం

**విజయనగరం:** రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షుడు డా. యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ ఈ నెల 16న జిల్లాకు వస్తున్నారు. ఆరోజు ఉదయం 10 గంటలకు కలెక్టర్ కార్యాలయం చేరుకొని కలెక్టర్ కార్యాలయ ఆడిటోరియంలో జిల్లాలో పాలన వ్యవహారాల్లో అధికార భాష అమలుపై జిల్లా అధికారులకు సూచనలు చేస్తారు. కలెక్టర్ కార్యాలయంలో పలు దస్త్రాలను పరిశీలిస్తారు. మధ్యాహ్నం 2.30 గంటల నుంచి జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ కార్యాలయం సందర్శించి దస్త్రాల నిర్వహణను పరిశీలిస్తారు. అనంతరం విశాఖ బయలుదేరి వెళ్లనున్నారు.

## ఉబ్బస వ్యాధి - నివారణా యోగాలు

ఉత్తరేణి చెట్టు సమూలంగా తెచ్చి కాల్చి భస్మం చేసి జల్లెడ పట్టి నిలువ ఉంచుకుని పూటకు ఒక గ్రాము మోతాదు గా ఒక టీ స్పూన్ తేనే కలిపి రెండు పూసిటలా సేవిస్తూ ఉంటే కటిన ఉబ్బస రోగాలు తగ్గుతాయి .

కుప్పింట చెట్టు సమూలంగా తీసి కడిగి నీడలో ఎండబెట్టి చూర్ణం కొట్టి జల్లెడ పట్టి ఆ చూర్ణానికి తేనే కలిపి దంచి ముద్దచేసి నిలువ చేసుకోవాలి . రోగబలాన్ని , రోగి బలాన్ని బట్టి , వయస్సుని బట్టి ఒకటి నుండి మూడు గ్రాముల మోతాదుగా రెండు పూటలా సేవిస్తూ ఉంటే ఉబ్బసపు దగ్గు హరించును. ఇది నా అనుభవ పూర్వకం .

గలిజేరు చెట్టు చెట్టు వ్రేళ్ళతో సహా తెచ్చి శుభ్రంగా కడిగి వ్రేళ్లు కత్తిరించి తీసి ఆవుపాలలో ఉడకబెట్టి ఎండబెట్టి దంచి చూర్ణం చేసుకోవాలి . ఈ చూర్ణాన్ని పూటకు 3 గ్రా మోతాదుగా బెల్లం , నెయ్యి కలిపి ఉదయం పూటనే తింటూ ఉంటే ఉబ్బస వ్యాధి హరించును.

రావి చెట్టు కాచే రావిపండ్లు తెచ్చి ముక్కలుగా కోసి ఎండబెట్టి దంచి చూర్ణం కొట్టి జల్లెడ పట్టి నిలువ చేసుకోవాలి . ఈ చూర్ణాన్ని పూటకు 3 గ్రా మోతాదుగా రెండు పూటలా తేనేతో కాని పటికబెల్లం చూర్ణం తో కాని కలిపి తింటూ ఉంటే ఉబ్బస రోగం హరించును. ఇది స్త్రీలకు, సంతాన యోగం కూడా కలిగించ గలదు.

ప్రతి రోజూ ప్రతి పూట భోజనం చేసే ముందు యాలుక ల చూర్ణం రెండు లేక మూడు గ్రాముల మోతాదుగా మొదటి ముద్దతో కలుపుకుని తింటూ ఉండాలి.దీనితో పాటు ప్రతిరోజు రాత్రి నిద్ర పొయే ముందు 10 గ్రా శనగపప్పు తింటూ ఉండాలి. ఇలా నిత్యం చేస్తూ ఉంటే ఉబ్బసం వలన కలిగే బాదలు తొలగిపోతాయి.

పసుపు కొమ్ములు దంచిన చూర్ణం ఒక గ్రాము నుండి రెండు గ్రాముల వరకు తమలపాకు లో పెట్టుకుని తింటూ ఉంటే ఉపిరితిత్తులు బిగబట్టి శ్వాస కష్టంగా ఉండే సమస్య తొలగిపోవును.

మారేడు ఆకులు, 10 గ్రా తీసుకుని 40 గ్రా మంచినీళ్ళలో వేసి 10 గ్రా కషాయం మిగిలేలా మరగబెట్టి వడపొసి చల్లార్చి పూటకు ఒక మోతాదుగా రెండు పూటలా తాగుతూ ఉంటే ఉబ్బసం తగ్గును .

శొంటి 20 గ్రా చూర్ణం లొ 300 గ్రా నీళ్లు పోసి బాగా కలిపి పొయ్యి మీద పెట్టి , 100 గ్రా మిగిలేంత వరకు కాచి దించుకొని వడకట్టాలి. ఈ కషాయాన్ని ప్రతిరోజు ఉదయం పూట తాగుతూ ఉంటే క్రమంగా ఉబ్బసం హరించి పొతుంది.

జిల్లేడు చెట్టు మొగ్గలు 15 గ్రా , వాము 10 గ్రా , బెల్లం 15 గ్రా ఈ మూడు వస్తువులు కలిపి మెత్తగా మర్దించి 5 గ్రా బరువు ఉండేలా మాత్రలు తయారు చేసుకోవాలి . ప్రతిరొజు ఉదయం పూట మాత్రమే మంచినీళ్ళతో వేసుకోవాలి . ఈ విధంగా 40 దినాలు చేస్తే ఎంత కటినమైన ఉబ్బసం అయినా సమూలంగా నివారించ బడును.

ఉల్లిపాయ రసం 50 గ్రా , వెల్లుల్లి రసం 50 గ్రా , అల్లం రసం 50 గ్రా , కలబంద రసం 50 గ్రా , పట్టు తేనే 50 గ్రా ఈ పదార్థాలు అన్ని గాజు సీసాలో పోసి మూతగట్టిగా పెట్టి మూడు రోజుల పాటు ఆ సీసాని భూమిలో పాతిపెట్టాలి.ఆ తరువాత దాన్ని బయటకి తీసి రోజు రెండు సార్లు 5 గ్రా మోతాదుగా లొపలికి తీసుకుంటూ ఉంటే మూడు వారాల్లో ఉబ్బసం వ్యాధి సమూలంగా అంతరించి పొతుంది.

ఒక కప్పు టీ లొ ఒక నిమ్మ పండు రసం కలిపి తాగితే ఉబ్బసం వెంటనే శాంతించును. ఇది తాత్కాలికంగా పనిచేయును .

నేలతాడి గడ్డల చూర్ణం 5 గ్రా , పటికబెల్లం చూర్ణం 5 గ్రా కలిపి ఒక మోతాదుగా రెండు పూటలా సేవిస్తూ ఉంటే ఉబ్బస వ్యాధి హరించును.

శారీరక శక్తిని బట్టి రోజు 5 నుండి 10 చుక్కల శుద్ధమైన వేప నూనెని తాంబూలం లొ వేసుకొని నమిలి మింగుతుంటే మూడు వారాలలో కటినమైన ఉబ్బస వ్యాధి హరించును.

రోజు రెండు పూటలా భరించ గలిగినంత వేడి నీటిని ఒక పళ్ళెంలో పోసి ఉబ్బసం రోగి తన పాదాలని ఆ నీటిలో ఉంచడం వలన ఉబ్బసం శాంతిస్తుంది.ఇలా రెండు పూటలా చేస్తూ తగిన ఔషధాలు , ఆహర నియమాలు పాటిస్తే తొందరగా ఉబ్బస వ్యాధి నుంచి కోలుకొంటారు.

చక్ర కేళి అరటి పండు ని ఆవుమూత్రం లొ మెత్తగా పిసికి ప్రతిరోజు ఉదయం పూట తాగుతూ ఉండాలి. ఆవుమూత్రం పతంజలి స్టోర్స్ లొ దొరుకును.

ఉత్తరేణి గింజలు 5 గ్రా , మిరియాలు 10 గ్రా , ఈ రెండింటిని తుమ్మ చెట్టు జిగురు నీళ్లతో నూరి గురుగింజ అంత మాత్రలు చేసి పూటకు ఒక మాత్ర చొప్పున 3 పూటలా మంచినీళ్ళు తో వేసుకోవాలి . ఈ విధంగా చేయడం వలన ఉబ్బసవ్యాది పూర్తిగా తగ్గిపోవును .

**గమనిక** - పైన చెప్పిన నివారణా యోగాలలో మీకు సులభమైన వాటిని ఏదో ఒకటి ఎంచుకుని మీ వ్యాధిని తగ్గించుకొనగలరు. అదే విధంగా యే అయుర్వేద ఔషదం అయినా 41 రోజులు ( మండలం ) విడవకుండా వాడినప్పుడే తన ప్రభావాన్ని బలంగా చూపిస్తుంది. కొన్ని మూలికలు నేలతాడి ఇలాంటివి మీకు పచారి షాపుల్లో దొరుకుతాయి.

**గమనిక** - నేను రాసిన " ప్రాచీన ఆయుర్వేద ఔషధాలు " మరియు " ఆయుర్వేద మూలికా రహస్యాలు " రెండు గ్రంథాలలో ఎన్నొ రహస్య చిట్కాలు , మా కుటుంబపరంగా గత 250 సంవత్సరాల నుంచి మా పెద్దవారు మాకు అందించిన ఎంతో అనుభవసారాన్ని ఈ గ్రంథాలలో అందరి అర్థం అయ్యే విధంగా సామాన్య బాషలో వివరించాను. ఇంట్లో ఉండి మరియు అందుబాటులో ఉన్న వాటితోనే పెద్ద పెద్ద రోగాలు నయం చేసుకునే విధంగా అత్యంత సులభయోగాలు మన ప్రాచీన భారతీయులు రచించిన చెట్లను బట్టి భూమిలో నీటిని కనుక్కునే విధానాలు , వృక్షాలకు ఆయుర్వేద మూలికల ఉపయోగించి దిగుబడి పెంచే వృక్షాయుర్వేద చిట్కాలు , రైతులకు ఉపయోగపడే విధంగా ఏయే నక్షత్రాలలో పంటలు వేస్తే ఫలితాల ఎక్కువగా ఉంటాయో తిథి, నక్షత్ర, వారాలతో సహా ఇవ్వడం జరిగింది. ఆయుర్వేదం నేర్చుకోవాలి అనుకునేవారికి ఇది మంచి దిక్సూచిలా ఉపయోగపడును.

నా మూడొవ గ్రంథము నందు 50 రకాల మొక్కల గురించి అత్యంత విపులంగా ఇవ్వడం జరిగింది . ఈ మొక్కలన్నియు ప్రతి ఒక్కరికి తెలిసినవి మరియు మన ఇంటి చుట్టుపక్కల ఉన్నటువంటివే . ఈ గ్రంథములలో మీకు లభ్యమయ్యే సమాచారం మరే గ్రంథములలో లభ్యం అవ్వదని చెప్పగలను . మొక్కలను సులభముగా గుర్తించుటకు రంగుల చిత్రములు కూడా ఇవ్వడం జరిగినది . ఏయే జబ్బులకు ఎటువంటి ఆహారపదార్థాలు తీసుకోవలెనో , తీసుకోకూడదో కూడా సంపూర్ణముగా మీకు ఇందులో లభ్యం అగును . ఔషధాలు మరియు తీసుకోవాల్సిన ఆహారవిహారాలు ఒకేదగ్గర లభ్యం అగును .

ప్రాచీన ఆయుర్వేద ఔషధాలు గ్రంథము 288 పేజీలతో ఉండును . దీని విలువ 400 రూపాయలు , ఆయుర్వేద మూలికా రహస్యాలు గ్రంథము 384 పేజీలతో ఉండి 500 రూపాయలు , సర్వమూలికా చింతామణి గ్రంథము 352 పేజీలతో ఉండును . దీని విలువ 550 రూపాయలు . అందరికి అర్ధమయ్యేలా సులభ బాషలో ఉండును. గ్రాంథిక భాష ఉపయోగించలేదు.

## మలేరియా జ్వరమునకు తులసితో చికిత్స

మలేరియా జ్వరం వర్షాకాలం నందు విపరీతంగా వ్యాప్తి చెందును. ఇది ఇప్పుడు సర్వసాధారణం అయినది. దీనికి ఇతర వైద్యులు "క్యూనైన్ "మందుగా వాడటం జరుగుతుంది. దీనిచే జ్వరం తగ్గును. కానీ తలనొప్పి , చెవులలో హోరుమను శబ్దం , తలతిరుగుట , చెవుడు మొదలుకొని హృదయసంబంధ కాంప్లికేషన్స్ అగుపిస్తున్నాయి. మన ఆయుర్వేద వైద్యం నందు తులసితో ఎటువంటి సైడ్ ఎఫెక్ట్ లేకుండా ఈ జ్వరాన్ని సులభంగా నివారించవచ్చు.

**నివారణోపాయాలు** - 7 మిరియాలు , 7 తులసి ఆకులు కలిపి నమిలి మ్రింగుచున్న మలేరియా జ్వరం 3 రోజులలో హరించును .

మానిపసుపు , పిప్పిళ్ళు , వెల్లుల్లి , జీలకర్ర , శొంఠి , తులసి , నారింజ పిందెలు , వావిలి వ్రేళ్ళు , ఆకుపత్రి వీటిని సమాన భాగాలుగా కలిపి చూర్ణించి పూటకు అరతులం వంతున ఇచ్చుచున్న చలిజ్వరములు తగ్గును.

తులసి ఆకులు 60 గ్రా , కొద్దిగా మందార పుష్పదళములు , కొద్దిగా ఉమ్మెత్త పుష్పదళములు , మిరియాలు 10 గ్రా , కొద్దిగా నీరువేసి మర్దించి బఠాణి గింజంత పరిమాణంతో మాత్రలు చేసి చలిజ్వరం వచ్చుటకు గంట ముందుగా రెండు మాత్రలు తీసుకున్న చలిజ్వరం రాకుండానే పోవును.అలాగే రొజు మార్చి రొజు వచ్చు మలేరియా జ్వరం లందు మంచి ఫలితాన్ని ఇచ్చును .

మలేరియా జ్వరం మొండిగా ప్రతిసంవత్సరం వస్తూనే ఉండిన తులసీదళములు , మిరియాలు నీటిలో వేసి ఉడికించిన కషాయములో కొద్దిగా బెల్లం , నిమ్మరసం కలిపి వేడిగా ఉన్నప్పుడే కాఫీ వలే తాగి రగ్గు కప్పుకొని పడుకోవలెను . ఇలా మూడు గంటలకు ఒకమారు చేయుచుండిన మంచి ఫలితం ఉండును.

తులసి వ్రేళ్ళ కాషాయం త్రాపిన బాగుగా చెమటపట్టి చలిజ్వరం వెంటనే తగ్గును.

మలేరియా జ్వరం ప్రతిసంవత్సరం భాదించుచున్న వ్యక్తికీ తులసిరసం , పుదీనా రసం , అల్లం రసం ఒక్కొక్కటి 5 గ్రాముల వంతున కలిపి తాగుచున్న మంచి ఫలితం కనిపించును.

**గమనిక** - తులసి చెట్టు వైద్యం కొరకు కుండీలలో ఇంట్లో పెంచుకొనుట చాలా మంచిది.

**నా అనుభవం** - ప్రతిరోజు 2 స్పూన్స్ తులసి రసం ఇచ్చి టాబ్లెట్ లేకుండా రక్తపోటు 170 నుంచి 130 కి తీసుకొనివచ్చాను కేవలం 2 వారాలలోనే ఇలా కొంతకాలం తులసిరసం వాడటం వలన రక్తపోటు పూర్తిగా పోతుంది.

మరింత విలువైన సమాచారం కొరకు నా గ్రంథములు చదవగలరు .

**గమనిక** - నేను రాసిన " ప్రాచీన ఆయుర్వేద ఔషధాలు " మరియు " ఆయుర్వేద మూలికా రహస్యాలు " రెండు గ్రంథాలలో ఎన్నొ రహస్య చిట్కాలు , మా కుటుంబపరంగా గత 250 సంవత్సరాల నుంచి మా పెద్దవారు మాకు అందించిన ఎంతో అనుభవసారాన్ని ఈ గ్రంథాలలో అందరి అర్థం అయ్యే విధంగా సామాన్య బాషలో వివరించాను. ఇంట్లో ఉండి మరియు అందుబాటులో ఉన్న వాటితోనే పెద్ద పెద్ద రోగాలు నయం చేసుకునే విధంగా అత్యంత సులభయోగాలు మన ప్రాచీన భారతీయులు రచించిన చెట్లను బట్టి భూమిలో నీటిని కనుక్కునే విధానాలు , వృక్షాలకు ఆయుర్వేద మూలికల ఉపయోగించి దిగుబడి పెంచే వృక్షాయుర్వేద చిట్కాలు , రైతులకు ఉపయోగపడే విధంగా ఏయే నక్షత్రాలలో పంటలు వేస్తే ఫలితాల ఎక్కువగా ఉంటాయో తిథి, నక్షత్ర, వారాలతో సహా ఇవ్వడం జరిగింది. ఆయుర్వేదం నేర్చుకోవాలి అనుకునేవారికి ఇది మంచి దిక్సూచిలా ఉపయోగపడును.

నా మూడొవ గ్రంథము నందు 50 రకాల మొక్కల గురించి అత్యంత విపులంగా ఇవ్వడం జరిగింది . ఈ మొక్కలన్నియు ప్రతి ఒక్కరికి తెలిసినవి మరియు మన ఇంటి చుట్టుపక్కల ఉన్నటువంటివే . ఈ గ్రంథములలో మీకు లభ్యమయ్యే సమాచారం మరే గ్రంథములలో లభ్యం అవ్వదని చెప్పగలను . మొక్కలను సులభముగా గుర్తించుటకు రంగుల చిత్రములు కూడా ఇవ్వడం జరిగినది . ఏయే జబ్బులకు ఎటువంటి ఆహారపదార్థాలు తీసుకోవలెనో , తీసుకోకూడదో కూడా సంపూర్ణముగా మీకు ఇందులో లభ్యం అగును . ఔషధాలు మరియు తీసుకోవాల్సిన ఆహారవిహారాలు ఒకేదగ్గర లభ్యం అగును .

ప్రాచీన ఆయుర్వేద ఔషధాలు గ్రంథము 288 పేజీలతో ఉండును . దీని విలువ 400 రూపాయలు , ఆయుర్వేద మూలికా రహస్యాలు గ్రంథము 384 పేజీలతో ఉండి 500 రూపాయలు , సర్వమూలికా చింతామణి గ్రంథము 352 పేజీలతో ఉండును . దీని విలువ 550 రూపాయలు . అందరికి అర్ధమయ్యేలా సులభ బాషలో ఉండును. గ్రాంథిక భాష ఉపయోగించలేదు.

## ఆకాష్ బైజూస్ జాతీయ టాలెంట్ హంట్ పరీక్ష-2022 బ్రోచర్ ఆవిష్కరణ

రాజమండ్రి, (విశాఖ సమాచారమ్): భారతప్రభుత్వ 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్' కార్యక్రమాన్ని వేడుక చేయడంలో భాగంగా, టెస్ట్ ప్రిపరేటరీ సేవలలో జాతీయ అగ్రగామి ఆకాష్ బైజూస్ , సమ్మిళితత దిశగా భారీ కార్యక్రమం ప్రారంభించడంతో పాటుగా 'ఎడ్యుకేషన్ ఫర్ ఆల్' కార్యక్రమం ద్వారా ఉన్నత విద్య కోసం ప్రైవేట్ కోచింగ్‌ను అందించడం ద్వారా బాలికలకు సాధికారత అందించేందుకు భారీ కార్యక్రమం ప్రారంభించింది. దీనిద్వారా 9వ తరగతి నుంచి 12వ తరగతి చదువుతున్న నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు, మరీ ముఖ్యంగా బాలికలలో రెండు వేల మందికి ఉచితంగా నీట్, జెఈఈ కోచింగ్‌ను అందించనుంది.

ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా, గుర్తించబడిన విద్యార్థులంతా కూడా ఆకాష్ బైజూస్ నేషనల్ టాలెంట్ హంట్ పరీక్ష-2022 (ANTHE-2022)లో పాల్గొనాల్సి ఉంటుంది. ఇనిస్టిట్యూట్ యొక్క ప్రతిష్టాత్మకమైన ఈ పరీక్షను నవంబర్ 5-13, 2022 మధ్య కాలంలో దేశ వ్యాప్తంగా ఆన్‌లైన్‌తో పాటుగా ఆఫ్‌లైన్‌లో కూడా నిర్వహించనున్నారు. ఈ పరీక్షలలో అత్యున్నత ప్రతిభ కనబరిచిన 2వేల మంది విద్యార్థులకు ఉచితంగా శిక్షణను ఆకాష్ బైజూస్ యొక్క ప్రతిష్టాత్మకమైన నీట్ మరియు ఐఐటీ-జెఈఈ కోచింగ్ ప్రోగ్రామ్‌లలో ప్రత్యేక శ్రద్ధతో అందిస్తారు.

లబ్ధిదారులైన విద్యార్థులను గుర్తించడంలో భాగంగా ఆకాష్ ఇప్పుడు ఎంపిక చేసిన ఎన్‌జీవోలతో భాగస్వామ్యం చేసుకుంది. ఈ ఎన్‌జీఓలు ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన విద్యార్థులను నామినేట్ చేస్తారు. అది కూడా బాలికలను మరియు సింగిల్ పేరెంట్ (తల్లులు మాత్రమే) కలిగిన వారిని సూచిస్తారు.

## డిసెంబర్ 2022 నాటికి దక్షిణ భారతదేశంలో 600 కొత్త హోటళ్లు మరియు హోమ్‌లు ప్రారంభించనున్న ఓయో

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): గ్లోబల్ హాస్పిటాలిటీ టెక్నాలజీ మేజర్, ఓయో తన ప్లాట్‌ఫారమ్‌లో దక్షిణ భారతదేశంలో హోటళ్లు మరియు హోమ్‌లను (స్టోర్ ఫ్రంట్స్) గణనీయంగా పెంచుకోవాలని యోచిస్తోంది. వ్యాపారం మరియు లీజర్ ప్రయాణ విభాగాలు రెండింటిలోనూ ఈ ప్రాంతంలో బలమైన బుకింగ్ ట్రెండ్‌లతో ప్రోత్సాహాన్ని అందుకుంటూ, ఇక్కడి నుంచి వారానికి దాదాపు 35 హోటల్‌లను అనుసంధానం చేసుకోవాలని కంపెనీ లక్ష్యంగా నిర్దేశించుకుంది. ప్రస్తుతం, ఓయో దక్షిణాది రాష్ట్రాలైన కర్ణాటక, కేరళ, తమిళనాడు, ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ మరియు కేంద్ర పాలిత ప్రాంతం పుదుచ్చేరిలో సుమారుగా 1350 ప్రాపర్టీలను నిర్వహిస్తుండగా, ఈ ప్రాంతంలో తన స్టోర్ ఫ్రంట్‌లను 500-700 వరకు పెంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది.

ఓయో 79803 సిల్వర్కీక్వాలియా, హైదరాబాద్

ప్రయాణాలు పుంజుకోవడంతో దానికి అనుగుణంగా డిమాండ్, ఆక్యుపెన్సీ రేటునిరంతర వృద్ధి చెందుతున్నాయి. దక్షిణాదిలో బెంగళూరు, హైదరాబాద్ మరియు చెన్నై వంటి నగరాలు భారతదేశంలో ఓయోకు టాప్ 10 వ్యాపార మార్కెట్‌లుగా ఉన్నాయి. అదనంగా, కొచ్చి, విశాఖపట్నం మరియు పాండిచ్చేరి దేశంలోని ఇతర ప్రాంతాలలో ప్రముఖ లీజర్ మార్కెట్‌లుగా ఉద్భవించాయి. ఢిల్లీతో పాటు దేశంలో అత్యధికంగా బుక్ అవుతున్న ఓయో హోటళ్ల జాబితాలో బెంగళూరు మరియు హైదరాబాద్‌లు అగ్రస్థానంలో ఉండడంతో ఓయో జనవరి 2022 నుంచి వివిధ పారిశ్రామిక రంగాల నుంచి వ్యాపారంలో జంప్‌స్టార్ట్‌తో ప్రయాణంలో స్థిరమైన ఊపందుకుంది. ఇంకా, ఊపందుకుంటున్న ఆర్థిక వ్యవస్థ, రానున్న పండుగల సీజన్‌తో వ్యాపారం మరింత మరింత ఊపందుకుంటున్నట్లు తన సమీక్షలు తేటతెల్లం చేయడంతో కంపెనీ తన వృద్ధి ప్రణాళికలపై ఆశాజనకంగా ఉంది.

## విక్స్ రోల్-ఆన్ ఇన్హేలర్ యొక్క టూ-ఇన్-వన్ ప్రయోజనానికి హామీ ఇవ్వబోతున్న రణవీర్ మరియు సమంత

ఇండియా, (విశాఖ సమాచారమ్): భారతదేశంలోని ప్రముఖ జలుబు మరియు ఫ్లూ సంబంధిత ఉత్పత్తుల బ్రాండ్ విక్స్, తన విక్స్ టూ-ఇన్-వన్ రోల్-ఆన్ ఇన్హేలర్ కోసం బాలీవుడ్ సూపర్ స్టార్ రణవీర్ సింగ్‌తో పాటు దక్షిణాది స్టార్ సమంతా రూత్ ప్రభులు బ్రాండ్ అంబాసిడర్లుగా నటించిన కొత్త ప్రచార చిత్రాన్ని ప్రారంభించింది.

ప్రచారచిత్రంలో జంట విక్స్ యొక్క టూ-ఇన్-వన్ రోల్-ఆన్ ఇన్హేలర్ ప్రయోజనాలను ప్రదర్శించడానికి ఈ జంట కలిసి నటించారు, ఇందులో సిగ్నల్‌ను బద్దలు కొడుతున్న అనారోగ్యపు వ్యక్తిగా రణ్‌వీర్ మరియు తనని ఆపే పోలీసు అధికారిగా సమంత కనిపించబోతున్నారు. రణవీర్‌ని ప్రశ్నించినప్పుడు,తని జవాబులు ఇవ్వడంలో ఇబ్బంది ఉన్నట్లు చూపించబడి తనకి భయంకరమైన ముక్కు కారడం మరియు తలనొప్పి ఉందని సమంతాకి చెప్పాడు. ఆ తర్వాత సమంత అతనికి విక్స్ ఇన్‌హేలర్ టూ ఇన్ వన్ బెనిఫిట్‌ని అందజేస్తుంది, ఇది రణ్‌వీర్‌కు బ్లాక్ అయిన ముక్కు మరియు తలనొప్పి నుండి తక్షణ ఉపశమనం అందజేస్తుంది.

ఒక వ్యక్తి తలనొప్పి మరియు ముక్కు మూసుకుపోవడంతో ఇబ్బంది పడుతున్నప్పుడు తన రోజువారీ కార్యకలాపాలపై ఎలా దృష్టి పెట్టలేకపోతారు అనే విషయాన్ని ఈ ప్రచార చిత్రం తెలివిగా చిత్రీకరిస్తుంది.

విక్స్ బ్రాండ్ అంబాసిడర్ రణవీర్ సింగ్ ఈ ప్రచారం గురించి మాట్లాడుతూ, "ఈ ప్రచారం వెనుక ఉన్న ఆలోచన నాకు బాగా నచ్చింది మరియు విక్స్ కోసం ఈ ప్రచార చిత్రాన్ని రూపొందించడానికి సమంతతో కలిసి నటించడం చాలా బాగుంది. తలనొప్పితో ముక్కు మూసుకుపోవడం అనేది మనమందరం మన తీవ్రమైన షెడ్యూల్‌ల మధ్య చాలా తరచుగా అనుభవిస్తాము మరియు ఈ రెండు లక్షణాలు మనం చేసే పనిమీద దృష్టి పెట్టడానికి ఆటంకం కలిగిస్తాయి. విక్స్ యొక్క టూ-ఇన్-వన్ రోల్-ఆన్ ఇన్హేలర్ అత్యంత యోగ్యకరమైనది మరియు ఉపయోగించడానికి సులభమైనది. అలాగే, మనలో చాలా మందికి ఇది నమ్మదగ్గ ఉత్పత్తి అవుతుంది." అని అన్నాడు. "నాకు గుర్తున్నంత వరకు నేను మరియు నా కుటుంబసభ్యులు పాటు విక్స్ వినియోగదారులుగా ఉన్నాము.

## జివిఎంసిలో న్యాయవాదుల నియామకంనకు నోటిఫికేషన్ సవరణ



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ స్టాండింగ్ కౌన్సిలుగా నియమించుటకు జారీ చేసిన నోటిఫికేషన్ స్వల్ప మార్పు తో సవరణ చేసి నోటిఫికేషన్ జారీ చేయడమైనది. మహా విశాఖ నగర పాలక సంస్థ జిల్లా కోర్టులకు జివిఎంసి తరుపున స్టాండింగ్ కౌన్సిల్స్ గా నియమించుటకు, 8 మంది న్యాయవాదులు నియామకం నిమిత్తం నోటిఫికేషన్ స్థానిక బార్ కౌన్సిల్ నందు ప్రకటించబడినది. ఈ దిగువ తెలిపిన విధముగా 8 మంది న్యాయవాదులును స్టాండింగ్ కౌన్సిల్స్ గా నియామకాలు చేపట్టబడును. వెనకబడిన తరగతుల వారు గ్రూప్ (ఎ)- 1, ఓపెన్ కేటగిరి వారు ఓ.సి(జనరల్)- 2, ఓపెన్ కేటగిరి వారు ఓ.సి(మహిళ)-1, షెడ్యూల్ కులము వారు ఎస్. సి.( జనరల్)-1, షెడ్యూల్ కులము వారు ఎస్. సి. (మహిళ)-1, షెడ్యూల్ తెగలు వారు ఎస్. టి.-1, వెనకబడిన తరగతుల వారు గ్రూప్(బి) -1. సదురు న్యాయవాదులు బార్ కౌన్సిల్ నందు కనీసం పది సంవత్సరములు మెంబర్ గా రిజిస్టర్ అయి వుండిన వారి నుండి మాత్రమే ధరఖాస్తులును కోరడమైనది. ఈ యొక్క ధరఖాస్తులును జివిఎంసి ప్రధాన కార్యాలయమునకు సమర్పించుటకు ఆఖరు తేది.26.09.2022 గా నిర్ణయంచబడినది.

## 'గడప గడపకు' కార్యక్రమంలో మంత్రి అమర్నాథ్



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్న రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అనకాపల్లి మండలం బౌలవాడ గ్రామంలో రెండో రోజైన మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. జోరువానను సైతం లెక్కచేయకుండా, గడపగడపకు వెళ్లి, లబ్ధిదారులకు హక్కు పత్రాలను అందజేశారు. వర్షం కురుస్తున్న కూడా గ్రామానికి చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని మంత్రికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బౌలువాడ గ్రామంలో 25 లక్షల రూపాయలతో నిర్మించనున్న కాలువ పనులను ఆయన ప్రారంభించారు. అదేవిధంగా 24.60 రూపాయలతో నాడు నేడు పథకం కింద మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల అభివృద్ధి పనులకు మంత్రి అమర్నాథ్ శంకుస్థాపన చేశారు. అలాగే నాలుగు లక్షల రూపాయలతో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు మంత్రి అమర్నాథ్ ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్, జిల్లాపరిషత్ వైస్ చైర్పర్సన్ శీశెట్టి సత్యవతి, అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు, జిల్లా అధికార ప్రతినిధి మళ్ల బుల్లిబాబు ,పెద్దిసెట్టి గోవింద్, బౌలువాడ సర్పంచ్ మజ్జి లక్ష్మీ, బౌలువాడ పార్టీ ప్రెసిడెంట్ మజ్జి వెంకటప్పారావు, అనకాపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ దాడి కుమార్, జె. గౌరీ రామకృష్ణ, వైస్ ప్రెసిడెంట్, జి. ప్రసాద్,యు. శ్రీను, ఏం కన్నారావు, యం. వెంకట రావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## లోన్ యాప్స్ , సైబర్ క్రైమ్స్ పై జాగ్రత్త వహించాలి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణంలోనున్న పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ గౌతమి శాలి ఆదేశాల మేరకు డిఎస్పీ బి.సునీల్ విలేకరుల సమావేశం సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్బంగా డిఎస్పీ బి.సునీల్ మాట్లాడుతూ సైబర్ క్రైమ్స్, లోన్ యాప్స్, ట్రాఫిక్ రూల్స్ పై జరుగుతున్న నేరాలు గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రత్యేకంగా ప్రజలందరూ కూడా ఆన్లైన్ లోన్ ఆప్స్ వాడొద్దని మన డేటా ని వాళ్ళు పొందుపరచుకొని మన ఫోటోలను అసభ్యకరంగా మార్ఫింగ్ చేసి భయపెట్టి లోన్ అప్స్ లో డబ్బు గుంజుతున్నారని తెలిపారు. ఈ కారణంగాకొంతమంది వేధింపులకు భరించలేకఆత్మహత్యలకు పాల్పడుతున్నారని తెలియజేశారు. దయచేసి అందరూ కూడా ఆన్లైన్ యాప్స్ మరియు సైబర్ క్రైమ్ వాళ్లతో జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. అదేవిధంగా ట్రాఫిక్ రూల్స్ ని అందరూ పాటించాలని, హెల్మెట్ లేకుండా ఎవరు ప్రయాణించ వద్దని హెల్మెట్ అనేది మీ భద్రత కొరకే అని అలాగే త్రిబుల్ రైడ్, డ్రంక్ అండ్ డ్రైవ్ లు చేయరాదని ఒకవేళ అలా చేస్తే భారీ ఫైన్ లు వేయడం జరుగుతుందని హెచ్చరించారు.

అలాగే పిల్లలకు లైసెన్సు లేనిదే మోటార్ వాహనాలు ఇవ్వరాదని తెలిపారు. కార్యక్రమంలో అనకాపల్లి పట్టణసర్కిల్ ఇన్స్పెక్టర్ డి మోహన్ రావు పట్టణ ఎస్ఐ రామకృష్ణ ట్రాఫిక్ విభాగం ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

## కుండ పోత వర్షాలకు రోడ్లు జలమయం అనకాపల్లి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): మూడు రోజులుగా వర్షాలు కురుస్తుండడంతో పట్టణంలోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ముఖ్యంగా మంగళవారం తెల్లవారుజామున కురిసిన కుండ పోతవర్షం కారణంగా పట్టణంలోని తోటాడ రోడ్డు నూకాంబికఅమ్మవారి ఆర్చి సమీపంలో అనకాపల్లి విజయరామరాజుపేట రైల్వే అండర్ బ్రిడ్జి, అవకాండం ప్రాంతం కొప్పాక రోడ్డు జలమయమయ్యాయి. రోడ్లు జలమయం కావడంతో ఈ ప్రాంతంలో ప్రయాణించే ప్రయాణికులు ఇబ్బందులకు గురి అయ్యారు. రోడ్లు పై పెద్ద పెద్ద కంతలు ఏర్పడడంతో ప్రయాణికులు మరింత ఇబ్బంది గురయ్యారు. మంగళవారం కురిసిన వర్షానికి 25. 8 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైనట్టు వాతావరణ శాఖ తెలిపింది. మూడు రోజులు వర్షాల వల్ల ధాన్యం చెరకు పంటలకు ఎటువంటి నష్టం వాటిల్లదని, మొక్కజొన్న వంటి పంటల రైతుల జాగ్రత్త వహించాలని వ్యవసాయ అధికారులు శాస్త్రవేత్తలు తెలిపారు.

## జగనన్న స్పోర్ట్స్ క్లబ్ యాప్ డౌన్ లోడ్ చేసుకోండి




పాడేరు, (విశాఖ సమాచారమ్): క్రీడాకారులు, క్రీడలపై ఆసక్తి ఉన్నవారు జగనన్న క్రీడా క్లబ్ యాప్ ను డౌన్ లోడ్ చేసుకోవాలని, తద్వారా క్రీడా సదుపాయాలూ పొందాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ క్రీడాకారులకు పిలుపునిచ్చారు. మంగళవారం కలక్టరేట్ లో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఈ యాప్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్రీడాకారుల ప్రతిభను అందరికీ తెలియజేయటానికి ఈ యాప్ ను ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని, క్రీడాకారులు, ఈ యాప్ లో వారి క్రీడలకు సంబంధించిన సంక్షిప్త సమాచారం, వారి ప్రతిభలను అప్ లోడ్ చేయటం ద్వారా వారి గురించి అందరికీ తెలియటమే కాకుండా వారికి ప్రోత్సాహం లభిస్తుందని కలెక్టర్ వివరించారు. తద్వారా క్రీడాకారులకు ప్రభుత్వ ప్రోత్సాహాలు అందించటానికి వీలు కలుగుతుందని తెలిపారు. అదేవిధంగా ప్రతి గ్రామంలో జగనన్న స్పోర్ట్స్ క్లబ్బులు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

ఈ యాప్ ఆవిష్కరణ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ జే. శివ శ్రీనివాసు, జిల్లా క్రీడా ప్రాధికారక సంస్థ ఎ. జకన్మోహన రావు, పలువురు కోచ్ లు పాల్గొన్నారు.


**దక్షిణ మధ్య రైల్వే**

దక్షిణ మధ్య రైల్వే యొక్క టెండరు నోటీసులలోని వివరములు మా వెబ్‌సైట్: www.scr.indianrailways.gov.in నందు కూడా చూడవచ్చును.

**బహిరంగ ఈ-టెండరు నోటీస్ నెం. : డిఆర్ఎం/పనులు/ఎస్‌సి/132-144/2022/ ఓటి, తేది : 09-09-2022**

PUB/0798

భారత రాష్ట్రపతి తరపున దిగువ సంతకం చేసిన వారు దిగువ తెలిపిన పనుల కొరకు తేది : 06.10.2022 గం. 14.00 ల వరకు ఈ-టెండర్లు ఆహ్వానించుచున్నారు.

వ.నెం. : 01. ఈ-టెండరు నెం. 132_సిఓ_ఎస్‌సి_ 22_ఓటి. పని పేరు : వాడి- సికింద్రాబాద్ జంక్షన్- కాజీపేట జంక్షన్ సెక్షన్‌లు: సికింద్రాబాద్ కోచింగ్ డిపో వద్ద 4 పిట్‌లైన్లు నాన్ స్టాండర్డ్ నుండి స్టాండర్డ్ డిజైన్‌కు అప్‌గ్రేడ్ చేయుట. అంచనా. టెండరు విలువ రూలలో. 9,25,57,649/- ధరావత్తు (రూ.) 6,12,800/- పూర్తి చేయు కాలము నెలలలో : 12 నిర్వహణ కాలము నెలలలో : 36.

వ.నెం. : 02. ఈ-టెండరు నెం. 133_సిఆర్_ఎస్‌సి_ 22_ఓటి. పని పేరు : సికింద్రాబాద్ జంక్షన్- కాజీపేట జంక్షన్ సెక్షన్: ఎడిఇఎన్/ఎన్/కెజెడిజె సబ్ డివిజన్ యందు డిఎల్ఎస్ కోలనీలో తుప్పుపట్టిన పాతబడిపోయిన ఫైవ్‌లైన్ మరియు డ్రైనేజీ పైపులైన్లు, వాటర్ ట్యాంక్‌లకు మరమ్మత్తులు మరియు రీప్లేస్‌మెంట్. అంచనా. టెండరు విలువ రూలలో. 89,42,900/- ధరావత్తు (రూ.) 1,78,900/- పూర్తి చేయు కాలము నెలలలో : 12 నిర్వహణ కాలము నెలలలో : 06.

వ.నెం. : 03. ఈ-టెండరు నెం. 134_సిఆర్_ఎస్‌సి_22_ఓటి. పని పేరు : సనత్ నగర్: ఎస్ఎస్ఎఫ్ స్టీల్ సైడింగ్ మరియు ఎస్ఎస్‌జి వద్ద హమాలీ షెడ్లు నిర్మాణము. అంచనా. టెండరు విలువ రూలలో. 1,58,87,644/- ధరావత్తు (రూ.) 2,29,500/- పూర్తి చేయు కాలము నెలలలో : 09 నిర్వహణ కాలము నెలలలో : 36.

వ.నెం. : 04. ఈ-టెండరు నెం. 135_సిఆర్_ఎస్‌సి_22_ఓటి. పని పేరు : సనత్ నగర్ - సికింద్రాబాద్ జంక్షన్- కాజీపేట జంక్షన్ సెక్షన్‌లు : డిఇఎన్/సెంట్రల్/ఎస్‌సి సెక్షన్ యందు రఘునాథ పల్లి, గటికేసర్, హుస్సేన్ సాగర్ జంక్షన్ స్టేషన్ల వద్ద ట్రాక్ మెషిన్ సైడింగ్స్‌కు సంబంధించి పాత్‌వేలు మరియు అప్రోచ్ రోడ్లు ఏర్పాటు చేయుట. అంచనా. టెండరు విలువ రూలలో. 1,35,63,271/- ధరావత్తు (రూ.) 2,17,900/- పూర్తి చేయు కాలము నెలలలో : 12 నిర్వహణ కాలము నెలలలో : 06.

వ.నెం. : 05. ఈ-టెండరు నెం. 136_ఎన్_ఎస్‌సి_ 22_ఓటి. పని పేరు : బల్లార్ష జంక్షన్ - కాజీపేట జంక్షన్ సెక్షన్ : (i) 15.85 మొత్తం కి.మి. పొడవున టిఆర్ఆర్ (పి) ఎల్‌డబ్ల్యుఆర్ చేయుట. (ii) ఎనగ్జర్‌లో చూపినట్లుగా వివిధ ప్రదేశములలో మొత్తం 15.023 కి.మి. పొడవున పిఎస్‌సి స్లీపర్ ట్రాక్‌పై టిఎఫ్ఆర్ (ఆల్ ఫిట్టింగ్స్) చేయుట. (iii) మొత్తం 2.434 కిమి పొడవున రికూప్‌మెంట్ మరియు బ్యాలాస్ట్ కుషన్‌ను 25 సెంటీమీటర్లకు పొడిగిస్తూ బ్యాలాస్ట్ డీప్ స్క్రీనింగ్‌తో సహా సిటిఆర్ (ఎస్) చేయుట. (iv) మొత్తం 2.239 కి.మి. పొడవున టిఆర్ఆర్ (ఎస్) చేయుట. అంచనా. టెండరు విలువ రూలలో. 1,81,01,182/- ధరావత్తు (రూ.) 2,40,600/- పూర్తి చేయు కాలము నెలలలో : 12 నిర్వహణ కాలము నెలలలో : 45 రోజులు.

వ.నెం. : 06. ఈ-టెండరు నెం. 137_ఎన్_ఎస్‌సి_ 22_ఓటి. పని పేరు : బల్లార్ష జంక్షన్- కాజీపేట జంక్షన్ సెక్షన్‌లు : మాణిక్‌ఘర్- విర్రూర్ స్టేషన్ల నడుమ మూడవ లైన్ నిర్మాణం సందర్భంగా ప్రతిపాదిత స్వల్పకాలిక ట్రాక్ పనులు మరియు సేఫ్టీ సంబంధిత పనులు (గ్యాంగ్ టూల్ రూమ్స్) అంచనా. టెండరు విలువ రూలలో. 86,86,844/- ధరావత్తు (రూ.) 1,73,800/- పూర్తి చేయు కాలము నెలలలో : 09. నిర్వహణ కాలము నెలలలో : లేదు.

వ.నెం. : 07. ఈ-టెండరు నెం. 138_ఎన్_ఎస్‌సి_ 22_ఓటి. పని పేరు : బల్లార్ష జంక్షన్- కాజీపేట జంక్షన్ సెక్షన్ : మాణిక్‌ఘర్- విరూర్ స్టేషన్ల నడుమ మూడవ లైను నిర్మాణం సందర్భంగా ప్రతిపాదిత ట్రాక్ పనులు మరియు సేఫ్టీ సంబంధిత పనులు (ట్రాక్ వర్క్) అంచనా. టెండరు విలువ రూలలో. 2,25,86,001/- ధరావత్తు (రూ.) 2,63,000/- పూర్తి చేయు కాలము నెలలలో : 09. నిర్వహణ కాలము నెలలలో : లేదు.

వ.నెం. : 08. ఈ-టెండరు నెం. 139_ఎస్_ఎస్‌సి_ 22_ఓటి. పని పేరు : కాజీపేట జంక్షన్ - కొండపల్లి & మోటుమర్రి- జగ్గయ్యపేట టౌన్ సెక్షన్‌లు : ఎస్‌డబ్ల్యు 1) మొత్తం 1.956 కి.మి. పొడవున టిఆర్ఆర్ (పి) చేయుట. ఎస్‌డబ్ల్యు 2) వివిధ ప్రదేశముల మొత్తం 44.538 కి.మి.ల కు బిసిఎం ద్వారా డీప్ స్క్రీనింగ్‌తో టిబిఆర్ చేయుట. ఎస్‌డబ్ల్యు 3) కాజీపేట్ జంక్షన్- కొండపల్లి & డోర్నకల్ జంక్షన్- మణుగూరు సెక్షన్లు : టిటిఆర్ఆర్ (టిడబ్ల్యుఎస్) ఆఫ్ 52/60 కేజీ స్విచ్‌లు, రన్నింగ్ లైన్లలో ఈడబ్ల్యు 60 కేజీ థిక్ వెబ్ స్విచ్‌లు 5 సెట్లు (1 ఇన్ 12-5 సెట్లు) చేయుట. టిటిఆర్ఆర్ (డబ్ల్యుసిఎంఎస్‌సి) ఆఫ్ క్రాసింగ్స్ రన్నింగ్ లైన్లలో కొత్త వెల్డబుల్ సిఎంఎస్ క్రాసింగ్‌లతో : 5 సెట్లు (1 ఇన్ 12-5 సెట్లు). టిటిఆర్ఆర్ (సిఎస్ ఆఫ్ ఎగ్జిస్టింగ్ 52/60 కేజీ స్విచ్‌లు, లీడ్ రైల్స్ మరియు రన్నింగ్ లైన్లలో క్రాసింగ్‌లను కొత్త 60 కేజీ కర్వ్ స్విచ్‌లు-7 సెట్లు (1 ఇన్ 12-7 సెట్లు) చేయుట. టిటిఆర్ఆర్ (సిఎస్+సిఎంఎస్‌సి) ఆఫ్ ఎగ్జిస్టింగ్ 52/60 కేజీ స్విచ్‌లు, లీడ్ రైల్స్ మరియు రన్నింగ్ లైన్లలో క్రాసింగ్‌లు కొత్త 60 కేజీ కర్వ్ స్విచ్‌లు సిఎంఎస్ క్రాసింగ్‌లతో :- 12 సెట్లు (1 ఇన్ 8.5-3 సెట్లు, 1 ఇన్ 12-9 సెట్లు) చేయుట.. టిటిఆర్ఆర్ (సిఎంఎస్‌సి ఆఫ్ క్రాసింగ్స్ ఇన్ రన్నింగ్ లైన్స్ విత్ న్యూ సిఎంఎస్ క్రాసింగ్స్ :- 3 సెట్లు (1 ఇన్ 8.5-3 సెట్లు) చేయుట. ఎస్‌డబ్ల్యు 4) ఎస్ఇజేలు : త్రు రెన్యువల్ ఆఫ్ ఎస్ఇజే- 62 సెట్లు (52 కేజీ- 8 నెం.లు, 60 కేజీ- 54 నెం.లు). జిజెలు : త్రు రెన్యువల్ ఆఫ్ గ్లూడ్ జాయింట్స్- 247 నెం.లు (60 కేజీ- 247 నెంబర్లు. అంచనా. టెండరు విలువ రూలలో. 3,32,32,106/- ధరావత్తు (రూ.) 3,16,200/- పూర్తి చేయు కాలము నెలలలో : 12. నిర్వహణ కాలము నెలలలో : 45 రోజులు

వ.నెం. : 09. ఈ-టెండరు నెం. 140_ఎస్_ఎస్‌సి_ 22_ఓటి. పని పేరు : కాజీపేట జంక్షన్- కొండపల్లి సెక్షన్: సీనియర్ డిఇఎన్/సౌత్/ఎస్‌సి సెక్షన్ యందు అప్‌లైన్‌పై 5.10 కిమి పొడవున కిమి 556 నుండి 561 నడుమ బ్లాంకెటింగ్ మెటీరియల్‌తో సహా జిఐపి టెక్స్‌టైల్‌తో త్రు ఫార్మేషన్ ట్రీట్‌మెంట్ చేయుట. అంచనా. టెండరు విలువ రూలలో. 5,34,53,625/- ధరావత్తు (రూ.) 4,17,300/- పూర్తి చేయు కాలము నెలలలో : 06. నిర్వహణ కాలము నెలలలో : 3 నెలలు లేదా ఒక మాన్‌సూన్ సీజన్

వ.నెం. : 10. ఈ-టెండరు నెం. 141_డబ్ల్యు_ఎస్‌సి_22_ఓటి. పని పేరు: ఎస్‌డబ్ల్యు 1) సికింద్రాబాద్ జంక్షన్- వాడి & వికారాబాద్ జంక్షన్- పర్లి వైజ్‌నాథ్ సెక్షన్‌లు : టిటిఆర్ఆర్ (టిడబ్ల్యుఎస్) కొత్త 60 కేజీ థిక్ వెబ్ స్విచ్‌లతో - 3 సెట్లు, టిటిఆర్ఆర్ (డబ్ల్యుసి ఎంఎస్‌సి) కొత్త వెల్డబుల్ సిఎంఎస్ క్రాసింగ్‌లతో- ఒక సెట్టు, టిటిఆర్ఆర్ (సిఎస్+సిఎంఎస్‌సి) కొత్త 60 కేజీ కర్వ్ స్విచ్‌లు సిఎంఎస్ క్రాసింగ్‌లతో- ఒక సెట్టు, టిటిఆర్ఆర్ (సిఎంఎస్‌సి) కొత్త సిఎంఎస్ క్రాసింగ్‌లతో- 2 సెట్లు, త్రు రెన్యువల్ ఆఫ్ ఎస్ఇజేలు- 11 సెట్లు, త్రు రెన్యువల్ గ్లూడ్ జాయింట్లు- 156 నెంబర్లు చేయుట. ఎస్‌డబ్ల్యు 2) సికింద్రాబాద్ జంక్షన్- వాడి & వికారాబాద్ జంక్షన్- పర్లి వైజ్‌నాథ్ సెక్షన్‌లు : ధారూర్, గుల్లగూడ, జహీరాబాద్, ఉద్గీర్ స్టేషన్ల వద్ద పిఎస్‌సి (ఎస్‌హెచ్) 1540 డెన్సిటీ స్లీపర్లపై ట్రాక్ మెషిన్ సైడింగ్ 52 కేజీ/90 యూటీఎస్ (ఎస్‌హెచ్) రైల్స్‌తో చేయుట. అంచనా. టెండరు విలువ రూలలో. 97,62,459/- ధరావత్తు (రూ.) 1,95,300/- పూర్తి చేయు కాలము నెలలలో : 06. నిర్వహణ కాలము నెలలలో : 45 రోజులు

వ.నెం. : 11. ఈ-టెండరు నెం. 142_డబ్ల్యు_ఎస్‌సి_22_ఓటి. పని పేరు: సికింద్రాబాద్ జంక్షన్- వాడి & వికారాబాద్ జంక్షన్- పర్లి వైజ్‌నాథ్ సెక్షన్‌లు : ధారూర్, గుల్లగూడ, జహీరాబాద్, ఉద్గీర్ స్టేషన్ల వద్ద ట్రాక్ మెషిన్ సైడింగ్‌కు సంబంధించి ఎర్త్‌వర్క్ (ఫార్మేషన్) మరియు పాత్‌వే & అప్రోచ్ రోడ్డు నిర్మాణము. అంచనా. టెండరు విలువ రూలలో. 2,94,35,478/- ధరావత్తు (రూ.) 2,97,200/- పూర్తి చేయు కాలము నెలలలో : 06. నిర్వహణ కాలము నెలలలో : 03.

వ.నెం. : 12. ఈ-టెండరు నెం. 143_డబ్ల్యు_ఎస్‌సి_22_ఓటి. పని పేరు: వికారాబాద్ జంక్షన్- పర్లి వైజ్‌నాథ్ సెక్షన్ : వికారాబాద్ మరియు సదాశివ పేట రోడ్డు స్టేషన్ల నడుమ 3X6.00X3.00 ఎం ప్రీ క్యాస్ట్ సెగ్మెంట్ ఆర్‌సిసి బాక్సుతో వికారాబాద్ జంక్షన్ వద్ద ప్రతిపాదిత అదనపు వెంట్ వె నిర్మాణము. మరియు కి.మి. 8/7-8 వద్ద పర్లి వైద్యనాథ్ స్టేషన్ వద్ద ఓపెన్ కట్ విధానంలో ప్రస్తుతం గల వంతెన నెం. 14 (ఎస్/ఎల్) వద్ద 3X6.10 ఎం పిఎస్‌సి స్లాబ్‌లతో ఓపెన్ కట్ విధానంలో ఆర్‌సిసి బాక్స్‌తో 2X6.00X3.00ఎం ప్రీ క్యాస్ట్ సెగ్మెంట్ చేయుట. అంచనా. టెండరు విలువ రూలలో. 2,55,81,058/- ధరావత్తు (రూ.) 2,78,000/- పూర్తి చేయు కాలము నెలలలో : 12. నిర్వహణ కాలము నెలలలో : 36.

వ.నెం. : 13. ఈ-టెండరు నెం. 144_డబ్ల్యు_ఎస్‌సి_22_ఓటి. పని పేరు : వికారాబాద్ జంక్షన్- పర్లి వైజ్‌నాథ్ సెక్షన్ : ఉద్గీర్ స్టేషన్ వద్ద లోడింగ్ మరియు అన్‌లోడింగ్ గూడ్స్ ప్లాట్‌ఫారం పొడిగించుట. అంచనా. టెండరు విలువ రూలలో. 34,76,653/- ధరావత్తు (రూ.) 69,600/- పూర్తి చేయు కాలము నెలలలో : 06. నిర్వహణ కాలము నెలలలో : 36.

1. ఔత్సాహిక టెండరు దారులు ఈ-టెండరింగ్‌లో మాత్రమే పాల్గొనవలెను మరియు మ్యాన్యువల్ ఆఫర్లు పరిగణించబడవు.
2. ఔత్సాహిక టెండరుదారులందరూ ధరావత్తు సొమ్మును ఆన్‌లైన్ చెల్లింపు విధానంలో మాత్రమే జమచేయవలసిందిగా కోరడమైనది.
3. ఎటువంటి కారణము చూపకయే పై టెండరును రద్దు చేసుకొను అధికారము రైల్వే పొందుపరచుకొని యున్నది.
4. ఔత్సాహిక టెండరుదారులందరూ జిఎస్‌టిఐఎన్ గుర్తింపును పొంది తమ ఆఫర్‌తో బాటుగా సమర్పించవలసిందిగా కోరడమైనది.

A1084 ఎస్ఆర్.డిఇఎన్/కో-ఆర్డినేషన్ సికింద్రాబాద్.

టెండరు షరతులు/వివరాలు/ నిబంధనలు, మరియు టెండరు డాక్యుమెంట్లు డౌన్‌లోడింగ్ కొరకు వెబ్‌సైట్ "http//www.ireps.gov.in" లేదా www.scr.indianrailways.gov.in ను సందర్శించండి.


## ఫార్మా పరిశ్రమలో ఉపయోగించే ఐపీఏకు (ఐసో ప్రొపైల్ ఆల్కహాల్) భారత ఫార్మాకోపియా (ఐపీ) సర్టిఫికేషన్ తప్పనిసరి చేయాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): చౌకగా దిగుమతి చేసుకున్న ఐపీఏ, యూవీ పరీక్ష, అసంతృప్త హైడ్రోకార్బన్‌ల గుర్తింపు, వేగంగా కర్బనీకరించదగిన పదార్థం వంటి ఫార్మాకోపియా ప్రమాణాలలో పొందుపరచబడిన వివిధ క్లిష్టమైన పరామీటర్లు అందుకోవడంలో విఫలమైందని భారత ఐపీఏ తయారీదారులు ఆరోపించారు. అటువంటి సబ్-స్టాండర్డ్ నాన్-ఫార్మా గ్రేడ్ ఐపీఏ ఉపయోగం మిలియన్ల మంది భారతీయ వినియోగదారులను తీవ్రమైన ఆరోగ్య ప్రమాదాలకు గురిచేసే ఔషధ నాణ్యతను ప్రతికూలంగా ప్రభావితం చేస్తుందని పేర్కొన్నారు. ఇది దేశ ఫార్మా పరిశ్రమ ప్రతిష్టను దెబ్బతీస్తోందన్నారు. ఐపీఏ, సాధారణంగా ఐసోప్రొపనాల్ అని పిలుస్తారన్నారు. ఇది రంగులేని, బలమైన వాసనతో మండే ద్రవం. ఇది అనేక రకాల పారిశ్రామిక, గృహ రసాయనాల తయారీలో ఉపయోగించబడుతుంది. ఫార్మా తయారీ ప్రక్రియలో కీలకమైన బల్క్ డ్రగ్స్, డ్రగ్ ఫార్ములేషన్‌ల ఉత్పత్తిలో ప్రధానంగా ఉపయోగించబడుతుంది. ఇది హ్యాండ్ శానిటైజర్లు, యాంటిసెప్టిక్స్, క్రిమిసంహారకాలు వంటి ఉత్పత్తులలో సాధారణ పదార్థంగా కూడా ఉపయోగించబడుతుంది. 2021 ఫినానిషియల్ సంవత్సరంలో మొత్తం భారతదేశ ఐపీఏ డిమాండ్ 240,000 మెట్రిక్ టన్నులులో దాదాపు 170,000 మెట్రిక్ టన్నులు భారతీయ ఔషధ రంగం వినియోగిస్తుంది. ఫార్మా పరిశ్రమ వినియోగించే 170,000 మెట్రిక్ టన్నులు ఐపీఏలో, కేవలం 12 శాతం మాత్రమే భారతీయ ఫార్మా గ్రేడ్, ఇతర ఫార్మకోపియా ప్రమాణాలకు అనుగుణంగా ఉంది. మిగిలినవి నాన్ ఫార్మా గ్రేడ్.

# ఆర్.ఎం.పి మహా సభ గోడ పత్రికను ఆవిష్కరించిన ఎంపి..డాక్టర్ బి.వి.సత్యవతి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** సామాజిక గ్రామీణ వైద్యుల సంఘం మహా సభ సెప్టెంబర్ 27 న విశాఖ ఋషి కొండ వద్ద జరుగునున్న సందర్భంగా మహా సభ గోడ పత్రిక ను అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బి.వి.సత్యవతి ఇక్కడ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపి డాక్టర్ సత్యవతి మాట్లాడుతూ పేద ప్రజలకు,మారుమూల గ్రామాల్లోను వైద్య పరంగా ప్రథమ చికిత్స మీ వలన అందుతుంది అని తెలిపారు. మీ సేవలు మరింత ఉపయోగ పడే దిశగా, 2012 లోనే స్వర్గీయ ,దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్య మంత్రి గా పేర మేడిక్స్ శిక్షణ ఎన్టీఆర్ వైద్యాలయంలో జరిగింది అని తెలిపారు.ఆ విధంగా నాకు అవకాశం వున్నంత మేరకు ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళి ప్రభుత్వం నుండి తగు సహకారం లభించే విధంగా కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు.సామాజిక గ్రామీణ వైద్యుల వ్యవస్థాపక అధ్యక్షులు జంగం జోషి ముందుగా సంఘం తరుపున ఎంపి సత్యవతిని ముఖ్య అతిథిగా మహా సభ కు ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో పట్టణ సామాజిక గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షులు ఆడారి రమణ,ఉపాధ్యక్షులు వీర భద్ర రావు,కార్యదర్శి అలక రాజు,రమేష్, మావూరు సత్యన్నారాయణ,కృష్ణ , సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించండి



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** గిరిజన గ్రామాల్లో విద్యుత్తు సమస్యలను త్వరిత గతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ ఆదేశించారు . పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మితో కలిసి కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో ఎపి జెన్ కో , ఎపి ట్రాన్స్కో అధికారులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జి.కె. వీధి మండలంలోని గిరిజన గ్రామాలకు జెన్కో నుండి విద్యుత్తు సరఫరా చేయడానికి జెన్కో అధికారులతో చర్చించారు . విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడి నప్పుడు వెంటనే పరిష్కరించడానికి సప్ప ర్లలో అదనపు సిబ్బందిని , సామగ్రిని ఏర్పా టు చేయాలని ఎపి ట్రాన్స్కో అధికా రులకు సూచించారు. మంజూరైన పోస్టులు ఎన్ని, ఎంత మంది విధుల్లో ఉన్నారు. అదనంగా ఎంత మంది సిబ్బంది అవసరమవుతారని అధికారు లను అడిగి తెలుసుకున్నారు . సప్పర్లలో నలుగురు సిబ్బందిని నియమిస్తే సమస్యలను అధిగమించ వచ్చని ట్రాన్స్కో అధికారులు వివరించారు . అదనపు సిబ్బంది నియమించడానికి ట్రాన్స్కో సి ఎం డితో మాట్లాడతా మన్నారు . విద్యుత్తులేని గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించడానికి అవసరమైన ప్రతిపాదనలను రూపొందిం చాలన్నారు . పత్రికా ప్రకటన పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గుమ్మరేవులు , దుప్పుల వాడ, ధారకొండ గ్రామాలకు వర్షాకా లంలో విద్యుత్తు అంతరాయం ఏర్పడితే విద్యుత్తు పునరుద్ధరణకు రెండు మూడు రోజులు పడుతుందని కలెక్టర్ దృష్టికి తీసుకుని వచ్చారు . విద్యుత్ లేకపోతే తాగునీటికి సైతం ఇబ్బందులు పడుతున్నారన్నారు . పక్కనే ఎపి జెన్కో విద్యుత్తు సంస్థనుండి విద్యుత్తు సరఫరా చేయడానికి అధికారులు ఆలోచన చేయాలన్నారు . బోయవీధి , దేగల పాలెం గ్రామాలకు గ్రిడ్ విద్యుత్తు సదుపాయం కల్పించాలన్నారు . పాడేరు మండలంలోని కించూరు , ఒంటి వీధులు , గొడ్లపాడు , గడ్డిబంద గ్రామాలలో విద్యుత్తు స్థంబాలకు బదులు కర్రలను వినియోగిస్తున్నారని త్వరితగతిన స్థంబాలు ఏర్పాటు చేయాలని సూచించారు . ఈ సమావేశంలో ఎపి ట్రాన్స్కో ఇ ఇ కె . మల్లిఖార్జునరావు , చింతపల్లి ఎ ఇ ఎం . వి.రమణ , జెన్ కో డి . ఇ లక్ష్మి నారాయణ , సివిల్ వర్కుల ఇఇ జాకీర్ హుస్సేన్ , ఎఇ , కిరణ్ కుమార్ , ధార కొండ సర్పంచ్ ఎన్ . రాజు , దుప్పులవాడ సర్పంచ్ కె . కుమారి , గుమ్మరేవుల సర్పంచ్ ఎం . కమలమ్మ , పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

# నెరవేరిన మధ్యతరగతి ప్రజల కల



**విజయనగరం:** మధ్యతరగతి ప్రజల చిరకాల స్వప్నం సాకారమయ్యింది. ఇళ్ల స్థలాల కోసం ఏళ్లతరబడి వేచి చూస్తున్న వారి ఆశను రాష్ట్రప్రభుత్వం నెరవేర్చింది. అతితక్కువ ధరకే అత్యంత విలువైన ఇంటి స్థలాలు వారి సొంతమయ్యాయి. జగనన్న స్మార్ట్ టౌన్ షిప్స్ లో ఎంఐజి ప్లాట్లను, కంప్యూటర్ లాటరీ విధానంలో లబ్దిదారులకు ప్లాట్ నంబర్లను కేటాయించారు. విశాఖపట్నం మహాప్రాంత అభివృద్ధి సంస్థ (విఎంఆర్‌డిఏ) ఆధ్వర్యంలో, కలెక్టరేట్ ఆడిటోరియంలో మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో 133 మందికి ఎంఐజి ఇళ్ల స్థలాల కేటాయింపు పత్రాలను అందజేశారు.

జగనన్న స్మార్ట్ టౌన్ షిప్ కార్యక్రమం క్రింద నెల్లిమర్ల నియోజకవర్గానికి సంబంధించి రఘుమండ గ్రామం వద్ద 287 ప్లాట్లను, గజపతినగరం నియోజకవర్గానికి సంబంధించి జియ్యన్నవలస వద్ద 152, మొత్తం 439 ప్లాట్లతో రెండు లే అవుట్లను విఎంఆర్‌డిఏ రూపొందించింది. ప్లాటు విస్తీర్ణం 240 చదరపు గజాలు, 200 చదరపు గజాలు, 150 చదరపు గజాల విస్తీర్ణంలో 3 విభాగాలుగా ప్లాట్లను రూపొందించారు. రఘుమండ లేఅవుట్‌లోని స్థలాల కోసం 264 మంది, జియ్యన్నవలస లేఅవుట్ స్థలాల కోసం 113 మంది దరఖాస్తు చేసుకున్నారు. రఘుమండ లేఅవుట్‌లో చదరపు గజం ధర రూ.6,500, జియ్యన్నవలస లేఅవుట్‌లో ధర రూ.7,500 గా విఎంఆర్‌డిఏ నిర్ణయించింది. ఈ స్థలాలకు ధరఖాస్తు చేసుకొని, ముందుగా 10 శాతం ధరను చెల్లించిన 145 మందిలో, దరఖాస్తుల పరిశీలన అనంతరం 133 మందిని అర్హులుగా గుర్తించారు. వీరికి అత్యంత పారదర్శకంగా, లబ్దదారుల సమక్షంలో కంప్యూటర్ లాటరీ ద్వారా ప్లాట్లను కేటాయించారు. కేటగిరీల వారీగా, ముందుగా ప్రభుత్వ ఉద్యోగులకు, తరువాత పింఛనర్లకు, ఆ తరువాత సాధారణ పౌరులకు లాటరీ నిర్వహించి, ప్లాట్లను కేటాయించారు. రఘుమండ స్మార్ట్ టౌన్‌షిప్ లో 98 మంది, జియ్యన్నవలస స్మార్ట్ టౌన్ షిప్లో 35 మంది ప్లాట్లను పొందారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మొత్తం స్థలాల్లో 10 శాతం ప్రభుత్వ ఉద్యోగులకు, 5 శాతం విశ్రాంత ఉద్యోగులకు కేటాయించారు. ప్రభుత్వ ఉద్యోగులకు ప్లాట్ ధరలో 20 శాతం రాయితీ ఇవ్వనున్నారు. ప్లాటు మొత్తం ఒకేసారి చెల్లించినవారికి 5 శాతం రాయితీ ఇవ్వనున్నారు. రఘుమండ లేఅవుట్‌లో ప్రభుత్వ ఉద్యోగుల విభాగంలో మొదటి 240 చదరపు గజాల స్థలాన్ని(ప్లాటు నెంబరు 230) కర్రి సూరిబాబు, పెన్షనర్ల విభాగంలో కెసిహెచ్ శివప్రసాదరావు (ప్లాటు నెంబరు 137) లాటరీ ద్వారా గెలుపొందారు. లాటరీలో ప్లాటు నంబర్లు కేటాయించబడ్డ మొదటి నలుగురు లబ్దిదారులకు, జెడ్‌పి ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, విఎంఆర్‌డిఏ ఛైర్‌పర్సన్ ఎ. విజయనిర్మల, జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి, కేటాయింపు పత్రాలను అందజేశారు.

ఈ సందర్భంగా జెడ్‌పి ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి మధ్యతరగతి ప్రజల కలను నెరవేర్చారని అన్నారు. ప్రతీ ఒక్కరికీ సొంత ఇల్లు ఉండాలన్నది ముఖ్యమంత్ర లక్ష్యమన్నారు. రాష్ట్రంలో సుమారు 30 లక్షల మంది పేదలకు ఉచితంగా ఇంటి స్థలాలను కేటాయించిన ఘనత ముఖ్యమంత్రికే దక్కిందన్నారు. చిరుద్యోగులు, మధ్య తరగతి ప్రజలకు కూడా జగనన్న స్మార్ట్ టౌన్ షిప్ కార్యక్రమం క్రింద, అతి తక్కవ ధరకే అన్ని వసతులతో ఇళ్ల స్థలాలను అందజేయడం జరుగుతోందని చెప్పారు. ఈ అవకాశాన్ని మధ్యతరగతి ప్రజలు సద్వినియోగం చేసుకొని, ముఖ్యమంత్రి కలను నెరవేర్చాలని ఛైర్మన్ కోరారు.

జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి మాట్లాడుతూ, జగనన్న స్మార్ట్ టౌన్ షిప్ కార్యక్రమం క్రింద రాష్ట్రంలోనే తొలి లేఅవుట్‌ను జిల్లాలో రూపొందించి, లబ్దిదారులకు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారుల చేతుల్లో ఎంతోమంది సామాన్య ప్రజలు మోసపోతున్న సంఘటనలు తరచూ తమ దృష్టికి వస్తున్నాయని అన్నారు. చిరుద్యోగులు, సామాన్యులు ఎంతో కష్టపడి కూడబెట్టుకున్న తమ కష్టార్జితాన్ని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విఎంఆర్‌డిఏ ఆధ్వర్యంలో ఎటువంటి వివాదాలు లేని, అన్ని వసతులతో కూడిన ఇళ్ల స్థలాన్ని, తక్కువ ధరకే లబ్దిదారులకు అందజేయడం జరుగుతోందని చెప్పారు. ప్రజల డిమాండ్‌ను బట్టి ఇంకా పలు చోట్ల జగనన్న స్మార్ట్ టౌన్ షిప్స్ రూపొందించేందుకు సిద్దంగా ఉన్నామని చెప్పారు. శృంగవరపుకోట నియోజకవర్గం విశాఖ సిటీకి దగ్గరగా ఉండటం వల్ల, అక్కడ హెచ్‌ఐజి ప్లాట్లు వేసే అవకాశాన్ని కల్పించాలని కలెక్టర్ సూచించారు.

విఎంఆర్‌డిఏ ఛైర్‌పర్సన్ విజయనిర్మల మాట్లాడుతూ, ఏడాదిలోగా లేఅవుట్లను అభివృద్ది చేసి, లబ్దిదారులకు అందజేయడం జరుగుతుందని చెప్పారు. విఎంఆర్‌డిఏ అంటేనే నమ్మకానికి మారుపేరు అని, అన్ని మౌలిక వసతులతో లేఅవుట్లను రూపొందిస్తుందని చెప్పారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అందుబాటులోనే తక్కువ ధరకు తాము లబ్దిదారులకు ఇళ్ల స్థలాలను అందిస్తున్నట్లు తెలిపారు. ఆర్థికంగా వెనుకబడ్డవారికి, చిరుద్యోగులకు, మధ్యతరగతి ప్రజలకు, విశ్రాంత ఉద్యోగులకు ఇదొక సువర్ణావకశామని పేర్కొన్నారు.

కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, డిఆర్ఓ ఎం.గణపతిరావు, స్పెషల్ డిప్యుటీ కలెక్టర్ సూర్యనారాయణ, సియుపి ప్రభాకర్, డిటిసిపి అడిషనల్ డైరెక్టర్ సునీత, విఎంఆర్‌డిఏ ఇతర అధికారులు, సిబ్బంది, డెంకాడ, బొండపల్లి తాశీల్దార్లు ఆదిలక్ష్మి, మిశ్రా తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి అసైన్డ్ భూముల స్కాం: 5 మంది అరెస్ట్





అమరావతి: మూడు రాజధానుల ప్రతిపాదనలను వ్యతిరేకిస్తూ అమరావతి ప్రాంత రైతులు రెండోదశ ఉద్యమానికి శ్రీకారం చుట్టిన వేళ.. అమరావతి నుంచి శ్రీకాకుళం జిల్లా అరసవల్లి వరకు పాదయాత్రగా తరలి వెళ్లిన ప్రస్తుత పరిస్థితుల్లో ఏపీ ప్రభుత్వం తన వ్యూహాన్ని మార్చింది. అమరావతిలో అసైన్డ్ భూముల కుంభకోణానికి పాల్పడిన వారిని అరెస్ట్ చేస్తోంది. ఈ కేసులో ఇప్పటివరకు అయిదుమందిని అరెస్ట్ చేశారు సీఐడీ అధికారులు.

60 రోజుల పాటు.. మూడు రాజధానులను వ్యతిరేకిస్తూ చేపట్టిన ఉద్యమానికి 1,000 రోజులు పూర్తయిన సందర్భంగా ఈ మహా పాదయాత్రను ఆ ప్రాంత రైతులు చేపట్టారు. మొత్తం 60 రోజుల పాటు 630 కిలోమీటర్ల మేర కొనసాగుతుంది. అమరావతి పరిరక్షణ సమితి దీన్ని నిర్వహిస్తోంది. మూడు రాజధానులను బలంగా వ్యతిరేకిస్తోన్న తెలుగుదేశం, భారతీయ జనత పార్టీ, జనసేన, వామపక్ష నాయకులు ఈ పాదయాత్రకు మద్దతు ప్రకటించారు.

అరెస్టుల పర్వం.. పాదయాత్ర ఆరంభమైన రెండో రోజే అవినీతి నిరోధక విభాగం అధికారులు అరెస్టుల పర్వానికి తెర తీశారు. అమరావతి అసైన్డ్ భూముల కుంభకోణానికి పాల్పడిన వారిలో ఇప్పటివరకు అయిదుమందిని అరెస్ట్ చేశారు. విజయవాడకు చెందిన రామకృష్ణ హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ ఉద్యోగులు కొల్లి శివరాం, గట్టెం వెంకటేష్, విశాఖపట్నం ఎంవీపీ కాలనీ, పీ అండ్ టీ కాలనీ, కిర్లంపూడి లేఅవుట్‌కు చెందిన చిక్కాల విజయ సారథి, బడే ఆంజనేయులు, కొట్టి కృష్ణ దొరబాబును అరెస్ట్ చేసినట్లు అధికారులు వెల్లడించారు.

ప్రధాన నిందితుడిగా ఈ అసైన్డ్ భూముల కుంభకోణంలో ప్రధాన నిందితుడిగా మున్సిపల్ శాఖ మాజీ మంత్రి పొంగూరు నారాయణ పేరును చేర్చారు. గుంటూరు జిల్లా దుగ్గిరాలకు చెందిన యలమాటి ప్రసాద్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ కేసులో దర్యాప్తు సాగించినట్లు తెలిపారు. అమరావతి రాజధాని నిర్మాణం కోసం అక్రమంగా 1,100 ఎకరాల భూమిని సమీకరించారని పేర్కొన్నారు. ఈ కేసులో 169.27 ఎకరాల భూమి నిబంధనలకు విరుద్ధంగా లావాదేవీలను నిర్వహించినట్లు గుర్తించారు ఏసీబీ అధికారులు.

90 ఎకరాలు కొనుగోలు.. మాజీ మంత్రి నారాయణ సమీప బంధువులు ధూళిపాళ్ల వెంకట శివ పానకాల రావు, ఆయన భార్య పద్మావతి, కోడళ్లు డీ సృజన, లక్ష్మిశెట్టి సుజాత, లక్ష్మిశెట్టి సూర్య నారాయణ, అంబటి సీతారాము, లక్కాకుల హరిబాబు, లక్కాకుల పద్మావతి, చిక్కాల విజయ సారథి, పరుచూరి వెంకయ్య భాస్కర్ రావు, పరుచూరి వీ ప్రభాకర్ రావు, కొండయ్య బాలసుబ్రహ్మణ్యం, ఆయన భార్య కొండయ్య విజయ, కొండయ్య వెంకటేష్ 89.80 ఎకరాల భూమిని కొనుగోలు చేసినట్లు గుర్తించారు.

వేర్వేరు సర్వే నెంబర్లల్లో అనంతవరం, కృష్ణయ్యపాలెం, కురగల్లు, లింగాయపాలెం, మందడం, నెక్కల్లు, నవులూరు, రాయపూడి, తుళ్లూరు, ఉద్దండరాయునిపాలెం, వెంకటపాలెం గ్రామాల్లో వేర్వేరు సర్వేల్లో గల భూమిని వారు కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఇండియన్ రిజిస్ట్రేషన్ యాక్ట్-1908లోని సెక్షన్ 22-ఏ ప్రకారం ఈ భూములను కొనుగోలు చేయడం నిషిద్ధమని వివరించారు.

రూ.15 కోట్లు.. మొత్తంగా వారి పేర్ల మీద 84 సేల్ డీడ్స్ ఉన్నాయని, యాగంటి శ్రీకాంత్, కొల్లి శివరాం, గుమ్మడి సురేష్ పేర్ల మీద జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ ఉన్నట్లు మంగళగిరి సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్‌లో డాక్యుమెంట్లను సబ్మిట్ చేశారని అధికారులు చెప్పారు. పీ నారాయణ, ఆయన కుటుంబ సభ్యులకు చెందిన రామకృష్ణ హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా ఈ డీల్ వెనుక మొత్తంగా 15 కోట్ల రూపాయలు చేతులు మారినట్లు గుర్తించారు అధికారులు. ఎస్సీ/ఎస్టీ/బీసీ రైతుల వద్ద నుంచి అతి తక్కువ ధరకు ఈ భూములను కొనుగోలు చేశారని అన్నారు.

# కనకదుర్గమ్మ ఆలయ ఉత్సవ కమిటీ అధ్యక్షునిగా సన్యాసినాయుడు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలోని గవరపాలెంశతకం పట్టు శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయం నూతన ఉత్సవ కమిటీ చైర్మన్ గా ఎన్టీఆర్ మార్కెట్ బెల్లం వర్తకులు కర్రి సన్యాసినాయుడి ని ఆలయ కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆయనతో పాటు 9 మంది కార్యవర్గ సభ్యులు ను కూడా ఎన్నుకున్నారు. త్వరలోనే జిల్లా ఖో ఖో అసోసియేషన్ అధ్యక్షుడు దాడి జయవీర్ ముఖ్యఅతిథిగా పాల్గొనే కార్యక్రమంలో నూతన కమిటీ ప్రమాణ స్వీకారం జరుగుతుందని ఆలయ వ్యవస్థాప కులు పి వి రమణ. ఆలయ నిర్వాహ కులు కాండ్రేగుల నాయుడు తెలియజేశారు.


## మోహన వెంకట రెస్ట్ హోమ్స్ (రి)

**ప్రశాంతినగర్, తిరుపతి: ఫోన్ : 9393932718**

మీరు ప్రతీఏటా తిరుపతి-తిరుమల పుణ్యక్షేత్రంలోని శ్రీవేంకటేశ్వర, పద్మావతి అమ్మవార్ల దర్శనం ఇష్టంగా చేసుకుంటూ ఉంటారు. రోజు రోజుకు పెరుగుతున్న భక్తుల కారణంగా ఇప్పుడు తిరుపతిలో గాని, తిరుమలలో గాని వసతి చాలా కష్టమవుతోంది.

ఇలాంటి సమస్యకు పరిష్కారంగా తిరుపతిలో (బస్‌స్టాండ్ రైల్వేస్టేషన్‌లకు కేవలం 8.5 కి.మి. దూరంలో) ప్రకృతి వనరులతో 14 ఎకరాల స్థలంలో ప్రశాంతినగర్ నిర్మాణంలో ఉంది.

అనేక అధునాతన సౌకర్యాలతో సుమారు 500 స్టూడియో అపార్ట్‌మెంట్లు మీకు అందుబాటులోకి వస్తున్నాయి. ఇప్పటికే 40 అపార్ట్‌మెంట్లతో ఒక బ్లాక్ సిద్ధంగా ఉంది. 24x7 రవాణాసౌకర్యం కూడా యాజమాన్యం కల్పించింది.

సంవత్సరానికి 5 రోజులు ఈ సుఖప్రదమైన ఆవాసం పొందడానికి మీకు ఇప్పుడు చక్కని అవకాశం లభిస్తోంది. కేవలం ఒక లక్షరూపాయలు (+ 18శాతం జీఎస్టీ చెల్లించి) ఒక సింగిల్ బెడ్ అపార్ట్‌మెంట్‌ను మీరు ఒక సంవత్సరంలో 5 రోజులు చొప్పున 12 ఏళ్ల పాటు వినియోగించుకోవచ్చును.

లభించే సదుపాయాలు : ఆన్‌లైన్ ద్వారా బుకింగ్ సదుపాయం. 24x7 రవాణా సౌకర్యం. మీరు స్వయంగా కూడా వాహనాలు నడపవచ్చు. (2,4 వీలర్ ఎలక్ట్రిక్ వాహనాలు) 24x7 క్లినిక్, గదిలో ఫ్రిజ్, మంచం, పరుపు, ఏసీ, సోఫా, టేబుల్, ఎల్‌పీజీ స్టౌ, గిన్నెలతో సహా కిచెన్.

పూర్తి శాఖాహార భోజన, ఫలహారశాల, అన్నిరకాల వస్తుసామాగ్రి దుకాణములు, వాకింగ్ ట్రాక్, ఈతకొలను, ఔషధ మొక్కలతో కూడిన వనసంపదల ఉద్యానవనం. అహ్లాదకరమైన ఆధ్యాత్మిక సంగీతభరిత వాతావరణం, ఉచిత వైఫై లభిస్తాయి.

**24×7 రక్షణ, లాండ్రీ, ఇతర సేవలు లభిస్తాయి.**

**వివరములకు సంప్రదించండి.**

**9393949345, 8247526179**


VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999.